www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
విశ్వంభర
అక్షరం సాక్షిగా..
గురువారం
27-06-2024
సంపుటి : 01 | సంచిక : 54 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




## 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా

- ఇండియా కూటమి అభ్యర్థిపై మూజువాణి ఓటుతో విజయం
- వరుసగా రెండోసారి వరించిన పదవి
- కోటా-బుంది లోక్‌సభ స్థానం నుంచి మూడోసారి ఎంపీగా ఎన్నిక
- శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ

9 లో..



## రోడ్లు బాగలేకపోతే టోల్ చార్జీలు వసూలు చేయవద్దు

- గుంతల రోడ్లు, టోల్ ప్లాజాల వద్ద రద్దీ ఆమోదయోగ్యం కాదు
- మీ సేవలు ఉత్తమంగా లేనపుడు టోల్ ఛార్జీ వసూలు చేయొద్దు
- ఏజెన్సీలకు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశం
- శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుపై గ్లోబల్ వర్క్‌షాప్

9 లో..

## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్

- మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ చేసిన సీబీఐ
- రౌస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్‌ను హాజరుపరిచిన సీబీఐ
- హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసిన కేజ్రీవాల్
- అరెస్ట్ నేపథ్యంలో పిటిషన్ ఉపసంహరణ
- మార్చి 21 నుంచి తీహార్ జైలులో కేజ్రీవాల్

9 లో..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయండి

- పోచారం, సంజయ్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు
- వెంటనే ఇద్దరి సభ్యత్వాలు రద్దు చేయండి
- శాసనసభ స్పీకర్, సెక్రటరీకి జగదీష్ రెడ్డి ఫిర్యాదు
- మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి

2 లో..





### నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫామ్ ధర | :రూ.110 |
| రిటైల్ | :రూ. 132 |
| స్కిన్ | :రూ. 191 |
| స్కిన్ లెస్ | :రూ.218 |




# పొన్నం v/s కౌశిక్ రెడ్డి @ బూడిద పంచాయితీ

- కరీంనగర్ జిల్లాలో బూడిద రవాణాపై రచ్చ రచ్చ
- రామగుండం ఎన్టీపీసీ నుంచి వెలువడుతున్న తడి, పొడి బూడిద
- రామగుండం నుంచి ఖమ్మం వరకు ట్రాన్స్‌పోర్ట్
- పొన్నం డబ్బులు తీసుకోని అధిక లోడ్ రవాణా చేస్తున్నాడని కౌశిక్ ఆరోపణలు
- మామూళ్ల కోసమే కౌశిక్ రెడ్డి ఆరోపణలంటూ కాంగ్రెస్ రివర్స్ ఎటాక్
- సవాళ్లు, ప్రతి సవాళ్లు..
- దేవుళ్లపై ప్రమాణాలు
- రాష్ట్రంలో తీవ్ర దూమారం రేపుతోన్న ఎందుకూ పనికి రాని బూడిద

**జోగి జోగి రాసుకుంటే బూడిద రాలుతుందనేది సామెత కానీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మాత్రం ఈ బూడిదే లక్షలకు లక్షలు కురిపిస్తోంది. రాజకీయ నాయకులకు కాసుల పంట పండిస్తోందనే టాక్ వినిపిస్తోంది. దీంతో బూడిద పూసుకునేందుకు.. సారీ, బూడిద రవాణాకు సహకరించేందుకు నేతలు పోటీ పడుతున్నారు. తమ పరపతే పెట్టుబడిగా లక్షలు సంపాదిస్తున్నారనే ఆరోపణలూ ఎదుర్కొంటున్నారు. దీంతో ఇదో రాజకీయ వివాదంగా మారింది. ముఖ్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ లక్ష్యంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేసిన ఆరోపణలతో అధికార, ప్రతిపక్షాల మధ్య బూడిద యుద్ధం జరుగుతోంది.**

**విశ్వంభర, కరీంనగర్ :**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బూడిద రవాణా వ్యవహారం రచ్చ కెక్కింది. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల పరస్పర విమర్శలతో రాజకీయ దుమారం రేపుతోంది. అధికారంలో ఉన్న పార్టీ నేతల కనుసన్నల్లో అక్రమంగా బూడిద రవాణా సాగుతోందంటూ వసూళ్ల ఆరోపణలు పెరిగిపోతున్నాయి. రామగుండం నుంచి రాజీవ్ రహదారి మీదుగా హుజురాబాద్, వరంగల్ మార్గంలో నిత్యం పెద్ద ఎత్తున బూడిద రవాణా జరుగుతోంది. పెద్దపల్లి జిల్లా అంతర్గామ్ మండలం కుందన పల్లి చెరువు నుంచి ఇతర ప్రాంతాలకు కొన్నేళ్లుగా బూడిదను తరలిస్తు న్నారు. రామగుండం ఎన్టీపీసీ నుంచి వెలువడే తడి, పొడి బూడిదను కుందనపల్లి చెరువులో నింపుతుంటారు.

మిగతా 2 లో

## బీఆర్ఎస్‌కు గూడెం గుడ్ బై?

### రెండు రోజులుగా ఢిల్లీలోనే మకాం

- అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్‌తో భేటీ?
- కాంగ్రెస్ నేతలతోనూ చర్చలు?
- నేడు లేదా రేపటి లోగా పార్టీలో చేరికపై క్లారిటీ
- కేసుల నుంచి గట్టేక్కేలా సంప్రదింపులు
- అధికారికంగా స్పందించని బీఆర్ఎస్ ఎమ్మెల్యే



**విశ్వంభర, మెదక్ :**

ఎమ్మెల్యేల ఫిరాయింపులతో సతమతమవుతోన్న బీఆర్ఎస్ కి మరో ఎదురుదెబ్బ తగలనుంది అనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ లోకి జంప్ అవగా.. లిస్ట్‌లోకి ఇంకొక ఎమ్మెల్యే చేరే అవకాశాలు కనిపిస్తు న్నాయి. పఠాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బీఆర్ఎ స్ పార్టీని వీడే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. కాషాయ కండువా కప్పుకోనున్నట్టు సంకేతాలు వ్యక్తం అవుతున్నాయి. గత రెండు రోజులుగా మహిపాల్ రెడ్డి హస్తినలోనే తిష్ట వేశారు. రాష్ట్రంలో గులాబీ అధినేత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వరుస భేటీలు జరుపుతున్న వేళ ఆయన ఢిల్లీ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఆయన మాజీ ఎంపీ బీజేపీ నేత బీబీ పాటిల్ తో చర్చలు జరిపారు. ఆయన ద్వారానే బీజేపీ అగ్రనేతలు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ లతో భేటీ అయినట్టు సమాచారం. మరోవైపు కాంగ్రెస్ నేతలతోనూ ఆయ న టచ్‌లో ఉన్నారనే టాక్ నడుస్తోంది. ఈడీ కేసుల నేపథ్యం లోనే ఆయన పార్టీ మారే ఆలోచనలో పడ్డారనే ప్రచారం నడు స్తోంది.అయితే మహిపాల్ రెడ్డి మాత్రం పార్టీ మారడంపై తన నిర్ణయాన్ని ప్రకటించలేదు. కాగా, "కేసీఆర్ ఎమ్మెల్యేలతో ఫామ్ హౌస్‌లో సమావేశాలు నిర్వహిస్తున్న సమాచారం తనకు అం దలేదని, తాను ఈడీ కేసులకు సంబంధించి

మిగతా 2 లో

## ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించండి

- హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరించాలి
- జాతీయ రహదారుల పనులు వెంటనే ప్రారంభించండి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



**విశ్వంభర, ఢిల్లీ :**

ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు వ రుసలుగా విస్తరించాలని జాతీయ రహాదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారుల ప్రకటన, ఇప్పటికే జాతీయ రహదారులుగా ప్రకటించిన మార్గాల పనుల ప్రారంభం తదితర విషయాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. సంగారెడ్డి నుంచి నర్సాపూర్-తూప్రాన్-గజ్వేల్-జగదేవ్‌పూర్-భువనగిరి-చౌటుప్పల్ (158.645 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించారని, దాని భూ సేకరణకు అయ్యే వ్యయంలో సగ భాగాన్ని తమ ప్రభుత్వమే భరిస్తోందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ఈ భాగంలో తమ వంతు పనులు వేగవంతం చేశామని తెలిపారు. చౌటుప్పల్ నుంచి అమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి వరకు (181.87 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి, ఈ ఏడాది ఎన్‌హెచ్‌ఏఐ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

మిగతా 2 లో



## కేసీఆర్ ప్రయత్నాలు ఫలించేనా..?

- రెండు విడతలుగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చలు
- పార్టీ మారొద్దని హితబోధ, బుజ్జగింపులు
- ప్రలోభాలకు గురి కావద్దు.. వచ్చేది మన పార్టీనే అంటూ జోస్యం
- హాజరు కాని గూడెం మహిపాల్ రెడ్డి
- పార్టీ మార్పు రూమర్స్‌కు చెక్ పడ్డట్టేనా..?

**విశ్వంభర, హైదరాబాద్:**

కేసీఆర్ వరసగా రెండో రోజు బీఆర్ఎస్ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీలతో ఎర్రవెల్లి లోని తన ఫామ్ హౌస్‌లో సమావేశమయ్యారు. పార్టీ నుంచి భారీ గా ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ లోకి జంప్ అయ్యే అవకాశం ఉందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో కేసీఆర్ వరుస భేటీలు ప్రాముఖ్యత సంతరించుకున్నాయి.

మిగతా 2 లో

## మెత్తబడ్డ జీవన్ రెడ్డి

- ఢిల్లీ పెద్దల జోక్యంతో తగ్గిన ఎమ్మెల్సీ
- రాజీమానా నిర్ణయం వెనక్కి..
- పార్టీ ఐక్యంగా ఉండటమే తనకు ముఖ్యమని కామెంట్
- కాంగ్రెస్ హైకమాండ్ హామీతో సంతృప్తి చెందానన్న జీవన్
- గల్లీ పంచాయితీ ఢిల్లీలో ముగింపు

2 లో..



## కేసీఆర్‌ది బాధ్యతారాహిత్యం

- కేసులు ఎత్తివేయాలని ఎలా కోరతారు
- అలా అయితే మా కేసుల కూడా ఎత్తివేయాలి
- బొగ్గు గనులను వేలం వేస్తే ప్రైవేటీకరణకు దారి తీస్తుంది
- గనులను సింగరేణికి అప్పగించాలని కేంద్రానికి విజ్ఞప్తి
- మేడిగడ్డ డిజైన్ ఒకటైతే నిర్మాణం మరో రకం
- విచారణ కమిటీలను రద్దు చేయించి వాస్తవాలు బయటకు రాకుండా చేస్తారా..?
- తెలంగాణ జన సమితి చైర్మన్, ప్రొఫెసర్ కోదండరాం

2 లో..

# బీఆర్ఎస్‌కు గూడెం గుడ్ బై?

న్యాయవాదులతో చర్చించే నిమిత్తం ఢిల్లీకి రావడం జరిగిందని" స్పష్టం చేశారు.

**అక్రమ మైనింగ్ ఆరోపణలతో ఈడీ కేసు...**

గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి.. మైనింగ్ వ్యవహారంలో ప్రభుత్వానికి రూ.39కోట్లు నష్టం చేకూర్చినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు గుర్తించారు. మొత్తం రూ.300కోట్ల మైనింగ్ అక్రమాలు జరిగినట్లు ఈడీ అధికారులు గతంలో వెల్లడించారు. సంతోష్ శ్యాండ్, సంతోష్ గ్రానైట్ కంపెనీల ద్వారా అక్రమాలు కొనసాగించారని ఈడీ తెలిపింది. మైనింగ్ పేరుతో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారంటూ మహిపాల్‌రెడ్డి సోదరుల నివాసాల్లో గత శుక్రవారం ఈడీ అధికారులు సోదాలు చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆయన సోదరుడు మధుసూదన్‌రెడ్డి నివాసాల్లో జరిగిన సోదాలపై ఈడీ ఓ ప్రకటన విడుదల చేసింది. మనీలాండరింగ్, హవాలా నేపథ్యంలో సోదాలు చేసినట్టు అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు. బ్యాంకు ఖాతాల్లో కూడా అక్రమ లావాదేవీలను గుర్తించామన్నారు. అక్రమ మార్గంలో డబ్బు మొత్తాన్ని స్థిరాస్తి రంగంలో పెట్టుబడులుగా పెట్టినట్టు వెల్లడించారు. మరికొన్ని బ్యాంకు లాకర్లను తెరవాల్సి ఉందని, మహిపాల్‌రెడ్డి సోదరులకు పలువురు బినామీలుగా ఉన్నట్టు బయటపడిందని ఈడీ అధికారులు తెలిపారు. బినామీ పేర్లతో ఉన్న లావాదేవీలనూ ఈడీ గుర్తించింది.

# కేసీఆర్ ప్రయత్నాలు ఫలించేనా..?

(మొదటిపేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో నేతల్లో భరోసా నింపేందుకు గులాబీ బాస్ రంగంలోకి దిగారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి ఫిరాయించడంతో బీఆర్ఎస్ బలం 38 నుంచి 33కి తగ్గింది. 20 మంది ఎమ్మెల్యేలు పైనే కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారని, గ్రీన్ సిగ్నల్ ఇస్తే కాంగ్రెస్ లో చేరిపోతారంటూ ఇటీవల దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. ఇటీవల బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ బీఆర్ఎస్‌కి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ గూటికి చేరారు. లోక్ సభ ఎన్నికల సమయంలోనే దానం తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్, కడియం శ్రీహరి ఒక్కొక్కరిగా హస్తం గూటికి చేరారు.

**అధిష్టానం అప్రమత్తం...**

ముందు మరింతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి జంప్ అవుతారనే వార్తల నేపథ్యంలో బీఆర్ఎస్ అధిష్టానం అప్రమత్తం అయింది. ఫిరాయింపులకు ఆదిలోనే అడ్డుకట్ట వేసే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. ఓవైపు ఫిరాయింపు ఎమ్మెల్యేలను డిస్క్వాలిఫై చేయాలని స్పీకర్ కి డిమాండ్ చేస్తూ, అవసరమైతే చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతోంది. మరోవైపు పార్టీ నేతలతో బుజ్జగింపు కార్యక్రమాలు చేపడుతోంది. ఈ నేపథ్యంలోనే... కేసీఆర్ మంగళ,బుధవారాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మరికొందరు ముఖ్య నేతలతో భేటీ అయ్యారు. మంగళవారం ఎమ్మెల్యేలు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, కేపీ వివేకానంద, అరికెపూడి గాంధీ, మాగంటి గోపీనాథ్, మాధవరం కృష్ణారావు, ముఠా గోపాల్, టి . ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, దండే విఠల్, మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, పార్టీ నాయకులు క్యామ మల్లేష్, రావుల శ్రీధర్ రెడ్డి తదితరులతో సమావేశమయ్యారు.

**రూమర్స్‌కి చెక్ పడిందా..?**

బుధవారం ఉదయం కూడా కేసీఆర్ మరికొందరు నేతలతో భేటీ అయ్యారు. అయితే నిన్న కొంతమంది నేతలు హాజరు కాకపోవడంతో వారంతా పార్టీ వీడే ఆలోచనలో ఉన్నారని, అందుకే అధినేత పిలిచినా వెళ్లలేదని ప్రచారం జరిగింది. కానీ పార్టీ మారతారని ఎవరి పేర్లైతే బలంగా వినిపించాయో.. బుధవారం ఆ నేతలు కూడా కేసీఆర్ ని కలిశారు. దీంతో రూమర్లకు చెక్ పెట్టినట్లు అయింది. కేసీఆర్ విడతల వారీగా ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కలుస్తున్నారనే ఇండికేషన్స్ వచ్చాయి. కాగా, నేడు కేసీఆర్ మరో ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, గిడ్డంగుల మాజీ చైర్మన్ దివంగత నేత సాయిచంద్ భార్య రజిని కూడా కేసీఆర్ తో సమావేశానికి హాజరయ్యారు.

**ప్రలోభాలకు గురి కావద్దు..**

కాంగ్రెస్ ప్రలోభాలకు గురి కావద్దని, రాజకీయాల్లో పరిస్థితులు వేగంగా మారుతాయని కేసీఆర్ ఎమ్మెల్యేలకు హితబోధ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకతకు ఎంతో కాలం పట్టదని, మళ్ళీ వచ్చేది మన ప్రభుత్వమే అని భరోసా కల్పిస్తున్నారు. ముందు పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలి అనే దిశానిర్దేశం చేస్తున్నారు. కాగా భేటీ అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పాలన సాగుతున్న తీరు వంటి చాలా అంశాలపై చర్చించామని, అంతర్గత విషయాలని, బయటకు వెల్లడించలేమని తెలిపారు.

# మెత్తబడ్డ జీవన్ రెడ్డి

- ఢిల్లీ పెద్దల జోక్యంతో తగ్గిన ఎమ్మెల్సీ
- రాజీనామా నిర్ణయం వెనక్కి..
- పార్టీ ఐక్యంగా ఉండటమే తనకు ముఖ్యమని కామెంట్
- కాంగ్రెస్ హైకమాండ్ హామీతో సంతృప్తి చెందానన్న జీవన్
- గల్లీ పంచాయితీ ఢిల్లీలో ముగింపు



**విశ్వంభర, ఢిల్లీ :** జగిత్యాల కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవనరెడ్డి ఢిల్లీ పెద్దలను కలిశారు. కేసీ వేణుగోపాల్‌ని కలిసి అసంతృప్తిని వెల్లగక్కారు. కాంగ్రెస్ అధిష్టానం తనకు న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందన్న జీవన్‌రెడ్డి.. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తానన్నారు. చివరి వరకు రాహుల్ గాంధీ నాయకత్వంలోనే పనిచేస్తానన్నారు. తెలంగాణ కాంగ్రెస్‌లో కాక పుట్టించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.. ఢిల్లీ బాట పట్టారు. చేరికలపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న సీనియర్ నేత.. హైకమాండ్ బుజ్జగింపులతో అయినా మెత్తబడ్డారా? అనే చర్చకు తెరపడింది. కొద్దిరోజుల నుంచి కాంగ్రెస్ పార్టీలో తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఢిల్లీ బాట పట్టారు. జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యతిరేకిస్తున్నారు. పార్టీలో సీనియర్ అయిన తనను సంప్రదించకుండా సంజయ్‌ను ఎలా పార్టీలో చేర్చుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బలం ఉన్నా కొత్తగా చేరికలు ఎందుకు..?**

ఈ క్రమంలో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానంటూ రెండు రోజులుగా పార్టీ వర్గాలను టెన్షన్ పెట్టారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలు మాట్లాడినా.. ఆయన ఏమాత్రం మెత్తబడలేదు. డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కలిసి బుజ్జించినా వెనక్కి తగ్గలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సరిపడా ఎమ్మెల్యేలు ఉన్నందున ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవాల్సిన అవసరం లేదని ఆయన వాదించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసన్నారు. శాసనసభలో సంఖ్యా బలం పెంచుకోవడం కోసం ఇతర పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నాం అని చెప్తున్నారని.. కానీ ఆ చేరిక అనేది ఆయా ప్రాంతాల కార్యకర్తల మనోభావాలు గౌరవించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని జీవన్ రెడ్డి అన్నారు. జీవన్‌రెడ్డిని బుజ్జగించడం రాష్ట్ర నేతల వల్ల కాకపోవడంతో ఆయనతో చర్చించేందుకు హస్తిన పెద్దలు రంగంలోకి దిగారు. కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షీ ఫోన్ చేసి జీవన్ రెడ్డితో మాట్లాడారు.

**ఢిల్లీ పెద్దలు ఇచ్చిన హామీ ఏంటి..?**

కాంగ్రెస్ హైకమాండ్ నుంచి పిలుపు రావడంతో ఆయన హస్తిన బయల్దేరివెళ్లారు. ఇక సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో అంతా కలిసి జీవన్ రెడ్డితో చర్చలు జరిపారు. జీవన్ రెడ్డికి కీలక పదవి ఇచ్చే అంశంపై కూడా చర్చజరిగినట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలోనే ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్ హైకమాండ్ హామీతో సంతృప్తి చెందినట్లు తెలిపారు. ఈ భేటీకి సహకరించిన వారికి కృతజతలు తెలిపారు. ఏది ఏమైనా పార్టీ ఐక్యంగా ఉండటమే తనకు ముఖ్యమన్నారు. కార్యకర్తలను, పార్టీ శ్రేణులను కలుపుకుని ముందుకు వెళ్తామన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో జరిగిన రాజకీయ పరిణామాల దృష్ట్యానే ఇక్కడికి వచ్చి కలిశామన్నారు. కేసీ వేణుగోపాల్, దీపాదాస్ మున్షీ, శ్రీధర్ బాబు ఇతర మంత్రులకు, సీనియర్ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది కలిగించమని కాంగ్రెస్ పెద్దలు కేసీ వేణుగోపాల్ చెప్పినమాటపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తానన్నారు.

# పొన్నం v/s కౌశిక్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

500 ఎకరాల్లో ఉన్న ఈ యాష్ ఫాండ్ లో రోజూ టన్నుల కొద్ది బూడిదను డంప్ చేస్తారు.

**ఎమ్మెల్యే ఆందోళనతో సీక్రెట్‌గా సాగుతున్న దందా గుట్టురట్టు..**

ఇక్కడి బూడిదను రోడ్ల నిర్మాణానికి, ఇటుకల తయారీకి, సింగరేణి బొగ్గు గనులకు ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఈ బూడిద విక్రయం, రవాణా ద్వారా లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులకు ఈ బూడిదను వినియోగిస్తున్నారు. పరిమితికి మించిన లోడుతో బూడిద తరలిస్తున్నారని ఆరోపిస్తూ హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆందోళనకు దిగడంతో సీక్రెట్ గా సాగుతున్న దందా గుట్టు రట్టు అయింది. ఈ వ్యవహారంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు కౌశిక్ రెడ్డి.

**కౌశిక్ రెడ్డికి మాత్రమే అభ్యంతరం ఎందుకు?**

రామగుండం నుంచి ఖమ్మం వరకు వెళ్తున్న లారీల్లో బూడిద తరలిస్తున్నా, ఏ ఎమ్మెల్యే అభ్యంతరం చెప్పడం లేదని, కేవలం కౌశిక్ రెడ్డికి మాత్రమే అభ్యంతరం ఎందుకని ఎదురు ప్రశ్నిస్తోంది కాంగ్రెస్. కేవలం మాముళ్ల కోసమే ఆందోళనలు, ఆరోపణలు చేస్తున్నారని ప్రత్యారోపణలు చేస్తున్నారు కాంగ్రెస్ నాయకులు. మరోవైపు ఈ ఆరోపణలపై కౌశిక్ రెడ్డికి లీగల్ నోటీసులిచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్.

**కాసుల వర్షం కురిపిస్తున్న బూడిద..**

వాస్తవానికి బూడిద రవాణాకు ఎన్టీపీసీయే ఏజెన్సీలకు నియమించుకుంటుంది. ఐతే ఈ ఏజెన్సీలు నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడ్ చేయడమే ఇప్పుడు వివాదాస్పదంగా మారుతోంది. గతంలో బూడిదకు పెద్దగా డిమాండ్ లేకపోవడంతో నేతలు చూసీ చూడనట్లు వ్యవహరించేవారు. కానీ, ఇప్పుడు బూడిద వినియోగం పెరిగి ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. దీంతో ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించేందుకు ఓవర్ లోడ్ చేస్తున్నారు. తొలుత రామగుండం ప్రాంతానికి చెందిన నేతలు మాత్రమే ఈ దందా నడిపే వారు. ఇప్పుడు బూడిదతో కాసులు కురుస్తుండటంతో అన్ని ప్రాంతాల నాయకులు ఈ దందాపై ఫోకస్ చేస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీ నేతలు ముందుండి ఈ దందా నడుపుతుంటారనే ఆరోపణలు వినిపిస్తుంటాయి. తాజాగా మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వివాదాన్ని ఈ కోణంలోనే చూస్తున్నారు పరిశీలకులు.

**బూడిద తరలింపులో చేతులు మారుతున్న కోట్ల రూపాయలు..**

బూడిద తరలింపులో కోట్ల రూపాయాలు చేతులు మారుతున్నాయనేది ఓపెన్ సీక్రెట్. ఒక లారీ 50 టన్నుల బూడిదను తీసుకెళ్లాల్సి ఉండగా, అదనంగా 15 నుంచి 20 టన్నులు రవాణా చేస్తున్నారు. ఇలా అదనంగా లోడ్ చేసిన బూడిదకు డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రతిపక్షం ఆరోపిస్తోంది. అందుకే బూడిద అక్రమ రవాణాను పట్టించుకోవడం లేదని విమర్శిస్తోంది. ప్రస్తుతం మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధ్య బూడిద వివాదం దుమ్ము రేపుతోంది. అవినీతి జరుగుతుందంటూ ప్రమాణాలు చేసేటంతవరకు వెళ్లింది. ఈ వివాదం క్రమంగా తీవ్రమవుతుండటంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలను ఇళ్ల నుంచి బయటకు రాకుండా పోలీసులు అడ్డుకునే వరకు వెళ్లింది. ఏదిఏమైనా ఎందుకూ పనికి రాదనుకున్న బూడిద%౫% కోట్లు కురిపించడం, రాజకీయంగా దుమారం రేపడమే ఆసక్తికరంగా మారింది.

# ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించండి

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్ (ఓఆర్ఆర్ గౌరెల్లి జంక్షన్) నుంచి వలిగొండ-తొర్రూర్-నెల్లికుదురు-మహబూబాబాద్-ఇల్లెందు- కొత్తగూడెం వరకు రహదారిని (ఎన్‌హెచ్-930పీ) జాతీయ రహదారిగా ప్రకటించారని, ఇందులో కేవలం ఒక ప్యాకేజీ కింద 69 కి.మీ.లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. హైదరాబాద్ వాసులు భద్రాచలం వెళ్లేందుకు 40 కి.మీ. దూరం తగ్గించే ఈ రహదారిని జైశ్రీరామ్ రోడ్‌గా వరంగల్ సభలో నితిన్ గడ్కరీ చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ రహదారిలో మిగిలిన మూడు ప్యాకేజీలకు (165 కి.మీ) టెండర్లు పిలిచినందున వెంటనే పనులు ప్రారంభించాలని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ వంశీ, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ఉన్నారు.

**రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య రహదారి పనులు చేపట్టాలి..**

హైదరాబాద్-విజయవాడ (ఎన్‌హెచ్ 65) జాతీయ రహదారిని 2024, ఏప్రిల్‌లోగా ఆరు వరుసలుగా విస్తరించాలి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య కీలకమైన ఈ రహదారిలో రోజుకు 60 వేలకుపైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, వాహనాల రద్దీతో ప్రమాదాలు చోటు చేసుకొని పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. విపరీతమైన రద్దీ ఉన్నప్పటికీ రాష్ట్ర విభజనతో వాహన రద్దీ తగ్గిందని, తమకు సరైన ఆదాయం రావడం లేదంటూ కాంట్రాక్ట్ సంస్థ ఆరు వరుసల పనులు చేపట్టడం లేదని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. ఎన్‌హెచ్ఏఐ, కాంట్రాక్ట్ సంస్థ మధ్య వివాదాన్ని పరిష్కరించి త్వరగా ఆరు వరుసలుగా రహదారి విస్తరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

**మంథనికి జాతీయ రహదారి ప్రకటించండి..**

మంథని నుంచి సీనియర్ మంత్రి శ్రీధర్‌బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, మాజీ ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు, మాజీ సభాపతి శ్రీపాదరావు గతంలో ప్రాతినిధ్యం వహించారని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఇప్పటి వరకు జాతీయ రహదారుల చిత్రంలో మంథనికి చోటు దక్కలేదని, జగిత్యాల-పెద్దపల్లి-మంథని-కాటారం రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని, తగిన నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ రహదారి పూర్తయితే ఎన్‌హెచ్-565, ఎన్‌హెచ్-353సీ అనుసంధానమవుతాయని, తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రజలకు అనువుగా ఉంటుందని, దక్షిణ కాశీగా గుర్తింపుపొందిన కాళేశ్వరం క్షేత్రానికి అనుసంధానత పెరుగుతుందని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు.

**ఐకానిక్ బ్రిడ్జి.. ఎలివేటెడ్ కారిడార్**

కల్వకుర్తి నుంచి కొల్లాపూర్-సోమశిల-కరివెన-నంద్యాల (ఎన్‌హెచ్-167కే) మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి 142 కి.మీ. పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. మిగిలిన 32 కి.మీ.పనులకు, ఐకానిక్ బ్రిడ్జికి టెండర్లు పిలిచారని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఈ రహదారి పూర్తయితే హైదరాబాద్ వాసులకు తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వివరించారు. కల్వకుర్తి-నంద్యాల రహదారి (ఎన్‌హెచ్-167కే) హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో ఉన్న రహదారిలో (ఎన్‌హెచ్ 765కే) 67 కిలోమీటర్ వద్ద (కల్వకుర్తి) ప్రారంభమవుతుందని, ఎన్‌హెచ్ 167కే జాతీయ రహదారి పనులు చేపట్టినందున, హైదరాబాద్-కల్వకుర్తి వరకు ఉన్న (ఎన్‌హెచ్ 765కే) రహదారిని రెండు వరుసల నుంచి నాలుగు వరుసలుగా విస్తరించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి-కరివెన వరకు జాతీయ రహదారి పూర్తయ్యేలోపు హైదరాబాద్-కల్వకుర్తి రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణకు అనుమతులు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్-శ్రీశైలం (ఎన్‌హెచ్ 765) మార్గంలో 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలో ఉందని, అటవీ అనుమతులు లేక అక్కడ పనులు చేపట్టలేదని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలిపారు.

**ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఇతర అంశాలు...**

తెలంగాణను కర్ణాటక, మహారాష్ట్రను అనుసంధానించే హైదరాబాద్-మన్నెగూడ నాలుగు వరుసల జాతీయ రహదారిగా (ఎన్‌హెచ్-163) ప్రకటించడంతో భూసేకరణ పూర్తి చేశాం. టెండర్లు పిలవడం పూర్తయిన ఎన్జీటీలో కేసు వలన పనులు ప్రారంభం కాలేదు. ఆ మార్గంలో ఉన్న మర్రి చెట్లను కేంద్ర పర్యావరణ శాఖ నిబంధనల ప్రకారం ట్రాన్స్‌లోకేషన్ చేసేందుకు ఎన్‌హెచ్ఏఐ అంగీకరించింది. ఈ దశలో ఎలైన్‌మెంట్ మార్చడం సాధ్యం కాదు. సంబంధిత శాఖలకు తగిన ఆదేశాలు జారీ చేసి ఈ మార్గం పనులు వెంటనే ప్రారంభించాలి.

- సేతు బంధన్ స్కీం కింద 2023-24లో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన 12 ఆర్వోబీలు/ఆర్‌యూబీలను వెంటనే మంజూరు చేయాలి.
- జగిత్యాల-కాటారం (130 కి.మీ.), దిండి-నల్గొండ (100 కి.మీ.), భువనగిరి-చిట్యాల (44 కి.మీ), చౌటుప్పల్-సంగారెడ్డి (182 కి.మీ), మరికల్-రామసముద్రం (63 కి.మీ.), వనపర్తి-మంత్రాలయం (110 కి.మీ.), మన్నెగూడ-బీదర్ (134 కి.మీ.), కరీంనగర్-పిట్లం (165 కి.మీ.), ఎర్రవెల్లి క్రాస్ రోడ్-రాయచూర్ (67 కి.మీ.), కొత్తపల్లి-దుద్దెడ (75 కి.మీ.), సారపాక-ఏటూరు నాగారం (93 కి.మీ.), దుద్దెడ-రాయగిరి క్రాస్ రోడ్ (63 కి.మీ.), జగ్గయ్యపేట-కొత్తగూడెం (100 కి.మీ.), సిరిసిల్ల-కోరట్ల (65 కి.మీ.), భూత్పూర్-సిరిగిరిపాడు (166 కి.మీ.), కరీంనగర్-రాయపట్నం (60 కి.మీ.) మొత్తం 1617 కి.మీ.జాతీయ రహదారులను అప్‌గ్రేడ్ చేయాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# కేసీఆర్‌ది బాధ్యతారాహిత్యం

- కేసులు ఎత్తివేయాలని ఎలా కోరతారు
- అలా అయితే మా కేసుల కూడా ఎత్తివేయాలి
- బొగ్గు గనులను వేలం వేస్తే ప్రైవేటీకరణకు దారి తీస్తుంది
- గనులను సింగరేణికి అప్పగించాలని కేంద్రానికి విజ్ఞప్తి
- మేడిగడ్డ డిజైన్ ఒకటైతే నిర్మాణం మరో రకం
- విచారణ కమిటీలను రద్దు చేయించి వాస్తవాలు బయటకు రాకుండా చేస్తారా..?
- తెలంగాణ జన సమితి చైర్మన్, ప్రొఫెసర్ కోదండరాం

**విశ్వంభర, హైదరాబాద్ :** పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్... ఇప్పుడు తనపై కేసులు ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యమని తెలంగాణ జన సమితి చైర్మన్ కోదండరాం అన్నారు. అప్పుడు బీఆర్ఎస్ పాలనలో తమపై నమోదైన కేసులు కూడా ఎత్తివేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నానని ఆయన వ్యాఖ్యానించారు. అలా అయితే మాపై నమోదైన కేసులు కూడా ఎత్తివేయాలని ఆయన కోరారు. బొగ్గు గనులను వేలం వేస్తే ప్రైవేటీకరణకు దారి తీస్తుందన్నారు. బొగ్గు గనులను సింగరేణికి అప్పగించాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే నిర్మాణం మరో రకంగా చేశారని దీంతో ఆ ప్రాజెక్టు కుంగిపోయిందని విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టడం మంచిది కాదని చెప్పినప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీఇంజినీరింగ్‌కు ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి పేరుతో ప్రారంభించారన్నారు. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు సరికాదని చెప్పినా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమైందన్నారు. ఆర్థికపరమైన అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఇప్పటికే కాగ్ చెప్పిందన్నారు. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే నిర్మాణం మరో రకంగా చేయడంతో కుంగిపోయినట్లు చెప్పారు. నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ కూడా సక్రమంగా లేదన్నారు. నిర్వహణ లేమి కనిపించినట్లు డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పారని తెలిపారు. తుమ్మిడిహట్టి నుంచి కాలువల ద్వారా నీరు తీసుకురాగలిగితే గతంలో ఖర్చు చేసిన నిధులకు సార్థకత దక్కుతుందన్నారు. తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్‌ను కోరినట్లు కోదండరాం చెప్పారు. ఇంజినీర్ల సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసిందన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. విచారణ కమిషన్ వేయాలని బీఆర్ఎస్సే కోరిందని తెలిపారు. కమిషన్ వేస్తేనే వాస్తవాలు బయటకు వస్తాయని అసెంబ్లీ వేదికగా ఆ పార్టీయే కోరిందన్నారు. ప్రజల సొమ్మును ఏ ప్రభుత్వమైనా బాధ్యతగా ఖర్చు చేయాలన్నారు. విచారణ కమిటీలను రద్దు చేయించి వాస్తవాలు బయటకు రాకుండా చేయాలని చూస్తున్నారని విమర్శించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయండి

- పోచారం, సంజయ్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు
- వెంటనే ఇద్దరి సభ్యత్వాలు రద్దు చేయండి
- శాసనసభ స్పీకర్, సెక్రటరీకి జగదీష్ రెడ్డి ఫిర్యాదు
- మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి

**విశ్వంభర, హైదరాబాద్ :** మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై అనర్హత వేటు వేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన సభ సెక్రటరీకి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఈ మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా ఫిర్యాదు పంపించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు.. పోచారం, సంజయ్ లు పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు. వారిపై వెంటనే అనర్హత వేటు వేయాలని జగదీశ్ రెడ్డి అన్నారు. స్పీకర్ ను కలిసేందుకు ప్రయత్నిస్తున్నాం.. కానీ, స్పీకర్ కార్యాలయం నుంచి ఎలాంటి సమాచారం అందలేదు. ఈ కారణంగా మెయిల్, స్పీడ్ పోస్టు ద్వారా ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరామని జగదీశ్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ కార్యదర్శికి కూడా ఫిర్యాదును పంపించాం. ఇద్దరి సభ్యత్వాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్ హయాంలో జరిగిన ఫిరాయింపులు కాంగ్రెస్ కు గుర్తులేదా అంటూ జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోకూడా ఫిరాయింపులను ప్రోత్సహించము అని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ కండువాలు కప్పుతున్నారంటూ జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మా హయాంలో జరిగిన ఫిరాయింపులపై స్పందిస్తే మేము ఏం చేశామో తెలుస్తుంది. మేము మా అధినేతను కలిస్తే కాంగ్రెస్ నేతలకు ఎందుకు భయం అంటూ జగదీష్ రెడ్డి అన్నారు.

# పొన్నం ప్రభాకర్ పేరు నా బ్లాక్ డైరీలో
# మొదటి పేరుగా ఎంట్రీ చేస్తున్నా

### పాడి కౌశిక్ రెడ్డి

**విశ్వంభర, జూబ్లీహిల్స్ :** మంత్రి పొన్నం ప్రభాకర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య ఎన్టీపీసీ ప్లైయాష్ వివాదం ముదు-రుతోంది. పొన్నం వంద కోట్ల అవినీతికి పాల్పడినట్లు కౌశిక్ రెడ్డి ఆరోపిస్తున్నారు. అవినీతికి పాల్పడకపోతే ప్రమాణం చేసేందుకు ముందుకు రావాలని మంత్రికి పాడి కౌశిక్ రెడ్డి సవాల్ చేసిన విషయం తెలిసిందే. తనతో కలిసి హైదరాబాద్ అపోలో వేంకటేశ్వర స్వామి దేవాలయానికి రావాలని, రూ. 100 కోట్ల అవినీతి చేయలేదని నిరూపిస్తే తాను బహిరంగ క్షమాపణ చెబుతానని కౌశిక్ రెడ్డి మంగళ వారం సవాల్ చేశారు. కాగా బుధవారం కౌశిక్ రెడ్డి తెలంగాణ భవన్ కు చేరుకున్నాడు. మంత్రి పొన్నం ప్రభాకర్ దేవాలయం దగ్గర ప్రమాణం చేసేందుకు రాకపోతే అవినీతి చేస్తున్నట్లేనని కౌశిక్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేతలే సవాళ్లు విసురుతారు ప్రతి సవాళ్లకు ముం దుకురారు. నిన్న హుజురాబాద్ లో కాంగ్రెస్ నేతలు విసిన సవాల్ కు నేను ముందుకెళ్లాను.. వారు రాలేదు. ఇవాళ టీటీడీ దేవాలయానికి వెళ్తాను. మంత్రి పొన్నం ప్రభాకర్ కు అవినీతిలో సంబంధం లేకపోతే అధిక లోడుతో వెళుతున్న ఫ్లై యాష్ ట్యాకర్లు ఎందుకు ఆగవు అంటూ కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. అధిక లోడు కారణంగా రహదారులు దెబ్బతింటున్నాయని అన్నారు. అనంతరం తెలంగాణ భవన్ నుంచి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, పలువురు నేతలు వెళ్లారు.ఫిల్మ్ నగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. నా నిజాయితీ నిరూపించుకున్నా. మంత్రి పొన్నం ప్రభాకర్ ఇక్కడికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు.



పొన్నం ప్రభాకర్ ముడుపులు ముట్టకపోతే ఇక్కడికి వచ్చేవారు కదా.. 100 కోట్ల స్కామ్ లో మంత్రి ప్రమేయం ఉందని స్పష్టమవుతుంది. పొన్నం ప్రభాకర్ పేరు నా బ్లాక్ డైరీలో మొదటి పేరుగా ఎంట్రీ చేస్తున్నానని కౌశిక్ రెడ్డి అన్నారు. ఐదేళ్ల తరువాత బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది.. కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు. అవినీతి చేసిన మంత్రులను, ఎమ్మెల్యేల పేర్లను బ్లాక్ బుక్ లో రాస్తు న్నానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.



# మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగేందర్ మాదిగ, రాజేందర్ మాదిగ**

**విశ్వంభ, హైదరాబాద్:** ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ కోసం జరిగిన 30 ఏళ్ల పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బూరుగుల నాగేందర్ మాదిగ, తక్కెళ్ళపల్లి రాజేంద్ర మాదిగలు అన్నారు .బుధవారం హైదరాబాదులో జులై 7న లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే మాదిగ అమరవీరుల సంస్మరణ సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. మాదిగల ఆత్మగౌరవం, అస్తిత్వం కోసం జరిగిన పోరాటం కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో దేశంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 30 ఏళ్ల పోరాటంలో సురేందర్, భారతి, ప్రకాష్ ,జీవా, మహేష్, ప్రభాకర్, రవి వంటి ఎంతోమంది తమ ప్రా ణాలను తృణప్రాయంగా పెట్టి అమరత్వం పొందారని గుర్తు చేశారు. ఆత్మగౌరవ పోరాటానికి మూడు దశాబ్దాలు నిండిన సందర్భంగా ఆ అమరవీరుల త్యాగాలను స్మరించుకొని భవిష్యత్తు కార్యాచ రణను రూపొందించుకోవడానికి అమరవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహా దారు సుంచు లింగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు అంకగళ్లకరుణాకర్, పెద్దింటి శ్రీనివాస్, దుబ్బ నాగేష్, చుక్క అశోక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మల్లెపాక కుమార్, నాయకులు బొల్లి రాజన్న, సూగురి శ్రీనివాస్, కంబాలపల్లి రాములు, ఒగ్గు సోమన్న, మీసాల లింగయ్య, కనుకు రవి ,బోట్ల సదానందం తదితరులు పాల్గొన్నారు



### కేటీఆర్ ఆనాడు ప్రజాస్వామ్యం
# గుర్తుకు రాలేదా

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**విశ్వంభర, హైదరాబాద్ :** పార్టీ ఎమ్మెల్యేలకు కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో వీడ్కోలు పార్టీలు ఇస్తున్నాడ న్నారు.. అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలకు ప్రగతి భవన్ గేట్లు ఎందుకు తెరుచుకోలేదని ప్రశ్నిం చారు. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ పార్టీ పేరు మార్చుకున్నప్పుడే ఆ పార్టీకి తెలంగాణతో పేగు బంధం తెగిపోయిందన్నారు. రేవంత్ రెడ్డి తుఫాన్లో బీఆర్ఎస్ కొట్టుకుపోతుందని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ మునిగిపోతున్న నావ.. ఆ నావలో ఎవరూ ఉండరన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలను కేసీఆర్ హీనాతిహీనంగా చూశారన్నారు. తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ ప్రజాప్రతినిధులకు గౌరవం ఆ ఇస్తున్నారన్నారు. బీఆర్ఎస్ మిగిలేది ఆ నలుగురు మాత్రమే..త్వరలో మరిన్ని చేరికలు ఉ oటాయన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి పైన ఉన్న గౌరవంతోనే మా సీఎం ఆయన ఇంటికి వెళ్లారని గురు చేశారు.



# గురుకుల అభ్యర్థుల నిరసన

### మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర ట్వీట్..!

**విశ్వంభర, సిద్దిపేట :** గురుకుల అభ్యర్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాల్సిందేనని సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీఎం ఎడిట్ పేజీ రాజకీయం రేవంత్ రెడ్డి ఇంటి ముందు గురుకుల అభ్యర్థులు నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల అభ్యర్థుల నిరసనకు ఎమ్మెల్యే హరీష్ రావు మద్దతు ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. రాజకీయాలే పరమావధిగా నడుస్తున్న సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరమన్నారు. మంత్రులు, అధికారులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా సీఎం ఇంటి ముందు మోకాళ్ళ మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా అభ్యర్థుల మొర అలకించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. పేద, బడుగు, బల హీన వర్గాల పిల్లలకు అత్యున్నత, నాణ్యమైన రెసిడెన్షియల్ తో కూడిన విద్యను పూ ర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో గురు కులాలు ఏర్పాటు చేసిందన్నారు. టీచర్ల కొరత లేకుండా చేసి, విద్యాప్రమాణాలు మరింత పెంచేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో 9210 టీచర్ పోస్టుల భర్తీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గుర్తుచేశారు. నిరుద్యో గులకు నష్టం జరగకుండా ఉండాలని, ఒక్క పోస్ట్ కూడా మిగిలిపోవద్దనే లక్ష్యంతో ఉన్నత హోదా పోస్టుల నుండి ప్రారంభించి కింది స్థాయి పోస్టుల వరకు ఫలితాలు వెల్లడించి భర్తీ చేయాలని నిర్ణయించిందన్నారు.



# కేసీఆర్ చేసిన పాపం..
### ప్రమాదంలో సింగరేణి..

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

**విశ్వంభర, హైదరాబాద్ :** సింగరేణి లేని తెలంగాణను ఊహించుకోలేమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇవాళ ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. సింగరేణి ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తోందన్నారు. తెలంగాణ వస్తే బొగ్గు గనులు మనకు ఉంటాయని, గనుల్లో మన పిల్లలకు ఉ ద్యోగాలు వస్తాయని భావించామని గుర్తుచేశారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ఇచ్చిన మాటకు భిన్నం గా వ్యవహరించారని విమర్శించారు. కేంద్ర ప్రభు త్వానికి కేసీఆర్ రాసిచ్చారని, కేసీఆర్ చేసిన పాపాని కి సింగరేణి ప్రమాదంలో పడిందని ఆరోపించారు. అదానీ, అంబానీలు కొనుగోలు చేసేందుకు కుట్ర పన్నారని, ఈ కుట్రకు కేసీఆర్ సహకరించారన్నారు. సింగరేణి లేకపోతే బొగ్గు ఆధారిత పరిశ్రమలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. బొగ్గు గనులను ప్రైవేట్ కు అమ్మేస్తున్నారని, ఇప్పటికే కోయగూడెం ఇచ్చేశారన్నారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేయమని చెప్పిన కిషన్ రెడ్డి ఇటీవల కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా బాధ్యత చేపట్టిన కిషన్ రెడ్డి అబద్ధాలు చెప్పాడన్నారు. తాజాగా కొత్త బొగ్గు గనుల ను ప్రైవే టు వ్యక్తుల చేతుల్లోకి అప్పగించే మోడీ కుట్రలో కిషన్‌రెడ్డి భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. కిషన్ రెడ్డి సౌమ్యుడుగా ఇన్ని రోజులు అనుకున్నామని, తెలంగాణ ప్రజలను మోసం చేశాడని పేర్కొన్నారు.




### తెలంగాణకు రావాల్సిన నిధులు
# సాధించడమే మా లక్ష్యం

### మంత్రి కోమటిరెడ్డి

**విశ్వంభర, ఢిల్లీ:** కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులను సాధించడమే తమ లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని వివిధ రహదారుల ప్రాజెక్టుల విషయమై ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో చర్చించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. "జాతీయ రహదారులకు సంబంధించి గత అయిదేళ్లలో తెలంగాణకు అతి తక్కువ నిధులు వచ్చాయి. భూసమీకరణ, ఇతర అంశాలను అప్పటి రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. దీంతో పనులు ఆగిపోయా యి. 2016లో ప్రకటించిన రీజినల్ రింగ్ రోడ్డును మరిచిపోతే మా ప్రభుత్వం వచ్చిన తరువాత కదలిక తీసుకొచ్చాం. యుటిలిటీ ఛార్జీలను భరిస్తామని చెప్పాం. కేంద్రమంత్రి గడ్కరీ స్పందించి తామే భరిస్తామని భరోసా ఇచ్చారు. 50-50 షేరింగ్లో భూసమీకరణ ప్రారంభించాలని తాజా సమావేశంలో నిర్ణయించాం. రెండు తెలుగు రాష్ట్రాలకు ఉపయోగకరమైన 6 లేన్ గురించి కూడా చర్చించాం. రెండేళ్లలో పే విజయవాడ-హైదరాబాద్ మార్గాన్ని రూ. 4వేల కోట్ల బడ్జెట్తో పూర్తి చేయనున్నామని, ఏపీ విభజన చట్టం ప్రకారం గ్రీన్ఫీల్డ్ హైవేకు రూపకల్పన చేస్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. అన్ని వినతులపై కేంద్రమంత్రి సానుకూలం గా స్పందించారు. తెలంగాణకు రావాల్సిన నిధులన్నీ సాధించడమే మా లక్ష్యం. జవాబుదారీతనంగా పని చేయడం మాకు తెలుసు కాబట్టే ఇంత మంది మంత్రులం ఢిల్లీకి వచ్చి మాట్లాడుతున్నాం.






# రోజుకు ఐదు రంగులను మార్చుకునే శివలింగం

**విశ్వంభర, కుంభకోణం :** అన్ని మతాలు, విశ్వాసాలకు ప్రధానమైన, పవిత్రమైన ప్రార్థనా స్థలం ఆలయం. దేవుని దర్శనం కోసం లేదా ప్రార్థన కోసం మాత్రమే వెళ్ళకుండా దేవునికి కృతజ్ఞతలు తెలియజేయడానికి విలువైన, సురక్షితమైన ప్రదేశం దేవాలయం. మనసులో భక్తితో భగవంతుడిని ప్రార్థిస్తే.. మనలో ఉంటాడని నమ్మకం. కోరిన కోర్కెలు తీరుస్తూ భక్తులను సంతృప్తి పరుస్తాడు. దేశంలోని మూల మూల్లో అంటే ఉత్తరం నుంచి దక్షిణం వరకు, తూర్పు నుంచి పడమర వరకు వివిధ రకాల దేవుళ్ల ఆలయాలు ఉన్నాయి. అయితే బహుశా దేశంలోనే అత్యధిక దేవాలయాలు శివాలయాలే. 12 జ్యోతిర్లింగ ఆలయాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలలో అద్భుత ఆలయాలు, శైవ క్షేత్రాలు ఉన్నాయి. ఇలాంటి శివాలయంలో కళ్యాణసుందరేశ్వర ఆలయం ఒకటి. ఇది తమిళనాడులోని కుంభకోణంలో ఉంది. అయితే ఈ ఆలయం శివుడు నివాసం అని నమ్ముతారు. ఈ దేవాలయానికి సంబంధించిన అనేక అద్భుతమైన కథలు వాడుకలో ఉన్నాయి.

కళ్యాణసుందరేసర్ ఆలయం నల్లూరు లేదా తిరునల్లూరు తమిళనాడులోని కుంభకోణం శివార్లలోని నల్లూరులో ఉన్న శివునికి అంకితం చేయబడిన ఒక హిందూ దేవాలయం. శివుడిని కళ్యాణసుందరేసర్‌గా భార్య పార్వతిని గిరిసుందరిగా పూజిస్తారు. ఈ ఆలయం త్రిమూర్తుల్లో లయకారుడైన శివుని నివాసం. ఈ ఆలయాన్ని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. అంతేకాదు ఈ ఆలయం ప్రత్యేకమైన శిల్పాలు, శిల్పకళకు ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయాన్ని ఒక్కసారైనా తమ జీవితంలో దర్శించుకోవాలని శివయ్య భక్తులు కోరుకుంటారు. శివుడిని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు పోటెత్తుతారు. అంతేకాదు ఈ ఆలయానికి సంబంధించిన ఇతర కారణాలు కూడా అనేకం ఉన్నాయి. అవి తెలిస్తే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే..

ఈ ఆలయాన్ని సందర్శించడానికి మరొక కారణం దీని చారిత్రక ప్రాముఖ్యత. సాధారణంగా ఈ పవిత్ర స్థలం శివుడు, కార్తికేయుడికి అంకితం చేయబడింది. ఈ ఆలయాన్ని పాండ్య రాజవంశంలోని మొదటి చోళుడు వెయ్యి సంవత్సరాల క్రితం నిర్మించాడు. ఈ పురాతన ఆలయం అనేక సార్లు ధ్వంసం చేయబడింది. పునరుద్ధరించబడిందని చరిత్రకారుల కథనం. చాలా మందికి తెలియకపోవచ్చు ఈ ఆలయం ఉత్తరాన ఉన్న కాశీ విశ్వనాథ దేవాలయం వలె దక్షిణాన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం. కళ్యాణసుందరేసర్ ఆలయాన్ని "బ్లాక్ పగోడా" అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఇక్కడ రెండు నల్లరాతి లింగాలు ఉన్నాయి. ఒకటి ప్రధాన గర్భగుడిలో ఉంది. ఇది బంగారంతో కప్పబడి ఉంటుంది. మరొకటి ఆలయ ప్రాంగణంలోని ప్రవేశ ద్వారం దగ్గర ప్రతిష్టంబడి ఉంది.

విశేషమేమిటంటే ప్రతిరోజు ఉదయం 5 గంటలకు రెండవ శివలింగాన్ని గంధపు పూతతో కప్పుతారు. ఉదయం 9 గంటలకు ఈ శివలింగం బంగారంలా కనిపిస్తుంది. ఈ ఆలయంలోని శివలింగం రోజుకు ఐదుసార్లు తన రంగుని మార్చుకుని వివిధ రూపాల్లో దర్శనం ఇస్తుందని చెబుతారు. అంటే ఇక్కడ శివలింగం తన రూపాన్ని ఐదుసార్లు మార్చుకుంటుంది. దీంతో ఈ శివలింగం ఇతర శివాలయాలకు భిన్నంగా ఉంటుంది.





**ఉదయం (ఉదయం 8 నుండి 11 వరకు)**

ఉదయం ఈ ఆలయంలో మహేశ్వరుడు బైద్యనాథుడుగా దర్శనం ఇస్తాడు. తలపై బంగారు కిరీటం, మూడు కళ్ళు ఉంటాయి. ఒక చేతిలో గొడ్డలి, మరో చేతిలో బాణం పట్టుకుని ఉంటాడు. నంది తోడుగా ఉంటుంది. భక్తులు ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు పుష్పాలు, చందనంతో పూజలు నిర్వహిస్తారు.

**మధ్యాహ్నం ఆరాధన**

**(మధ్యాహ్నం 12 నుండి 1 వరకు)**

భక్తులు పూర్ణిమరోజున నీలకంఠ పురుషుడుగా పూజిస్తారు. గణేశ పురుషోత్తమ క్షీరసాగర శంభ (గంగా స్వామి), సర్వ శక్తి సిద్ధార్థి భగవత్ పురుషుడిని పుష్పాలు, గంధపు ముద్దతో మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల వరకు పూజిస్తారు.

**ఐదు సార్లు రంగు మార్చే శివయ్య**

ఇక్కడ లింగం ఉదయం పూజ సమయంలో నలుపు రంగులో (ఉదయం 8 నుండి 11 గంటల వరకు), మధ్యాహ్నం పూజ సమయంలో తెలుపు (మధ్యాహ్నం 12 నుండి 1 గంటల వరకు), సాయంత్రం పూజ సమయంలో ఎరుపు (మధ్యాహ్నం 3 నుండి 7 గంటల వరకు), రాత్రి సమయంలో పూజకు లేత నీలం (రాత్రి 8 నుండి 10 వరకు). pm)..చివరిగా అర్ధరాత్రి సమయంలో ప్రకాశవంతమైన ఆకుపచ్చగా మారుతుంది (11pm నుండి 12am).

**ఈ అద్భుతం వెనుక శాస్త్రీయ కారణం ఏమిటంటే:**

ఆలయంలో జరిగే ఈ వింత దైవిక ఘటన అని భక్తులు భావిస్తారు. ఈ మిస్టరీని చేధించడానికి శాస్త్రజ్ఞులు అనేక ప్రయత్నాలు చేశారు. ఈ అద్భుత దృగ్విషయం వెనుక శాస్త్రీయ వివరణ లేదు. ఈ ఆలయం మహా మనిత్వం అని భక్తులు విశ్వసిస్తారు మహాదేవుడు ఇక్కడ తన రంగును మార్చుకుంటాడు. స్వయంగా రంగులు మార్చుకునే శివయ్యను ఎ రంగులో ఉండగా దర్శించుకోవాలనేది భక్తులే నిర్ణయించుకోవాలి. ఎందుకంటే ఇక్కడ పగలు, రాత్రి అనే తేడా లేకుండా వేర్వేరు సమయాల్లో.. శివయ్యను ఐదు రంగుల్లో కనిపించే లింగాన్ని చూడొచ్చు.

# మానవత్వమా...నీ జాడెక్కడ?



నేటి కాలంలో మారుతున్న పరిస్థితుల ప్రభావమా! లేక మనిషి నూతన పోకడలను అనుసరిస్తున్న పరిణామమేమో! ఏదైనా కానీ మనుషుల ప్రవర్తనలో చాలా మార్పులు వస్తున్నాయి. అప్పట్లో మన చుట్టూ ఉన్న వారిలో (మమేకంగా కలిసి ఉన్న వారిలో) ఎవరికైనా, ఏదైనా కష్టం వస్తే దానిని తీర్చడానికి అందరూ ఒకచోట కలిసి తమవంతుగా సహాయం చేసేవారు.

అప్పటి మనుషుల మధ్య మనము, మనది అనే భావన ఎక్కువగా ఉండేది.

అలాగే మన దేశ సంస్కృతి సాంప్రదాయాలలో స్త్రీకి పెద్దపీట వేశాము. స్త్రీలను గౌరవించడం, వారి దగ్గర ధనం ఉన్నప్పటికీ, అది కేవలం బ్రతకడం కోసమే అని భావించేవారు. అయితే రానురాను నెలలు కాలం మారుతున్న కొద్దీ మనుషుల్లో మార్పులు వస్తున్నాయి. నేటి యాంత్రిక జీవనం అయిన ఈ కాల గమనంలో మనిషి తన మేధస్సుకు పదును పెట్టి నూతన ఆవిష్కరణలు కనుగొంటున్నాడు. ఆ కాలంతో పోలిస్తే ఇప్పుడు కష్టమైన పని అనేది ఏ ఒక్కటి కూడా లేదు, ఎందుకంటే శాస్త్ర విజ్ఞానాలు, సాంకేతిక నైపుణ్యాలు ప్రధానంగా అభివృద్ధి చెందాయి. ఎంతటి కష్టతరమైన పని అయినా సరే దానిని డబ్బుతో సులువుగా కానిచ్చేస్తున్నారు. వాటి ఫలితాలను అనుభవిస్తున్నారు. నాటి రోజుల్లో మన చుట్టూ ఉన్నవారు ఎవరైనా చనిపోతే, వారి కుటుంబాన్ని అందురూ ఎంతో ఓదార్చి, తమవంతు సాయాన్ని అందించి వారికి బాసటగా నిలిచేవారు. ఒక మానవతా హృదయం ఏది ప్రతిబించే విధంగా అప్పటి మనుగడ కొనసాగేది. నేటి పరిస్థితి అలా లేదు.

ఎవరికైనా ఆర్థికంగా సమస్యలు వస్తే వారికి అదుకోవడంలో చాలా మంది సంకోచిస్తున్నారు. అంతా డబ్బే.. ఉదయాన్నే ఉద్యోగానికి వెళ్లడం, సాయంత్రం అయ్యేసరికి ఇంటికి చేరుకొని, హాయిగా భార్య బిడ్డలతో గడపడం. మన ఫ్యామీలి అనే భావన చాలా మంది నాటుకుపోయింది. ఎవరి ప్రపంచం వారిదే అన్నట్టుగా సమాజం ఎటుపోతే మనకు ఏంటి ఆలోచన ఇప్పుడు ఉన్న సమాజం

పట్టణాల్లో కంటే పల్లెల్లో కొంతవరకు బంధాలు అనుబంధాలు, ఆప్యాయతలు అనురాగాలు ఇలా వీటి యొక్క స్థానం కొంతవరకు నిలిచి ఉంటున్నాయని చెప్పవచ్చు. పట్టణాలకు పల్లెలకు ఉన్న ప్రాంతాల యొక్క వ్యత్యాసాన్ని వాటి పరిస్థితులను వీటిని కొంతవరకు ఆ పరిస్థితులలో ఉన్నటువంటి జీవనస్థితిగతులను సోషల్ మీడియాలో, సీరియల్స్ లో మనం చూస్తూనే ఉన్నాం. ఆ సెంటిమెంటు సీన్లను కథనంగా చిత్రీకరించి రేటింగ్ కోసం, వ్యూస్ కోసం మాత్రమే అన్నట్టుగా నేటి పరిస్థితులలో బంధాలు అనుబంధాల యొక్క ప్రాధాన్యత కనిపిస్తుంది. కానీ నిజజీవితంలో వాటికి ప్రాధాన్యత ఇంతవరకు ఉన్నది అనేది విషయం మనమే ఒక్కసారి గమనించాల్సిన అవసరం ఉన్నది. అంతరించిపోతున్న మానవ సంబంధాలను ఒక కోణంలో పరిశీలిస్తే మన దేశంలో అత్యున్నత ప్రధానమైనటువంటి సాంప్రదాయాల పాత్ర ప్రధానమైనది. ఒకవైపు ప్రా



చ్చాత్య విధానాలు ఎక్కువగా యువతను వెంటాడుతున్ననూ ఒక కోణంలో మన దేశ సాంప్రదాయాలను విస్మరించకుండా ముందుకు సాగాల్సిన బాధ్యత యువతపై ఎంతైనా ఉన్నది. విద్య అంటూ ఉన్నత చదువుల కోసం, ఉద్యోగాల కోసం ఇతర దేశాలకు వెళుతున్న కుటుంబాలలో ఈ పరిస్థితులు ఎక్కువగా నెలకొంటున్నవి.

ముఖ్యంగా అవసాన దశలో ఉన్న తల్లిదండ్రులను చేరువ తీసే క్రమంలో తనయుల పాత్ర తీవ్రతను మనం నేటి కాలంలో చూస్తూనే ఉన్నాం. అలాంటి వృద్ధుల జీవితంలో మనోధైర్యాన్ని కోల్పోతున్న పరిస్థితులు లేకపోలేదు. ఒక్కో సమయంలో చూస్తుంటే మానవత్వమా...! నీవెక్కడ? అనే ప్రశ్న ఎదురు కాక తప్పదు.



-డా. చిటికెన కిరణ్ కుమార్,
రచయిత, విమర్శకులు
ఐ. బి. ఆర్. ఎఫ్. సభ్యులు
సెల్ 9490841284.

# అది పెద్దల చాదస్తం కాదు.. డిమెన్షియో..

ప్రస్తుత ఆధునిక జీవితంలో కొద్ది వయస్సు పెరగగానే డిమెన్షియా (మతిమరుపు) వ్యాధి కామన్ అయిపోయింది. ఈ మతిమరుపు కారణంగా నిమిషం కిందట తామేమి చేశారో అది గుర్తు ఉండదు. ఏదైనా పనిచేసినా చేయలేదని భావిస్తుంటారు. అదే పని పదేపదే చేస్తుంటారు. ఉదయం చేసిన పని సాయాంత్రానికి గుర్తు ఉండదు. తెలిసిన వారిని కూడా గుర్తు పట్టరు. ఇలా చేస్తే.. వయస్సు కారణంగా పెద్దవారిలో చాదస్తమని వారి పిల్లలు భావిస్తుంటారు. దాంతో వారిపై విసుక్కుంటారు. వాస్తవానికి అది చాదస్తం కాదని గమనించాలి. అది డిమెన్షియా అని గుర్తించాలి. సరైన సమయంలో చికిత్స చేస్తే తొందరగా నయం అవుతుంది.

అయితే, కొన్ని డిమెన్షియాలలో మరిన్ని సమస్యలు కూడా ఉంటాయి. ప్రత్యేకించి మూత్రాన్ని ఆపుకోలేరు. అందరూ నడిచే వేగం కన్నా చాలా నెమ్మదిగా నడుస్తుంటారు. ఇతరుల పేర్లు గుర్తుండవు. ఈ సమస్యలు ఉంటే పిల్లలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వైద్యపరమైన సమస్యగా గుర్తించి వెంటనే తగిన చికిత్స అందించాలని చెబుతున్నారు. ఇదే రకమైన సమస్యతో ఓ వృద్ధుడికి ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రి వైద్యులు సర్జరీ చేసి డిమెన్షియోను క్యూర్ చేశారు. ఈ చికిత్స వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ రమేష్ పూర్తి వివరాలను వెల్లడించారు.

**శంకర్రావు అనే 73ఏళ్ల వ్యక్తికి ఇదే వ్యాధి :**

వైజాగ్‌కు చెందిన 73 ఏళ్ల శంకర్రావు ఏడు నెలలుగా డిమెన్షియోతో ఇబ్బంది పడుతున్నారు. మూత్రవిసర్జనపై ఆయనకు నియంత్రణ లేదు. సాధారణ నడక కన్నా చాలా నెమ్మదిగా నడుస్తున్నారు. ఏం తిన్నారో తర్వాత గుర్తు ఉండేది కాదు. ఇంకా అనేక సమస్యలు ఉన్నాయి. కుటుంబ సభ్యులు ఇబ్బంది పడేవారు. తమ పిల్లలకు ఫోన్ చేసినా చేయలేదని మళ్లీ చేసేవారు. పిల్లలకు కూడా చాలా ఇబ్బందిగా ఉండేది. పలు ఆస్పత్రులలో చూపించినా ఫలితం లేకపోయింది. చివరికి ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడి టెస్టుల్లో మెదడులో నీరు చేరినట్లు నిర్ధారించినట్టు డాక్టర్ రమేష్ తెలిపారు.





**మెదడులో నీరు చేరితే డిమెన్షియో :**

చిన్నవయస్సులోనే చాలామందికి మెదడులో నీరు చేరితే వెంటనే కోమాలోకి వెళ్లిపోతారు. అదే పెద్ద వయసులో మెదడు కుచించుకుపోతుంది. దాంతో కొద్దిగా స్థలం ఏర్పడుతుంది. ఫలితంలో అందులో నీరు చేరుతుంది. నీరు చేరడం కారణంగా మెదడుపై ఒత్తిడి ఏర్పడి డిమెన్షియా వస్తుంది. ఈ తరహా డిమెన్షియాను కొద్దిపాటి శస్త్రచికిత్సతో సులభంగా నయం చేయొచ్చు. ఇదే పద్ధతిలో శంకర్రావుకు వరుసగా 3 రోజుల పాటు వెన్నెముకలో నుంచి నీరు తొలగించారు. మెదడులోని నీరు క్రమంగా తగ్గింది. ఆ వెంటనే మెదడులో ఒక స్టెంట్ వేశారు. మెదడులో నీరు క్రమంగా పొట్టలోకి వచ్చి విసర్జన ద్వారా బయటకు వెళ్లిపోయేలా చేశామన్నారు.

**మరో ఐదేళ్ల వరకు ఇబ్బంది ఉండదు :**

నీరు తొలగించినప్పటి నుంచి శంకర్రావు ఆరోగ్య పరిస్థితి నార్మల్‌కు వచ్చేసింది. అందరిలానే సాధారణ జీవితాన్ని గడుపుతున్నారు. ఇప్పుడు అందరినీ చూడగానే గుర్తుపడుతున్నారు. నడక కూడా నార్మల్‌గానే ఉంది. ఏ సమస్యా లేదు. మరో ఐదేళ్ల వరకు ఏ ఇబ్బంది ఉండదు. అప్పుడప్పుడూ వైద్యులను సంప్రదించి సూచించిన మందులను వాడుతుండాలని డాక్టర్ రమేష్ తెలిపారు. అన్ని రకాల డిమెన్షియాలకూ ఈ చికిత్స విధానం పనిచేయదన్నారు. మెదడులో నీరు చేరడం ద్వారా వచ్చే డిమెన్షియాను మాత్రమే నయం చేయగలమని ఆయన చెప్పారు.

# న్యూ ఢిల్లీలో ఘనంగా ఆఫ్రికా దినోత్సవ వేడుకలు

**విశ్వంభర, బషీర్ బాగ్ :** న్యూ ఢిల్లీలో జరిగిన ఆఫ్రికా దినోత్సవ వేడుకల్లో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ మాట్లాడుతూ.. ఆఫ్రికాతో భారత్ సత్ సంబంధాలు ఉన్నాయని అన్నారు. గణనీయమైన దౌత్య విస్తరణల, అభివృద్ధి కార్యక్రమాలను చర్చించారు. జైశంకర్ ఆఫ్రికా పట్ల భారతదేశం యొక్క స్థిరమైన నిబద్ధతను నొక్కిచెప్పారు. "భారతదేశం, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం, ఐదవఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, ఆఫ్రికాను సహజమైన అనివార్య భాగస్వామిగా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించడంలో తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. సోషల్ మీడియాలో తన మనోభావాలను పంచుకున్నాడు. "నేటి న్యూ ఢిల్లీలో జరుగుతున్న ఆఫ్రికా దినోత్సవ వేడుకలు చాలా సంతోషాన్ని కలిగిస్తున్నాయన్నారు. ఆఫ్రికా తన మొదటి ప్రాధాన్యతగా ఉంటుందని, ద్వైపాక్షిక సంబంధాలు ఎప్పటికీ కొనసాగుతాయని జైశంకర్ అన్నారు. 33 ఆఫ్రికన్ దేశాలకు ఇవీసా సౌకర్యాలను పొడిగించడం, ఖండం అంతటా 16 కొత్త దౌత్య మిషన్ల ప్రారంభోత్సవంతో సహా ప్రజలప్రజల సంబంధాలను బలోపేతం చేయడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావించారు. ఈ విస్తరణ ఆఫ్రికాలో మొత్తం భారతీయ మిషన్ల సంఖ్యను 45కి తీసుకువస్తుందని, ఇది భారత దేశం మెరుగైన దౌత్యపరమైన ఉనికిని వివరించారు. గత దశాబ్దంలో భారతదేశంలోని వివిధ రంగాలలో సుమారు 40,000 మంది ఆఫ్రికన్ నిపుణులకు శిక్షణనిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి, 43 ఆఫ్రికన్ దేశాలలో 206 పూర్తయిన ప్రాజెక్టులు, రాయితీ క్రెడిట్ లైన్ల క్రింద 12.37 బిలియన్ యుయస్ డాలర్ల విలువైన కొనసాగుతున్న ప్రాజెక్టులతో భారతదేశం విస్తృతమైన సహకారాన్ని అందిస్తుందని జయశంకర్ అన్నారు.



# యాదయ్య సేవలు చిరస్మరణీయం

**విశ్వంభర, ఆమనగల్లు :** ముద్విన్ మాజీ సర్పంచ్ ఈర్లపల్లి యాదయ్య సోమవారం రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు ఆయన అంత్యక్రియలు ముద్విన్ గ్రామంలో జరిగాయి ఆయన మరణం ఎంతో బాధాకరమని, ఆయన గ్రామానికి చేసిన సేవలు చిరస్మరణీయమనీ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన వారిలో జడ్పీటీసీలు జర్పుల దశరథ్ నాయక్ అనురాధ పత్య నాయక్ ఉన్నారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా యాదయ్య కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, రైతు కోఆర్డినేటర్ వీరయ్య, మాజీ సర్పంచులు లక్ష్మీనరసింహారెడ్డి, పాల్గొన్నారు.





**వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో జిల్లా పరిషత్తు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ఆరోగ్య ఉప కేంద్రం భవనానికి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, గౌరవ భువనగిరి శాసనసభ సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక ఎంపీపీ నూతి రమేష్ రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మా.**

**- విశ్వంభర, వలిగొండ**



# ఉత్తరాదిని వణికిస్తున్న వర్షాలు..

**వరదనీటిలో అల్లాడిపోతున్న ప్రజలు**

**విశ్వంభర, ఢిల్లీ:** గుజరాత్ , రాజస్థాన్ , ఒడిశా , ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో రానున్న రోజుల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అలర్ట్ జారీ చేసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గుజరాత్‌లో కూడా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కొడైనార్ జిల్లాలో వర్షాల కారణంగా జనజీవితం స్తంభించింది. గిర్ సోమనాథ్‌లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాగులు , వంకలు ఉప్పొంగి ప్రవహించడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. బనస్కాంతలో కూడా కుండపోత వర్షం కురిసింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఇళ్ల లోకి వరదనీరు ప్రవేశించడంతో కష్టాలు పెరిగాయి. రాజస్థాన్ లోని ధోల్‌పూర్‌లో కూడా భారీ వర్షం కురిసింది. ఆకస్మిక వరదలతో ప్రజలు తల్లడిల్లారు. పలు వాహనాలు వరదనీటిలో కొట్టుకుపోయాయి. వరదనీరు బయటకు పోయేందుకు ఎలాంటి మార్గం లేదని స్థానికులు తల్లడిల్లుతున్నారు. ఉత్తరాఖండ్‌లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. తెహ్రీ డ్యాం లోకి పలు వాహనాలు కొట్టుకుపోయాయి. దీంతో అధికారులు భారీ సహాయక చర్యలు చేపట్టారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది డ్యాంలో చిక్కుకుపోయిన వాహనాలను పైకి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. రుద్రప్రయాగ్‌తో పాటు పలు జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ ప్రభావంతో ఒడిశాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాలకు అలర్ట్ ప్రకటించింది వాతావరణశాఖ . రాజధాని భువనేశ్వ ర్‌లో కుండపోత వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాహనదా రులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు. గంజా , రాయ్‌ఘడ్, గజపతి, కందమాల్, మయూర్ భంజ్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తీర ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకా శం ఉందని భారత వాతావరణశాఖ హెచ్చరిక లు జారీ చేసింది. దీంతో ప్రజలకు ఎండల తీవ్రత నుంచి ఉపశమనం లభించే అవకాశం ఉంది.

# కల్తీ మద్యం ఘటనలో 61కి పెరిగిన మృతుల సంఖ్య



**విశ్వంభర, చెన్నై :** తమిళనాడులోని కళ్లకురిచ్చి ప్రాంతంలో కల్తీ మద్యం తాగి మృతి చెందిన వారి సంఖ్య 61కి చేరింది. జూన్ 18న కరుణాపురం గ్రామంలో కల్తీ మద్యం తాగిన వారిలో 118 మంది వరకు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. కాగా, ఈ దారుణ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్పందించింది. తమిళనాడు చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌కు ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై వివరణాత్మక నివేదిక కోరింది.మరోవైపు ఈ కల్తీ సారా ఘటనలో ఆరుగురు మహిళలు కూడా మరణించడంపై జాతీయ మహిళా కమిషన్ స్పందించింది. ఈ ఘటనను సుమోటోగా తీసుకుని విచారణకు ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలోని సభ్యురాలైన ఖుష్బు సుందర్ ఇవాళ బాధిత కుటుంబాలతోపాటు చికిత్స పొందుతున్న వారిని కూడా పరామర్శించనున్నారు. ఇదిలా ఉంటే, కల్తీ మందు విషాదంపై రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఏఐఏడీఎంకే, బీజేపీ ఈ ఘటనపై డీఎంకే సర్కార్ లక్ష్యంగా విమర్శలు గుప్పిస్తున్నాయి. కళ్లకురిచి ఘటనకు బాధ్యత వహిస్తూ సీఎం ఎంకే స్టాలిన్ రాజీనామా చేయాలని ఏఐఏడీఎంకే నిరసనలు చేపట్టింది.

# జగన్‌కు ప్రతిపక్ష నేత హొదా ఇచ్చే అవకాశం లేదు'

**మంత్రి పయ్యావుల కేశవ్**

**విశ్వంభర, విజయవాడ :** ప్రజలు జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకూడదని నిర్ణయించారన్నారు మంత్రి పయ్యావుల కేశవ్. అధికార పార్టీగా తాము హుందాగానే వ్యవహరించి మంత్రులతో పాటు ప్రమాణం చేయించామన్నారు ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్. ప్రతిపక్ష హోదా కోసం రాసిన లేఖ సలహాదారు సూచనల మేరకే రాశారా అని ప్రశ్నించారు.? సలహాదారుల సలహాలు తీసుకుంటే మునిగి పోతారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ గుర్తించాలని సూచించారు. జగన్ కేవలం మద్యం, ఇసుక ఖాతాల పుస్తకాలే కాదు శాసన సభ, పార్లమెంటరీ నిబంధనలు ఉండే పుస్తకాలు చదవాలన్నారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా లేదు.. అందుకే జగన్ ప్రతిపక్ష నాయకుడు కాదని తెలిపారు. జగన్ కేవలం ఫ్లోర్ లీడర్ మాత్రమే అని తెలిపారు. ఓనమాలు కూడా చూడకుండా స్పీకర్‌కు లేఖ ఎలా రాశారని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా అన్ని శాసనసభలు అలాగే పార్లమెంటు పాటించే నిబంధనలు జగన్ తెలుసుకోవాలని కోరుతున్నాం అన్నారు. ప్రతిపక్ష హోదా ఎవరికి ఇవ్వాలన్న దానిపై తొలి స్పీకర్ మల్వంకర్ నిర్దేశించారన్నారు. 10 శాతం కూడా సభ్యులు లేకుండా హోదా ఎలా వస్తుందని అడిగారు.



గత శాసనసభలో జగన్ తన నోటితోనే చెప్పారని గుర్తు చేశారు. అసెంబ్లీలో అన్ని పార్టీల మాదిరిగానే జగన్ కూడా ఫ్లోర్ లీడర్‌గానే ఉంటారని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న నిబంధనలు ప్రకారం జగన్‌కు ప్రతిపక్ష నేత హోదా ఇచ్చే అవకాశం లేదని తెలిపారు. ప్రతిపక్ష నేత హోదా రావడానికి జగన్‌కు ఓ పదేళ్ల సమయం పడుతుందని ఎద్దేవాచేశారు. జగన్‌కు ఆప్పుడైన కేసిఆర్ కూడా తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. స్పీకర్‌కు లేఖ రాసి జగన్ బెదిరించే ప్రయత్నం చేశారన్నారు.

# అవసరం ఉంటేనే బయటకు రండి..

## కెన్యాలోని భారతీయులకు కేంద్రం సలహా!

**విశ్వంభర, ఢిల్లీ :** దేశంలో పన్నుల పెంపు నిర్ణయానికి వ్యతిరేకంగా కెన్యాలో తీవ్ర ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. నిరసనలు జరుగుతున్న క్రమంలో వాతావరణం రోజురోజుకి హింసాత్మకంగా మారింది. దీంతో కెన్యాలోని భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచన చేసింది. అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరం ఉంటే తప్ప బయటకు రావొద్దని సూచించింది. ఈ మేరకు అడ్వైజరీని జారీ చేసింది. "ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా కెన్యాలోని భారతీయులందరూ చాలా జాగ్రత్తగా ఉండాలి. అవసరం లేకుంటే బయటకు రావొద్దు. పరిస్థితులు చక్కబడే వరకు నిరసనలు, హింసాత్మక ఘటనలు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లకండి" అని కెన్యాలోని భారత కాన్సులేట్ 'ఎక్స్' వేదికగా తెలిపింది. ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా కెన్యాలోని భారతీయులందరూ చాలా, జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇక కెన్యాలో నివసిస్తున్న భారత పౌరులు స్థానిక వార్తలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని చెప్పింది. ఇక అప్‌డేట్స్ కోసం భారత కాన్సులేట్ మిషన్ వెబ్‌సైట్, సోషల్ మీడియాహ్యాండిల్స్‌ను ఫాలో కావాలని పేర్కొంది. పన్నుల పెంపు నిర్ణయానికి వ్యతిరేకంగా కెన్యాలో తీవ్ర నిరసనలు జరుగుతున్నాయి. మంగళవారం కెన్యా పార్లమెంట్‌ను ముట్టడించేందుకు నిరసనకారులు ప్రయత్నించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో నిరసనకారులపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఐదుగురు ఆందోళనకారులు చనిపోయారు.



# టీడీపీ, బీజేపీ కలిసి పనిచేస్తాయి : ప్రధాని మోడీ

**విశ్వంభర, ఢిల్లీ :** ఢిల్లీలో టీడీపీ ఎంపీలు ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని ఆప్యాయంగా పలకరించి మాట్లాడిన ప్రధాని.. వచ్చే ఐదేళ్లు రాష్ట్రంలో, కేంద్రంలో టీడీపీ, బీజేపీ కలిసి పనిచేస్తాయని చెప్పారు. నా మిత్రుడు చంద్రబాబు నేతృత్వంలో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఈ సమావేశంలో.. కేంద్రమంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, బైరెడ్డి శబరి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ఉన్నారు.



# జమ్మూ కాశ్మీర్‌లో కాల్పులు

## ముగ్గురు ఉగ్రవాదులు మృతి

**విశ్వంభర, దోడా:** జమ్మూకాశ్మీర్‌లో కొంతకాలంగా టెర్రరిస్టుల కదలికలు ఆందోళన కలిగిస్తున్నాయి. రెండు వారాల క్రితం పోలీసులకు, ఉగ్రవాదులకు మధ్య వరుసగా ఎదురు కాల్పులు జరిగాయి. అప్పటి నుంచి దోడా, రాజౌరీ, పూంచ్ ప్రాంతాల్లో వీరిని ఏరివేసే ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో మళ్ళీ ఉగ్రవాదుల కదలికలు ఇన్ఫర్మేషన్ రావడంతో భద్రతాదళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. దోడా జిల్లాలో ముష్కరులకు, భద్రతా దళాలకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఇందులో ముగ్గురు టెర్రరిస్టులు హతం అయ్యారు. దాంతో పాటూ ఘటనా స్థలం నుంచి భారీ స్థాయిలో మందు గుండు సామగ్రి, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. జూన్ 11న ఉగ్రవాదులు మొదట కాల్పులు చేశారు. ఈ కాల్పుల్లో ఐదుగురు సైనికులతో పాటు ఓ పోలీసు అధికారి తీవ్ర గాయాలపాలయ్యారు. మరోసారి పోలీస్ క్యాంపుపైనా దాడులు చేశారు. ఇంకోవైపు భారత వాయుసేన ఉన్న పఠాన్ కోట్ జిల్లాలోనూ భారీ ఆయుధాలతో ఇద్దరు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు భద్రతా దళాలు గుర్తించాయి. దీంతో అక్కడ కూడా హైఅలర్ట్ ప్రకటించారు.



# కాంగ్రెస్ పార్టీలో వైఎస్ఆర్ సీపీ విలీనం

- అందుకే జగన్ బెంగళూరు టూర్
- డీకే శివకుమార్‌తో మంతనాలు
- వైఎస్ షర్మిలను కాంగ్రెస్ నుంచి బయటకు పంపాలని షరతు
- సంచలనం సృష్టిస్తోన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి వ్యాఖ్యలు

**విశ్వంభర, అమరావతి :** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి మాజీ సీఎం జగన్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని త్వరలోనే కాంగ్రెస్ లో విలీనం చేస్తారని ఆయన అన్నారు. అందుకోసమే జగన్ బెంగళూరులో ఉంటూ చర్చలు జరుపుతున్నారని చెప్పారు. వైసీపీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలు పార్టీ నుంచి చేజారిపోతారనే భయంతోనే కాంగ్రెస్ లో వైసీపీని విలీనం చేసేందుకు జగన్ సిద్ధమవుతున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి పేర్కొన్నారు. అయితే, కాంగ్రెస్ లో విలీనం చేసేందుకు జగన్ కొన్ని ఆంక్షలు పెట్టారని అన్నారు. తన సోదరి షర్మిలను కాంగ్రెస్ నుంచి బయటకు పంపితేనే తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తానని జగన్ చెప్పినట్లు తనకు సమాచారం ఉందన్నారు. "పులివెందుల పులి బెంగళూరులో తిరుగుతోంది. బెంగళూరులో ఎందుకు తిరుగుతోంది అంటే.. అక్కడ ఉన్న ఆస్తులను కాపాడుకోవాలి. అందుకోసమే అక్కడ తిరుగుతోంది. రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పటి నుంచి కూడా డీకే శివకుమార్ జగన్ కుటుంబానికి సన్నిహితుడు. అదే విధంగా జగన్ కు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా చాలా సన్నిహితుడు. జగన్‌కు రాజకీయంగా భవిష్యత్తు ఏంటి అన్నది ఇవాళ ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితి. అసలు తనతో తన సహచరులు ఉంటారా? ఉండరా? అనే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో అన్నింటికీ పరిష్కార మార్గంగా కాంగ్రెస్ పార్టీలో వైసీపీని విలీనం చేస్తే మేలు అనే ఆలోచనకు జగన్ వచ్చాడు అనేది నాకు విశ్వసనీయ సమాచారం. అయితే, విలీనానికి డీకే శివకుమార్ కు జగన్ ఒక కండీషన్ పెట్టారని చెబుతున్నారు. షర్మిలను కాంగ్రెస్ నుంచి బయటకు పంపేయాలని కండీషన్ పెట్టారు జగన్. ఇప్పటికే షర్మిలపై కాంగ్రెస్ లో దుమారం రేగుతోంది. ఎన్నికల నిధులను సక్రమంగా పంపణీ చేయలేదని, కాంగ్రెస్ లో ఉన్న ప్రధాన నాయకులు అందరూ షర్మిలపై దుమ్మెత్తి పోస్తున్నారు. అనేక మంది కాంగ్రెస్ ముఖ్య నాయకులు షర్మిలపై ఏఐసీసీకి ఫిర్యాదు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అందుకోసం ఆమెను తప్పించాలి, తనను లోపలికి తీసుకోవాలి అనేది జగన్ కండీషన్. దురదృష్టకరమైన పరిణామం ఏంటంటే రాజశేఖర్ రెడ్డి సంతానం ఇద్దరూ కూడా డబ్బు వ్యామోహంలో ఉన్నట్లు కనిపిస్తున్నారు. కడప జిల్లాలో గెలిచిన ఎమ్మెల్యేలు కానీ, ఓడిన ఎమ్మెల్యేలు కానీ ఎవ్వరూ కనీసం ముఖం చూడని పరిస్థితి. ఐదుగురు ఎమ్మెల్యేలను నేను తీసుకుంటున్నా. చంద్రబాబుకి ప్రతిపక్ష హోదా రాదు అని స్పష్టంగా జగన్ చేసిన ప్రకటన వాస్తవమా? కాదా? ఆ రోజున ఏ ఉద్దేశంతో ఆ ప్రకటన చేశాడు? 18మంది కన్నా తగ్గితే చంద్రబాబుకి ప్రతిపక్ష హోదా రాదు అన్నది జగన్ ఎందుకు చెప్పారు? దానికి వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలి" అని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.





### ద్విచక్రవాహనాలు నడిపేవారందరూ

# హెల్మెట్ ధరించాల్సిందే

- ఏపీ హైకోర్టు

**విశ్వంభర, విజయవాడ:** ద్విచక్రవానాలు నడిపేవారందరూ హెల్మెట్ తప్పకుండా ధరించాల్సిందేనంటూ ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ద్విచక్రవాహదారులు హెల్మెట్ ధరించకపోతే పోలీసులు కేసులు నమోదు చేయవచ్చని కోర్టు స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎంతో మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ పెట్టుకోకపోవడం కూడా మరణాలకు కారణమని న్యాయవాది తాండవ యోగేశ్ పిటిషన్ వేయడంతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, పోలీసులు తనిఖీలు చేసే సమయంలో బాడీ కెమెరా ధరించడం కూడా తప్పనిసరని పేర్కొన్నారు. చాలా మంది యవ్వత జుట్టు పాడవుతుందని, సౌకర్యంగా ఉండబోదని హెల్మెట్లు ధరించకుండానే బైకులు నడిపిస్తుంటారు. ప్రమాదం జరిగితే హెల్మెట్ రక్షిస్తుంది. హెల్మెట్ పెట్టుకుని వాహనాలు నడిపితే తలకు దెబ్బలు తగలకుండా చూసుకోవచ్చు. అయినప్పటికీ చాలా మంది కోరి ప్రమాదాలను తెచ్చుకుంటున్నట్లు వ్యవహరిస్తున్నారు.





# కుమారుడికి కుక్క కాటు..

### 4 రోజుల్లోనే తండ్రీకొడుకు మృతి

**విశ్వంభర, భీమిలి :** విశాఖ జిల్లా భీమిలిలో మాటలకు అందని విషాదం చోటు చేసుకుంది. కలలో కూడా ఊహించిన విధంగా అల్లారుముద్దుగా పెంచుకుంటున్న పెంపుడు కుక్కే ఈ విషాదానికి కారణమైంది. అత్యంత విశ్వసనీయమైన స్నేహితుడిగా ఉండే పెట్ డాగ్ కారణంతో ఇద్దరు మృతి చెందడం ఆ కుటుంబాన్ని అగాధంలోకి తోసేసింది. ఒకవైపు కంటికి రెప్పలా పెంచుకున్న కుక్క మరొకవైపు ఆ కంటి రెప్పల్లాంటి భర్త, తనయుడు ఇద్దరూ మృతి చెందడంతో ఆ తల్లి విషాదానికి మాటల్లేకుండా పోతున్నాయి.

**నాలుగు రోజుల వ్యవధిలో తండ్రి, కొడుకులు**

గత నెల మే 31న భార్గవ్ (27) అనే యువకుడిని పెంపుడు కుక్క కరిచింది. వెంటనే హాస్పిటల్‌కు వెళ్లి మొదటి డోస్ వ్యాక్సిన్ వేయించుకున్న భార్గవ్ తర్వాత 2, 3 డోస్ లను చేయించుకోలేదు. దీంతో వ్యాధి ముదిరి నాలుగు రోజుల క్రితం భార్గవ్ మరణించారు. ఆయన తండ్రి నర్సింగరావు(65) ఆర్టీసీ కండక్టర్‌గా పని చేస్తూ రిటైర్డ్ అయి ప్రస్తుతం అనారోగ్యంతో ఇంట్లోనే ఉంటున్నారు. గత కొన్నేళ్లుగా ఆయన మంచానికే పరిమితం అయి ఉన్నారు. ఆయన బాగోగులను కుమారుడు భార్గవ్‌నే చూసేవారు. అలాంటి భార్గవ్ ఆకస్మికంగా చనిపోవడంతో తండ్రి నరసింగరావు ఆయన మంచానికే పరిమితమై నిన్న ప్రాణాలు వదిలాడు. దీంతో నాలుగు రోజులు వ్యవధిలో తండ్రి కొడుకులు మరణించడంతో భీమిలి విషాదంలో మునిగిపోయింది.

# హోటళ్లు రెస్టారెంట్లలో పరిశుభ్రత పాటించాలి



## అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**విశ్వంభర, ఖమ్మం :** హోటళ్లు రెస్టారెంట్లలో పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ డీ మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కిరణ్ కుమార్‌తో కలిసి ఖమ్మం నగరం వైరా రోడ్డులోని స్పందన ఫుడ్ పాలెస్, కోణార్క్ రెస్టారెంట్, పాత బస్టాండ్ రోడ్ లోని శ్రీ ప్రియలక్ష్మి బేకరీ అండ్ జనరల్ స్టోర్స్ లను ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కిచెన్ కిచెన్ పరిసరాలు సరుకులు ఫ్రిడ్జ్ లలో నిల్వ పదార్థాలు పరిశీలించారు. ఆహార పదార్థాల ప్యాక్ లపై కాలపరిమితిని పరిశీలించారు. రెస్టారెంట్‌లో వాడే ప్రతి ప్యాక్ కి తయారీ కాలపరిమితి నమోదు ఉండాలని కాలపరిమితి దాటిన పదార్థాలు వాడరాదని అన్నారు. కిచెన్‌లో పనిచేసే వారందరు శుభ్రంగా వుండేలా చేతులకు తలకు మాస్క్ లు ధరించేల చూడాలన్నారు. రుచి కొరకు హానికర రసాయనాలు వాడి ప్రజల ఆరోగ్యం దెబ్బతినేలా ఉంటే ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. వినియోగదారులకు పరిశుభ్రమైన హై జెనిక్ ఆహార పదార్థాలు అందజేయాలన్నారు.కిరాణా జనరల్ స్టోర్స్ లో ప్రతి ప్యాకింగ్ పై తయారు కాలపరిమితి తేదీలు తయారీదారు గరిష్ట అమ్మకం ధర ఉండాలన్నారు. కల్తీ వస్తువులు అమ్మరాదని వినియోగదారులకు నష్టం కలిగించే చర్యలు చేస్తే, కఠిన చర్యలుంటాయని ఆయన అన్నారు. తహసిల్దార్లు హోటళ్లు రెస్టారెంట్లు కిరాణా షాపుల తనిఖీలు చేపడతారని అదనపు కలెక్టర్ తెలిపారు.అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సీహెచ్ స్వామి, ఆర్ఐ లు రమేష్, రవి, అధికారులు తదితరులు ఉన్నారు.




# డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలిద్దాం.. భావితరాలకు భవిష్యత్తుని అందిద్దాం..

**విశ్వంభర, డిండి :** మండల కేంద్రంలో యువత గంజాయి మత్తుపదార్థాలకు బానిస కావద్దని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు నడుచుకోవాలని సమాజంలో ప్రభుత్వం నిషేధించిన మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత, పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని డిండి ఎస్సై రాజు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి జీవితంలో ఉన్నత విజయాలను చేరుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని డిండిలో పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన ర్యాలీలు నిర్వహించి విద్యార్థులకు,యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బంగారువర్ణంలో దర్శనమిచ్చిన శ్వేతార్కగణపతి

**విశ్వంభర, కాజీపేట :** హనుమకొండ జిల్లా కాజీపేట స్వయంభు శ్వేతార్కమూలగణపతి దివ్య క్షేత్రంలో అంగారక సంకటహర చతుర్థి సందర్భంగా జరిగిన మహా మధురాభిషేకం సమయంలో స్వామివారు క్షణకాలం పాటు బంగారు వర్ణంలో దర్శనమిచ్చారు. స్వామివారికి సంకటహరచతుర్థి సందర్భంగా 328 కిలోల తేనెతో అభిషేకం చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిమంది భక్తులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. బంగారు వర్ణంలో స్వామివారిని దర్శించడం వల్ల కుజ గ్రహా, గురుగ్రహా అనుగ్రహంతో సకల సౌభాగ్యాలు అష్టైశ్వర్యాలు పిల్లలకు మేధస్సు అభివృద్ధి జరుగుతుందని, గృహంలో చికాకులు ఈతి బాధలు తొలుగుతాయని భక్తుల విశ్వాసం.. జిల్లా జడ్జ్ నర్సింగరావు, జిల్లా సెషన్స్ జడ్జ్ మరియు మరికొంతమంది ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. శ్వేతార్కగణపతిస్వామి దర్శన నిమిత్తమై సుమారు 3 గంటల పాటు భక్తులు క్యూలైన్ లో వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకించిన తేనెను భక్తులకు దేవాలయ కార్యకర్తలు వితరణ చేశారు. అనంతరం నిత్యాన్నదాన అన్నపూర్ణ భవనంలో మహా అన్నదాన వితరణ జరిగింది. దేవాలయ కార్యకర్తలు తుమ్మ శ్రీనివాస్, గంగుల రాజిరెడ్డి, సదానందం, బాబురావు, జక్కు రమేష్, అమర్నాథ్, భాస్కరరావు, చందు, సాయితేజ హర్షవర్ధన్, అనురాధ, ఉమాదేవి, సుజాత, స్రవంతి, జయమ్మ, హేమలత రెడ్డి, నాగమణి, భక్తులకు స్వామివారి దర్శనం వద్ద, అన్నదానం నందు సేవలు అందించారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి



## మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్

**విశ్వంభర, నారాయణఖేడ్ :** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వంద శాతం నమోదు జరిగే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ప్రాథమిక ఉన్నత స్థాయి పాఠశాలల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వపాఠశాలల విద్యా విధానాలపై విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఉన్నత స్థాయి పాఠశాలల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలని, పాఠశాలల్లో పనిచేసే సైన్స్, మ్యాక్స్, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులకు గ్రౌండ్ లెవెల్ లెర్నింగ్ పైన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి అన్ని పాఠశాలల్లో అమలు పరచాలని, ఈ శిక్షణ జులై 02 లోపల జరగాలన్నారు. అన్ని ఆవాస ప్రాంతాల్లో పిల్లలుబడిలో చేరారు అనే విధంగా ఉపాధ్యాయులు హెడ్మాస్టర్స్ దగ్గర నుంచి సర్టిఫికెట్ వచ్చేనెల 7వ తారీకు వరకు సమర్పించాలన్నారు. పదవ తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్లో చేరే విద్యార్థుల సమాచారాన్ని ప్రధానోపాధ్యాయుల దగ్గర నుంచి తీసుకొని ఈ నెల చివరి వరకు అందజేయాలన్నారు. ఏ విద్యార్థి అయినా చదువు మధ్యలో ఆపేసి ఉన్నట్లయితే అటువంటి వారిని మండల విద్యా శాఖ అధికారులు గుర్తించి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతిలో చేరి వివిధ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న పిల్లలకు ప్రత్యేక తరగతుల ద్వారా విద్యా బోధన అందించాలని తద్వారా సామర్థ్యాలు మెరుగుపడతాయన్నారు. వీటికి సంబంధించి జూలై 4వ తారీఖు ఉదయం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు, మధ్యాహ్నం ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపాల్ కు విరిగా సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. 10వ తరగతిలోఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక బోధన ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,,మండల విద్యాశాఖ అధికారులు మెదక్ నర్సాపూర్, కోఆర్డినేటర్లు సుదర్శన్, మూర్తి, సతీష్, నవీన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆమనగల్లు ఎస్సై బలరాంకు ఘనంగా వీడ్కోలు

**విశ్వంభర, ఆమనగల్లు :** ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న బలరాం నాయక్ బదిలీపై కూకట్ పల్లి కేబీహెచ్‌పీ పోలీస్ స్టేషన్కు వెళ్ళనున్నారు. వారు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆమనగల్ పట్టణంలోని వివిధ పార్టీల నాయకులు శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల నాయకులు అనిత విజయ్, పత్యానాయక్ జగన్, మైసయ్య, కృష్ణనాయక్, విజయ్ రాథోడ్, వసుపుల శ్రీశైలం, వద్దే వెంకటేష్, ఎంగలి ప్రసాద్, అలీమ్, సురేష్, తదితరులు వీడ్కోలు పలికారు.

# ఆర్ఐ వెంకట్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలి

## ఆర్డీవో, తహసిల్దార్లకు వినతి పత్రం సమర్పణ



**విశ్వంభర, షాద్‌నగర్ :** షాద్ నగర్ తాలూకా టీఎన్జీవో సంఘం నాయకులు ఆదివారం బాలనగర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన సంఘటన గురించి టీఎన్జీవో సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ఆరోజు వెంకటరెడ్డిపై వాడిన అసభ్య పదజాలంను షాద్ నగర్ టీఎన్జీవో యూనిట్ వారు తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వలన సస్పెన్షన్ అయిన వెంకట్ రెడ్డిని విషయంలో పునః పరిశీలించి, ఇట్టి విషయంపై సానుభూతితో, మానవతా దృక్పథంతో అతనిపై ఉన్న సస్పెన్షన్ను ఎత్తివేసి, మళ్లీ తిరిగి పోస్టింగ్ ఇచ్చి, ఉత్తర్వులు జారీ చేయాలని షాద్ నగర్ ఆర్డిఓకు మరియు తహసిల్దార్‌కు బుధవారం టీఎన్జీవో సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి జే శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు శ్రీనివాసరాజు, ప్రచార కార్యదర్శి బూర్గుల శ్రీహరి, జిల్లా కార్యవర్గ సభ్యులు తేజ్ కుమార్, షాద్ నగర్ మండల సర్వేయర్ భీమ్లా నాయక్, చిట్టిబాబు సిహెచ్‌ఓ, వెంకటేశ్వర్లు డిపిఎమ్‌ఓ, షాద్ నగర్ ఆర్డిఓ ఆఫీస్ సిబ్బంది మరియు షాద్ నగర్ తహసిల్దార్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లతోనే గ్రామాల అభివృద్ధి ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి



**విశ్వంభర, కొత్తూరు :** రోడ్లతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ ఎస్సీ వాడ ఇంద్ర నగర్ కాలనీ, మల్లాపూర్ తండాలో సీసీ రోడ్లు పనులను ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ ఉపసర్పంచ్లు దశరథ్ నాయక్, నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, జయేందర్ రెడ్డి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై పునరలోచించాలి

## రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్




**విశ్వంభర, సూర్యాపేట :** రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు పై పునరాలోచించాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజిస్ట్రేషన్ చార్జీలను గత ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. తిరిగి నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కానుందని వివరించారు. మార్కెట్ విలువలు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ తో పాటు ఎల్ఆర్ఎస్ కు విపరీతంగా డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. మార్కెట్ రేట్లు పెంచడంతో సామాన్య ప్రజలు కనీసం ఇంటిని నిర్మించుకునే పరిస్థితిలో ఉండలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎల్ అర్ ఎస్ కోసం ఆన్లైన్లో 10000 రూపాయలు చెల్లించిన వారికి మున్సిపాలిటీ అధికారులు ఆప్షన్ తీసుకోవట్లేదు అని చెబుతున్నారు. అవి కూడా ఎల్ఆర్ఎస్ పెండింగ్ లేకుండా రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం అమలు చేయాలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కొరకు వెయ్యి రూపాయలు కట్టినవే అమలు చేస్తున్నారు పదవేల రూపాయలు కట్టినవి అమలు చేయట్లేదని అన్నారు. 142 సబ్ రిజిస్టర్ ఆఫీసులు ఉన్నవి ఒక పది మాత్రమే సుమారు సొంత భవనాలు ఉన్నవి మిగతా అన్ని అద్దె భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి వాటన్నిటిని కూడా పరిశీలించి కొత్త భవనాలు స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేసి సబ్ రిజిస్టర్ కార్యాలయలు ఏర్పాటు చేసి సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం చూడాలి సూర్యాపేటలో కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఎనిమిది గుంటల స్థలం భూమి యజమానులు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు రిజిస్ట్రేషన్ చేశారు. కావున దానికి నిధులు కేటాయించాలని సూర్యాపేట జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. కొత్త భవనాలు ఏర్పాటు చేయాలి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, పట్టణ గౌరవ సలహాదారుడు మందాది గోపాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు అయితే గాని మల్లయ్య గౌడు, ఆకుల మారయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి గిరీశం, పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటీ అంజయ్య గౌడ్, పట్టేటీ కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య, కిషోర్, కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ పోరాటంలో రాజకీయ జోక్యం తగదు

## నిరుద్యోగుల ఫోరం అధ్యక్షుడు అనుజ్ కుమార్




**విశ్వంభర, బషీర్ బాగ్:** నిరుద్యోగుల పోరాటంలో రాజకీయ జోక్యం తగదని నిరుద్యోగుల ఫోరం అధ్యక్షుడు అనుజ్ కుమార్ అన్నారు. నిరుద్యోగ ఉద్యమం రాజకీయ మద్దతు లేకుండా జరగాలని, తద్వారానే సమస్యల పరిష్కారం అవుతాయి అని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ కక్షలతో తెలంగాణలో నిరుద్యోగులు నష్టపోతున్నారని ఆరోపించారు. రాజకీయ లబ్ధి కోసమే నిరుద్యోగుల అజెండాతో రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగులు హక్కుల సాధన కోసం ఏ రాజకీయ పార్టీని ఆశ్రయించొద్దని స్వతంత్రంగానే తమ హక్కులను సాధించుకుందామని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగులు ఆశయం కోసం చదువుతూనే తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# మెగా ప్లాంటేషన్‌కు స్థల పరిశీలన



**విశ్వంభర, నారాయణఖేడ్ :** వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా త్వరలో చేపట్టనున్న మెగా ప్లాంటేషన్ గురించి పెద్దశంకరంపేట శివారులోని స్థలాన్ని జిల్లా ప్లాంటేషన్ సూపర్వైజర్ శరత్, ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసాలు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో వనమహోత్సవ కార్యక్రమం చేపట్టేందుకు గుంతలు తీసే పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, వర్షాలు కురియగానే మొక్కలను నాటుతామని వారు తెలిపారు. నర్సరీలో మొక్కలు అందుబాటులో ఉన్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపిఓ నవాజుద్దిన్, టీఎలు రమేష్, సుభాష్ తదితరులున్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

## రాష్ట్రభవన నిర్మాణ కార్మిక సంఘాల వినతి

**విశ్వంభర, శేరిలింగంపల్లి :** బుధవారం తెలంగాణ రాష్ట్రభవన నిర్మాణ కార్మిక సంఘాల JAC ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి మండలం మియాపూర్ మదినగూడ గ్రామ పంచాయతీలో సర్వేనంబరు 100,101 గల ప్రభుత్వ భూమిని భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయవలసిందిగా శేరిలింగంపల్లి తహసిల్దార్, డిప్యూటీ కలెక్టర్ వెంకారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల JAC అధ్యక్షులు అనంతయ్య మాట్లాడుతూ.. గత 12 సంవత్సరాలుగా అధికారులకు మరియు రాజకీయ నాయకులకు పలు విజ్ఞప్తులు మరియు వినతి పత్రాలు సమర్పిస్తున్నాము అత్యంత సుందరమైన విలాసవంతమైన, ఎత్తైన భవనాలు నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికులు నివసించడానికి మాత్రం చిన్న చిన్న రేకుల కిరాయి ఇండ్లలో ఉంటూ జీవనం గడుపుతున్నారు. అలాంటి మా కోసం వెంటనే స్పందించి ఇండ్ల స్థలాలను ఇచ్చి వారికి పట్టాలు మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం జాతీయ వైస్ చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు ఎన్నిసార్లు వినతిపత్రాలు విన్నవించిన బడుగు బలహీన వర్గాలైన పేదలను విస్మరించారని, ఈ ప్రభుత్వమైనా బడుగు బలహీన వర్గాల నిరుపేదలైన అర్హులకు తక్షణమే ఇండ్ల స్థలాలు కేటాయిం వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేది ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం వైస్ చైర్మన్ భేరి రామచందర్ యాదవ్, JAC అధ్యక్షులు బ్యాగరి అనంతయ్య, JAC ఆర్గనైజింగ్ సెక్రటరీలు సతీష్, పప్పుల లక్ష్మీనారాయణ, జాతీయభవన నిర్మాణ కార్మిక సేవా సంఘం ఉపాధ్యక్షులు పోలేపాక వెంకన్న, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఉప్పరి కృష్ణయ్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మాచనపల్లి మల్లికార్జున్ పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతం

**విశ్వంభర, ఆమనగల్లు :** ఆమనగల్లు ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్నటువంటి పాఠశాలలను బంద్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పురుగుల శివ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైంది. నూతన ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా.. విద్యాశాఖ మంత్రి లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు. ఫీజు నియంత్రణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు విచ్చలవిడిగా అరికట్టడానక్కి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్, రాష్ట్ర నాయకులు లండం మల్లేష్, నాయకులు, నరేష్ గౌడ్, శ్రీధర్, అంజి, మల్లేష్, శివ చారీ, సుమన్ నాయక్, బద్రు నాయక్, సిద్దు, అంజి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న జగన్నాథ రథయాత్ర



**విశ్వంభర, మెట్పల్లి :** జులై 7 ఆదివారం మెట్పల్లి పట్టణ పురవీధులలో శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవ ఆహ్వాన పత్రికను నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కి మెట్పల్లి ఇస్కాన్ టెంపుల్ ప్రేమానంద్ గోవిందాస్ ఆధ్వర్యంలో అందజేశారు. రథయాత్ర మెట్పల్లి కీర్తి ఫంక్షన్ హాల్ నుంచి బయలుదేరి కొత్త బస్టాండ్ మరియు పాత బస్టాండ్ రాజ్ కళామందిర్ బస్సు డిపో మీదుగా వెంకటరెడ్డి గార్డెన్స్ తో ముగుస్తుందని, ప్రతీ ఒక్కరు రథయాత్రలో పాల్గొని సుభద్ర బలబద్ర సమేత జగన్నాధుని కృపకు పాత్రులు కాగలరని మెట్పల్లి ఇస్కాన్ టెంపుల్ సభ్యులు కోరారు.

# బ్యాంకును బురిడి కొట్టించిన కేటుగాడు

విశ్వంభర, సూర్యాపేట : నేరేడుచర్ల మండలం వైకుంఠాపురంకు చెందిన కేశవరపు రాజేష్ వృత్తిరీత్యా గోల్డ్ స్మిత్. మిర్యాలగూడలో రాజేష్ గోల్డ్ వర్క్స్ పేరుతో గోల్డ్ షాప్ ను నిర్వహించాడు. నష్టాలు రావడంతో గోల్డ్ షాప్ ను మూసివేసి అప్పులను తీర్చేందుకు పథకం వేశాడు. ఏపీలోని తెనాలి, నెల్లూరు నుంచి నకిలీ బంగారు కట్టు (గొలుసు) తయారు చేయించి, ఆ నకిలీ బంగారంపై హాల్ మార్క్ KDM 916 ముద్రించేవాడు. గరిడేపల్లి మండలం రాయిని గూడెంలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో పని చేసే బ్యాంక్ అప్రయిజర్ జిల్లేపల్లి నరేందర్ తో రాజేశ్‌కు పాత పరిచయం ఉంది. నకిలీ బంగారంపై హాల్ మార్క్ ముద్రణ, హాల్ మార్క్ ముద్రించిన నకిలీ బంగారాన్ని బ్యాంకు లోన్ కోసం తీసుకొచ్చే సమయంలో అసలైన బంగారంగా ధ్రువీకరించాలని అప్రైజర్ నరేంద్రతో రాజేష్ ఒప్పందం చేసుకున్నాడు. ఇందుకు కొంత నగదును ఇస్తానని నమ్మబలికాడు. దీంతో తనతోపాటు భార్య వర్శిత, వైకుంఠపురంలోని బంధువులు, ఫ్రెండ్స్ కొమెరపూడి వెంకటచారి, కణితి సాయిరాం, అర్రగొర్ల పరశురాములు, దోనేటి ముఖేష్, మోతుకూరి సూర్యల పేరిట నకిలీ బంగారాన్ని తనఖా పెట్టాడు. నకిలీ బంగారాన్ని బ్యాంక్ అప్రయిజర్ నరేందర్ అసలైన బంగారంగా ధ్రువీకరించడంతో బ్యాంక్ అధికారులు లోన్ మంజూరు చేశారు. దీంతో 53.89 లక్షల రూపాయలను రాజేష్ కాజేశాడు.

బ్యాంకు అంతర్గత తనిఖీలతో కదిలిన డొంక..

గరిడేపల్లి మండలం రాయని గూడెం బ్యాంక్ ఆఫ్ బరోడాలో నకిలీ బంగారంని తాకట్టు పెట్టి రాజేష్ పొందిన లోన్ వ్యవహారంపై గ్రామస్తులకు అనుమానంతో బ్యాంక్ అంతర్గత తనిఖీల్లో అది నకిలీ బంగారంగా తేలింది. దీంతో బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ గరిడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.



కేసు నమోదు చేసుకుని రంగంలోకి దిగిన పోలీసులు కేసును ఛేదించారు. నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టి అక్రమంగా లోన్ పొందిన 8 మందిని అరెస్టు చేసినట్లు హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు తెలిపారు.



# హైదరాబాద్‌లో పర్యటనకు వచ్చిన 10 దేశాల మీడియా ప్రతినిధులు

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తెస్తున్న పర్యాటక, సాంస్కృతిక, పారిశ్రామిక, విద్యా కేంద్రాలను సందర్శించటానికి 21 మంది విదేశీ మీడియా ప్రతినిధులు బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకున్నారు. వారికి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, ప్రోటోకాల్ విభాగం అధికారులు స్వాగతం పలికారు. ఈస్ట్ ఆసియా, యూరేసియా, మిడిల్ ఈస్ట్ ప్రాంతంలోని జార్జియా, ఆర్మేనియా, ఇరాన్, బెలారస్, తుర్క్మెనిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్, మంగోలియా, కజకిస్థాన్ దేశాలకు చెందిన ప్రముఖ మీడియా ప్రతినిధులు 4 రోజుల పర్యటనకు వచ్చారు. పర్యటనలో భాగంగా గోల్కొండ కోట, శిల్పారామం, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, స్కై రూట్ ఎయిరో స్పేస్ సెంటర్, టి హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, రామోజీ ఫిల్మ్ సిటీలను ఈ మీడియా బృందం సందర్శిస్తుంది. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన విదేశీ డిప్లొమసి డివిజన్ అధికారులు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను పరామర్శించిన కేటీఆర్



విశ్వంభర, అల్వాల్ : సతీమణి మరణంతో విషాదంలో ఉన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుటుంబాన్నిబుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు. ఆల్వాల్ లోని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నివాసానికి చేరుకొని రూపదేవి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. కేటీఆర్ గారి వెంట కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.



# మిత్రుడికి శుభాకాంక్షలు

విశ్వంభర, హైదరాబాద్ : ఆలంపల్లి వీక్షిత్ ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మిత్రుడు కూర రక్షిత్ శుభాకాంక్షలు తెలియజేశారు. విదేశాలలో చదువును నిర్విఘ్నంగా కొనసాగించి జీవితంలో రాణించాలని కోరుతున్నాని మిత్రుడు కూర రక్షిత్ ఆకాంక్షించారు. మీరు విదేశాలలో చదువుకోవడానికి ఈ ఉత్తేజకరమైన ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు మీకు శుభాకాంక్షలు తెలియజేయడానికి నేను సంతోషిస్తున్నానని కూర రక్షిత్ తన మనోభావాన్ని వ్యక్తం చేశారు.

# విద్యార్థులు, యువకులు మత్తుకు బానిస కావొద్దు




విశ్వంభర, కల్వకుర్తి : కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రొహిబిషన్ and Excise శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ప్రిన్సిపల్ సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డిఎస్పి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, ఎక్సైజ్ CI వెంకట్ రెడ్డి , పోలీస్ సిఐ నాగార్జున, ఎస్.ఐలు మాధవ రెడ్డి, వీరబాబు, ఎక్సైజ్ యస్.ఐ వివేక్ హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్, మత్తు పానీయాల వినియోగంతో విద్యార్థుల జీవితాలను అర్ధాంతరంగా నాశనం చేసుకుంటున్నారని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు బోధించారు. కొంతమంది బలవంతంగా అలవాటు చేయడానికి ప్రయత్నం చేసినా, వెనకడుగు వేయాలని అన్నారు. ముఖ్యంగా తల్లితండ్రులు పిల్లలతో మద్యం తెప్పించడం, వారితో వ్యాపారం చేయడం లాంటి పనులు చేయొద్దని అన్నారు. పబ్ లు,క్లబ్ లు, రేవ్ పార్టీలో ప్రమాదకరమైన మారక ద్రవ్యాలు డ్రగ్స్ వాడకంతో యువత మత్తులో చిత్తవుతుందని వాటిపై నిర్దాక్షిణ్యంగా ఉక్కు పాదం మోపాలన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన యువత, విద్యార్థులు వ్యసనాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అలాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని డిఎస్పి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఇంటర్ విద్యార్థులతో ఎక్సైజ్ సీఐ వెంకట రెడ్డి డ్రగ్స్ నివారించాలని ప్రతిజ్ఞ చేయించాడు. అనంతరము కళాశాల విద్యార్థులతో కలిసి శివాజీ చౌక్, బస్టాండు వరకు ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కౌన్సిలర్స్, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల స్థావరంపై పోలీసుల దాడులు 11 మంది అరెస్ట్

విశ్వంభర, మేడిపల్లి : మేడ్చల్ జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధిలో సత్యనారాయణపురంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కోడి పందాల స్థావరాన్ని ఎస్ఓటీ పోలీసులతో కలిసి మేడిపల్లి పోలీసులు బుధవారం రట్టు చేశారు. ఇందులో భాగంగా పదకొండు మందిని అరెస్టు చేసి మూడు పందెం కోళ్లు, రూ .38వేలు, 6కోడి కత్తులు, పదిసెల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని మేడిపల్లి పీఎస్లో అప్పగించారు.

# ఏసీబీ వలకు చిక్కిన వెల్దండ ఎస్సై రవికుమార్



విశ్వంభర, ఆమనగల్లు : కల్వకుర్తి తిలక్ నగర్ చెందిన వెంకటేశ్ ఇంట్లో ఈనెల 17న జిలిటిన్ స్టిక్స్ ను పోలీసులు పట్టుకున్నారు. కేసు నమోదు కాకుండా ఉండేందుకు వెంకటేష్ నుంచి ఎస్సై రూ.50వేలు లంచం డిమాండ్ చేశాడు. ఎస్.ఐ సూచనతో అంబులెన్స్ డ్రైవర్‌కు 50వేలు ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ కృష్ణ గౌడ్ పట్టుకున్నారు. అదే సమయంలో పోలీస్ స్టేషన్‌లో నే ఎస్ఐ రవిని ఏసీబి అధికారులు అరెస్టు చేశారు.

# స్కూల్ స్వీపర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



## ప్రొఫెసర్ కోదండరాం

విశ్వంభర, హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న స్వీపర్లు తమ సమస్యల పరిష్కారానికి సహకరించాలని ప్రొఫెసర్ కోదండ రామ్ ఇంటిదగ్గర ఆయనను కలిసి విజ్ఞప్తి చేశారు. తమకు ప్రభుత్వం నెలకు రూపాయలు 1623 మరియు 5200 వేతనం చెల్లిస్తున్నారని తెలిపారు. కనీస వేతనం 21 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ, ప్రవేట్ సంస్థలన్నీ ప్రకటిస్తున్నప్పటికీ ప్రభుత్వ అతి తక్కువ వేతనాలతో పనిచేయించుకోవడం తమకు తీరని అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వెలిబుచ్చారు. 61 సంవత్సరాలు నిండినవని సంవత్సరాల తరబడి పనిచేసిన వారికి ఎలాంటి బెనిఫిట్ లేకుండా తొలగించడం దారుణమని స్వీపర్లు తెలిపారు. జీవితాంతం స్కూల్ లలో పనిచేసి చనిపోయిన వారి కుటుంబ సభ్యులు ఏ లాంటి వేతనాలు లేకుండా పనిచేస్తున్నారని వారు తెలిపారు. వారికి కూడా వేతనాలు ఇవ్వడం లేదని ఇది అమానవీయ చర్యగా వాళ్ళు అభివర్ణించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ప్రొఫెసర్ కోదండరామ్ గారికి ఇవ్వడం జరిగింది. అందుకు కోదండరాం స్పందిస్తూ చాలాకాలంగా స్వీపర్ల సమస్యలు తమ పరిశీలిస్తున్నామని వీలైనంత తొందరలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎఫ్ టీయే రాష్ట్ర అధ్యక్షులు కాచం సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ గారు, సామాజికవేత్త హనీఫ్ అహ్మద్ గారు, స్వీపర్ల సంగం రాష్ట్ర అధ్యక్షులు జి ఘట్టన్న, రాష్ట్ర నాయకులు చంద్రాయుడు పాల్గొన్నారు.

# ఘనంగా కొనసాగుతున్న సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు



విశ్వంభర, హైదరాబాద్ : దిల్‌సుఖ్‌నగర్‌లోని వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం 22 వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం శ్రీ రామ సహిత శ్రీ వెంకట సత్యనారాయణ స్వామి వారి కల్యాణోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. నిత్య హోమాలు, లక్ష పుష్ప అర్చన, తీర్థ ప్రసాద గోష్టి, లక్ష్మీనారాయణ ఇష్టి హోమము జరిగింది. రాత్రి శ్రీ రామ సహిత శ్రీ వెంకట సత్యనారాయణ స్వామి వారి కల్యాణోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ ముఖ్యతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఎన్నిక పట్ల హర్షం రెండో సారి బాధ్యతలు చేపట్టడం అభినందనీయం

## బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ మెంబర్ పెరిక సురేష్



లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందన తెలుపుతున్న బిజెపి ఓబీసీ సెల్ మోర్చా సభ్యుడు పెరిక సురేష్

విశ్వంభర, హైదరాబాద్ : స్పీకర్ గా ఎన్నికైన ఓం బిర్లాకు బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా నేషనల్ మెంబర్ పెరిక సురేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. లోక్ సభ స్పీకర్ పదవికి జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి ఓం బిర్లా 18వ లోక్ సభ స్పీకర్‌గా మూజువాణీ ఓటుతో గెలుపొందడం పట్ల పెరిక సురేష్ హర్షం ప్రకటించారు. రాజస్థాన్ లోని కోటా లోక్ సభ నియోజకవర్గం నుంచి ఓం బిర్లా ఎంపీగా వరుసగా మూడోసారి గెలిచి సభలో అడుగుపెట్టారని తెలిపారు. వరుసగా రెండోసారి స్పీకర్ బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 17వ లోక్ సభలో డిప్యూటీ స్పీకర్ లేకుండా ఐదేళ్ల పాటు పనిచేసిన స్పీకర్‌గా ఓం బిర్లా చరిత్ర పుటల్లోకి ఎక్కారని సురేష్ గుర్తు చేశారు. ఆయన ఆకుంటిత దీక్ష, పట్టుదల, దేశసంక్షేమానికి, ప్రజకు ఆయన చేసిన అవిశ్రాంత సేవలు, అంకిత భావం మరింత ముందుకు సాగాలని సురేష్ ఆకాంక్షించారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కార్పొరేటర్



విశ్వంభర, మేడిపల్లి : పీర్జాదిగూడ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. ఆమెకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, బీబ్లాక్ అధ్యక్షుడు మహేష్ పాల్గొన్నారు.

# విద్యానగర్ బ్రాంచ్‌లో 120 కోట్ల వ్యాపారం

## వైస్ చైర్మన్ వై.ఎస్ ఆర్ మూర్తి

విశ్వంభర, హైదరాబాద్ : ది సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ విద్యానగర్ బ్రాంచ్ 120 కోట్ల కు వ్యాపారంతో ముందుకు వెళ్తున్నామని వైస్ చైర్మన్ వై.ఎస్.ఆర్ మూర్తి, మేనేజింగ్ డైరెక్టర్ కెవి సుబ్బయ్య లు వెల్లడించారు. బుధవారం విద్యానగర్ బ్రాంచ్ కార్యాలయంలో సమావేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అన్ని సొసైటీ లు కలుపుకొని 4 వేల కోట్ల పైగా వ్యాపారం సభ్యుల సహకారంతో అభివృద్ధి చెందిందని, ఇక ముందు కూడా అభివృద్ధి చెందే విధంగా సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సోమలింగం గౌడ్, బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ, సబ్ మేనేజర్ నరేందర్, ఎగ్జిక్యూటివ్ లు వరప్రసాద్, ప్రసన్న, గోపి పాల్గొన్నారు.

# జులై 14న మున్నూరు కాపు వివాహ పరిచయ వేదిక

## సంఘం అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి హనుమంతరావు శాలువాతో సన్మానిస్తున్న మున్నూరు కాపు సంఘం సభ్యులు కట్టెల సుభాష్, రాధాకృష్ణ తదితరులు

విశ్వంభర, హైదరాబాద్ : మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జూలై 14న వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు వెల్లడించారు. బుధవారం ఈమేరకు మాజీ ఎంపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి హనుమంతరావు వివాహ పరిచయ వేదికకు హాజరుకావాలని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సంఘం సభ్యులు, టిపిసిసి ఓబీసీసెల్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్, మ్యారేజ్ బ్యూరో ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణలు కోరారు. ఈ సందర్భంగా హనుమంతరావును సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులు వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శ్రీమత్స్యగిరి హుండీ లెక్కింపు

విశ్వంభర, వలిగొండ : వలిగొండ మండల పరిధిలోని మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం భక్తులు సమర్పించిన కానుకల హుండీ విప్పి లెక్కించగా 2 నెలల 26 రోజులకు గాను రూ.13,12,776 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్.మోహన్ బాబు తెలిపారు. ఈ లెక్కింపు శ్రీయుత సహాయ కమీషనర్, కే .మహేందర్ కుమార్, దేవాదాయ ధర్మదాయ శాఖ నల్లగొండ పర్యవేక్షణలో జరిగినది. ఈ హుండీ లెక్కింపులో దేవస్థానం అర్చకులు మరియు సిబ్బంది, వలిగొండ ఆర్యవైశ్య సేవ సమితి సభ్యులు గట్టు పారిజాత, పోకల. జయశ్రీ, చీకటిమల్ల వీణ, పావని, సారబు పద్మ, జ్యోతి, కర్నాటి పద్మ, అన్నపూర్ణ, మానస, నాగలక్ష్మి నల్గొండ, గీత, స్వాతి, భార్గవి, పద్మ, అలివేలు, గుండ పద్మ, భక్తులు పాల్గొన్నారు.



విజిలెన్స్ &ఎన్ ఫోర్స్ మెంట్ కమిషనర్ గా బుద్ధభవన్ లో బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐపీఎస్ ఏవీ రంగనాథ్

- విశ్వంభర, హైదరాబాద్



ఉమ్మడి మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి గారిని అయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించిన బూర్గుల బీఆర్ఎస్ గ్రామ కమిటీ సభ్యులు

- విశ్వంభర, షాద్‌నగర్



## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**విశ్వంభర, కోరుట్ల :** ఇబ్రహీంపట్నం మండలంలోని 11 గ్రామాలలో 28 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, వర్షకొండ, కోమటి కొండాపూర్, ఏర్దండి, మూలరాంపూర్, ఛర్తీపూర్, వేములకుర్తి, తిమ్మాపూర్, గోధుర్, ఇబ్రహీంపట్నం, కోజన్ కొత్తూర్ గ్రామాలలో మొత్తం రూ. 2,803,248 విలువ గల 28 కల్యాణ లక్ష్మి చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జడ్పిటిసి కంఠం భారతి రమేష్, ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ్ రెడ్డి, నాయకులు నేమూరి సత్యనారాయణ, జె.డి సుమన్, ఎలేటి చిన్నారెడ్డి, మాజి సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**సీఐ కొండ మల్లేపల్లి ధనుంజయ**



**విశ్వంభర, కొండ మల్లేపల్లి :** కొండ మల్లేపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కొండ మల్లేపల్లి సీఐ ధనుంజయ, ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ రామ్మూర్తి సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, కొండ మల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, చుండూరు వెంకటేశ్వర్లు, కోట్ల జగదీష్, మాడుగుల యాదగిరి, నీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**విశ్వంభర, ఆత్మకూరు (ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం తుక్కపురం గ్రామానికి చెందిన చిందు కళాకారుడు గడ్డం మురళి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి ఆలేరు మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుక్కుపురం మాజీ సర్పంచ్ చిక్కిరి రవి, రహీంఖాన్ పేట మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల బాలరాజ్, నాయకులు సామ బుచ్చిరెడ్డి, కుమ్మరి మల్లయ్య, కొనగాని సోమయ్య, యాట రాములు, కలవల నరసింహ, సంఘపాక సోమయ్య, దేవేందర్ పాల్గొన్నారు.

## ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ తప్పదు



**విశ్వంభర, నారాయణఖేడ్ :** ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని మండల నోడల్ అధికారి డీ వెంకటేశం అన్నారు. ఈ నెల 30న పదవీ విరమణ చేపడుతున్న ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు రామచంద్రాచారి పాఠశాల ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన సభలో ఆయన మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి చేసిన సేవలే గుర్తింపునిస్తాయని రామచంద్రాచారి చేసిన సేవలు నేడు ఈ గుర్తింపుని ఇచ్చాయని అన్నారు. 39 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగిగా విద్యార్థులకు సేవలు అందించిన రామచంద్రచారి విరమణ చేయడం బాధగా ఉన్నప్పటికీ అది ఏ ఉద్యోగికైనా తప్పదని అన్నారు. ఆయన సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ సుభాష్ మాట్లాడుతూ ఈయన సేవలు ఉపాధ్యాయ లోకానికి ఎంతో అవసరం అని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి రామచంద్రాచారి కృషి సల్పాలని ఈ సందర్భంగా కోరారు. సన్మాన గ్రహీత రామచంద్రచారి మాట్లాడుతూ.. అందరి సహాయ సహకారాలతో తన వృత్తి ధర్మాన్ని పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు శేఖర్, రాజేశ్వర్ సుభాష్, సంఘ నాయకులు శ్రీనివాస్, మారుతి, కుమార్, సంగమేశ్వర్, రామకృష్ణ గౌడ్, పాఠశాల సిబ్బంది రత్న, ఉమాప్రసన్న, గోపి తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుకు టీజేయూ చేయూత

**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం తుక్కపురం గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆత్మకూరు (ఎం)మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు తండ్రి గడ్డం మురళి దశదినకర్మ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా మరియు జిల్లా కమిటీ సభ్యులతో కలిసి వెళ్లారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ మరియు జిల్లా కమిటీ చేతులమీదుగా రిపోర్టర్ నాగరాజుకు 5000 రూపాయలు నగదు, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ మాట్లాడుతూ.. జిల్లాలో జర్నలిస్టులకు ఏ ఒక్కరికి ఆపద వచ్చినా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్, షేక్ అజీజ్, మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఏబీవీపీ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతం

- బంద్ పాటించని డీఆర్ఎస్ పాఠశాలలో ఏబీవీపీ ఆందోళనలు
- అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**విశ్వంభర, దేవరకొండ :** తెలంగాణ రాష్ట్ర ఏబీవీపీ శాఖ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు బుధవారం బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి పాఠశాలలను బైకాట్ చేయడం జరిగింది. దేవరకొండ నగరంలో ఉన్నటువంటి డీఆర్ఎస్ ప్రవేట్ పాఠశాల బందు పాటించకపోవడంతో ఏబీవీపీ కార్యకర్తలు పాఠశాల వద్ద ఆందోళన నిరసనలు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల యొక్క ఫర్నిచర్ ధ్వంసం చేస్తూ.. బందుకు సహకరించాలంటూ పాఠశాల యాజమాన్యానికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏబీవీపీ సభ్యులు యలమల గోపీచంద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల అక్రమ ఫీజులను అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు.

**ఏబీవీపీ డిమాండ్లు..**

1) ప్రైవేటు, కార్పొరేట్, పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజాలు వసూలు చేస్తున్న యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. 2)ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలి. 3) ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్ మరియు యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలి. 4) ప్రభుత్వ గుర్తింపు మరియు నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి. 5) ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి. వెంటనే DEO. MEO అధికారులను నియమించాలి. 6) ప్రభుత్వ పాఠశాలల్లో పెడుతున్న మధ్యాహ్న భోజనంలో జరుగుతున్న అవకతవకలపైన విచారణ జరిపి, నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలి మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి. 8) మెగా డీఎస్సీ ద్వారా 24 వేల' పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్ని భర్తీ చేయాలి. 9) ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ మరియు స్కావెంజర్లను నియమించాలి. 10) విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలి.

ఈ డిమాండ్లను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడైనా మొద్దు నిద్ర వీడి విద్యార్థుల సమస్యలపై ఆలోచన చేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలియజేస్తుందని యలమల గోపీచంద్ అన్నారు. లేని ఎడల రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు నిరసనలు తెలియజేస్తామని ఏబీవీపీ హెచ్చరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర జాయింట్ సెక్రెటరీ అంకోరి శ్రీకాంత్, నగర సోషల్ మీడియా ఇంచార్జ్ యలమల హేమ సుందర్, అమీతేష్, భరత్, అరవింద్, మహేందర్, శ్రీహరి, సైదులు, అర్జున్ పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**విశ్వంభర, షాద్‌నగర్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల బందుకు ఏబీవీపీ పిలుపునివ్వడంతో షాద్‌నగర్ నగర శాఖ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్యెం సూర్యప్రకాష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్న విద్యావ్యవస్థ మారడం లేదని కనీసం డీఈవో, ఎంఈఓ పోస్టుల భర్తీకి కూడా ప్రభుత్వం సిద్ధం కావడం లేదని విద్యాశాఖ మంత్రిని నియమించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్యలపైన నిత్యం విద్యార్థి పరిషత్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు చేస్తున్న పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు లేక సరిపడ అధ్యాపకులు లేక నానా అవస్థలు పడుతుంటే మరొకవైపు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న వైనం తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ ఫీజుల మాఫియా జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని శాసించే స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ ఎదుగుతుందని ఇవేవీ పట్టించుకోనటువంటి ప్రభుత్వం కేవలం చర్యలు తీసుకుంటామంటూ హామీలు ఇస్తూ చేతులు దులుపుకుంటుందని మండిపడ్డారు. అక్రమాలకు పాల్పడిన ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకుంటామంటూ, ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామంటూ హామీలు ఇస్తున్నారు తప్ప అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టడంలో మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైన ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ రోజు పాఠశాల బంద్‌కు ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపునిచ్చిందని తెలియజేశారు. ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు, లక్షలు ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలి. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్న యాజమాన్యాలపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ గుర్తింపు మరియు నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి పరిషత్ నాయకులు కురువ గడ్డ భాను, జగదీష్, నవీన్, మహేందర్, సాయి నవీన్, నాని, ఓంప్రకేష్, శ్రీధత, అక్షయ్, సాయి, ప్రణీత్, అమరేందర్, పవణ్, శరత్, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో నేత ముజీబ్ ఆధ్వర్యంలో బల్కంపేటలో బోనాలు



**విశ్వంభర, బషీర్ బాగ్ :** బాల్కంపేట్ లోని ఏకే గౌడ్ గార్డెన్స్‌లో టిఎన్జీవో సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ముజీబ్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ ప్రెసిడెంట్ మారం జగదీష్, టీజీవోఎస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణలు విచ్చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు మారం జగదీష్ డాక్టర్ ఎస్ఎం హుస్సేనీ ముజిబ్ లను టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ సెక్రెటరీ విక్రమ్, అసోసియేట్ ప్రెసిడెంట్ కేఆర్ రాజ్ కుమార్, కోశాధికారి బాలరాజు, వైస్ ప్రెసిడెంట్ ఒమర్ ఖాన్, శ్రీనివాస్, నరేష్ లను పుష్పగుచ్ఛం అందజేసే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పర్వతాలు, కొండల్రెడ్డి, శటి శైలజ, ఉమారెడ్డి, సంతోష్, గీత, పబ్లిక్ వైదిక్ శాస్త్ర, శ్రీధర్, ముఖీద్, వెంకటరెడ్డి, జానకి, జంగీర్, అఫ్రో వహీద్, అరుణ్, పవన్ ఉదయ్, హౌస్ ఉదర్షన్ గౌడ్, హయ్యర్ ఎడిఎన్ కలీం, సుమన్, గాంధీ ప్రభాకర్, ప్రసన్న, బ్రహ్మ, జగన్, రామరాజు, ఆయూసుఫ్, పాషా మొయినుద్దీన్, లక్ష్మి, పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల కొమ్ముగాస్తున్న డీఈఓ నారాయణరెడ్డి

**పల్లగొర్ల మోదీరాందేవ్**



**విశ్వంభర, వలిగొండ :** వలిగొండ పట్టణంలోని పవిత్రాత్మ ప్రవేట్ స్కూలుకు సంబంధించిన పుస్తకాలు ఏదేచ్ఛగా అమ్ముతుంటే విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం నాయకులు పుస్తకాలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని యాదాద్రి డీఈవో నారాయణరెడ్డి, ఎంఈఓ శ్రీధర్ ఫోన్ చేసి సమాచారం అందిస్తే తమకు సంబంధం లేదు అని చెప్పడం హేయమైన చర్య అని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది. పిల్లల ప్రాణాలతో చెలగాటలాడుతున్న డీఈవో నారాయణరెడ్డి అసమర్థత వల్ల ప్రైవేటు స్కూలు ఇష్టానుసారంగా బస్ ఫీజ్, బుక్ ఫీజ్, డొనేషన్ ఫీజ్, యూనిఫామ్ ఫీజ్ అని విద్యార్థుల రక్తం తాగుతున్నా.. దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా వ్యవహరిస్తున్న డీఈఓ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు సల్ల మనీల్, లింగస్వామి, సరిత, మహేందర్, భాస్కర్, విజయ్ తదితరులు ఉన్నారు.

## చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**విశ్వంభర, చింతపల్లి :** చింతపల్లి మండల ప్రెస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అలీ(వార్త పత్రిక ), ఉపాధ్యక్షుడిగా కేశగోని పరమేశ్వర్ (నమస్తే తెలంగాణ ), ప్రధాన కార్యదర్శిగా ఆరెకంటి రాధాకృష్ణ (ప్రజాపక్షం), కోశాధికారిగా గోవిందు ప్రసాద్ (V3 న్యూస్ ఛానల్), సహాయ కార్యదర్శులుగా, కేశగోని వెంకటేష్ (మన తెలంగాణ), పోల అశోక్ (సూర్య), జోగు వెంకటేష్ (ప్రైమ్ 9 న్యూస్) గౌరవ అధ్యక్షులుగా బాబన్న (నినాదం), కార్యవర్గ సభ్యులుగా వనమాల వెంకటేష్, ప్రవీణ్ శర్మ, పసునూరి వెంకటేష్, విఠల్, సతీష్, సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడు అలీ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన తోటి రిపోర్టర్లకు ధన్యవాదములు తెలిపారు. త్వరలో చింతపల్లి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయాన్ని ఏర్పాటు జరుగుతుందని ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు.

## ఎమ్మెల్యేలతో కేసీఆర్ ఫేర్‌వెల్ పార్టీ చేసుకుంటున్నారు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**విశ్వంభర, హైదరాబాద్ :** ఎమ్మెల్యేలతో కేసీఆర్ ఫేర్‌వెల్ పార్టీ చేసుకుంటున్నారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ఆయన సిఎల్పీలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గతంలో విపక్ష ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకున్నప్పుడు కేటీఆర్‌కు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. నాడు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను విలీనం పేరిట బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పాలన చూసి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తమ పార్టీలో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లు సొంత పార్టీ ఎమ్మెల్యేలను ఫామ్ హౌస్ గేటు, ప్రగతి భవన్ గేటు తాకనివ్వని కేసీఆర్.. ఈ రోజు అదే ఎమ్మెల్యేలతో పార్టీ చేసుకుంటున్నారని విమర్శించారు. పార్టీ ఫిరాయింపులపై కేటీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. 2014లో టీడీపీ నుంచి గెలిచిన తలసాని శ్రీనివాస్‌ను పార్టీలో చేర్చుకొని.. ఆ తర్వాత మంత్రిగా చేసినప్పుడు కేటీఆర్ ఎందుకు ప్రశ్నించలేదో చెప్పాలన్నారు. బీఆర్ఎస్‌గా పేరు మార్చుకున్నప్పుడే తెలంగాణతో ఆ పార్టీకి పేగుబంధం తెగిపోయిందన్నారు. రేవంత్ రెడ్డి తుపానులో బీఆర్ఎస్ కొట్టుకుపోతుందని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ మునిగిపోయే నావ.. ఆ నావలో ఎవరూ ఉండరన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేలను హీనంగా చూశారని ఆరోపించారు. బీఆర్ఎస్ నుంచి మరికొందరు రావడం ఖాయమని.. చివరకు ఆ పార్టీలో నలుగురే మిగులుతారని జోస్యం చెప్పారు.

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**విశ్వంభర, కొత్తూరు :** అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని ఏబీవీపీ మండల కన్వీనర్ నరేష్ చారి, కో కన్వీనర్ శివకుమార్ చారి అన్నారు. ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కొత్తూరు మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మూసివేయించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల కన్వీనర్ నరేష్ చారి మాట్లాడుతూ.. ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకొని ఫీజు నియంత్రణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మండల కో కన్వీనర్ శివకుమార్ చారి, సుమిత్, నాని, కృష్ణ, ఉదయ్, హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్



**విశ్వంభర ఆత్మకూరు(ఎం) :** రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా బుధవారం రోజు ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మండల అధ్యక్షుడు బండారు సాయికృష్ణ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సర్కారు విద్యారంగం పై సవతి తల్లి ప్రేమ చూపెడుతూ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం అయి పది నుంచి పదిహేను రోజులు పూర్తయినా.. ఇంత వరకూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించక పోవడం సిగ్గు చేటని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో లక్కలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తూ విద్య వ్యాపారాలకు పాల్పడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ విద్యాసంస్థలకు తొత్తులుగా మారి పరోక్షంగా వారికి సహకరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు ఉచిత విద్య అందకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో బుక్స్, స్టేషనరీ, యూనిఫాం, షూస్ పేర్లతో చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలి అని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీస, మౌళిక సదుపాయాలు కల్పించాలని, మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో పేదల కోసం 25సీట్లు కేటాయించాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టు భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మండల అధ్యక్షుడు బండారు సాయి కృష్ణ, లోడి మణికంఠ, వనం మధు, కోరే దుర్గ రాజు, లోడి మహేష్, కోరే హరీష్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




## రోడ్లు బాగలేకపోతే టోల్ చార్జీలు
# వసూలు చేయవద్దు

- గుంతల రోడ్లు, టోల్ ప్లాజాల వద్ద రద్దీ ఆమోదయోగ్యం కాదు
- మీ సేవలు ఉత్తమంగా లేనపుడు టోల్ ఛార్జీ వసూలు చేయొద్దు
- ఏజెన్సీలకు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశం
- శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుపై గ్లోబల్ వర్క్‌షాప్

**విశ్వంభర, ఢిల్లీ:** దేశవ్యాప్తంగా రోడ్లు సరిగా లేని ప్రాంతాల్లో టోల్ ఛార్జీలు వసూలు చేయొద్దని ఆయా ఏజెన్సీలకు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సూచించారు. గుంతలతో కూడిన రోడ్లు, టోల్ ప్లాజాల వద్ద రద్దీ ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుపై నిర్వహించిన గ్లోబల్ వర్క్‌షాప్‌లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

### ప్రజలు తిడుతున్నారు..

'మీ సేవలు ఉత్తమంగా లేనపుడు టోల్ ఛార్జీ వసూలు చేయొద్దు. రోడ్లు బాగా లేకపోతే ప్రజలు హర్షించరు. చాలామంది ఇప్పటికే సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. కాబట్టి మంచి రోడ్లు నిర్మించలేపుడు టోల్ వసూలు చేయడం సరైనది కాదు. ఒకవేళ గుంతలతో కూడిన రోడ్లపై టోల్ వసూలు చేస్తే రాజకీయ నాయకులుగా మేం ప్రజల ఆగ్రహాని కి గురికావాల్సి వస్తుంది. నేషనల్ హైవే ఫీల్డ్ ఆఫీసర్ల టోల్ ప్లాజాల వద్ద ఆలస్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి' అని ఆదేశించారు.

### రూ.10వేల కోట్ల అదనపు ఆదాయం..

ఇదిలా ఉంటే.. శాటిలైట్ ఆధారిత టోల్ ఛార్జీల వసూలు విధానాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించనున్నట్లు గడ్కరీ స్పష్టం చేశారు. తొలి దశలో 5 వేల కిలోమీటర్ల రహదారులపై ఈ టోల్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నామని, మొదట కమర్షియల్ వాహనాలకు ఒక లేన్‌లో అనుమతిస్తారని పేర్కొన్నారు. టోల్ వసూలుకు కీలకమైన వెహికల్ ట్రాకర్ సిస్టమ్ యూనిట్‌ను ఆయా వాహనాల్లో అమర్చాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగాల్సిన అవసరం లేదు. దశలవారీగా ఈ విధానాన్ని అమల్లోకి తీసుకొస్తాం. దీనివల్ల ప్రభుత్వానికి రూ.10వేల కోట్లు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు.

# లోక్‌సభలో అరుదైన దృశ్యం..

## మోదీ-రాహుల్ షేక్ హ్యాండ్



**విశ్వంభర, ఢిల్లీ :** లోక్‌సభలో అరుదైన దృశ్యం చోటు చేసుకుంది. ప్రధాని మోదీ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒకరికొకరు షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నారు. 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా ఎంపికైన సందర్భంగా ఆయనను కుర్చీలో కూర్చోబెట్టే సందర్భంగా వీళ్లద్దరూ ఒకచోటుకి వచ్చారు. మొదటగా స్పీకర్‌కు ప్రధాని మోదీ షేక్ బ్యాండ్ ఇవ్వగా.. ఆ తర్వాత రాహుల్ గాంధీ ఆయనకు షేక్‌హ్యాండ్ ఇచ్చారు. అనంతరం మోదీకి కూడా ఇచ్చారు. సరిగ్గా ఐదేళ్ల క్రితం లోక్‌సభలో రాహుల్ గాంధీ.. మోదీకి హగ్ ఇచ్చి అందరిని ఆశ్చర్య పరిచిన సంగతి తెలిసిందే. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరలయ్యింది. ఇప్పటికీ యూట్యూబ్‌లో ఈ వీడియోకి కోట్లాది వ్యూస్ ఉన్నాయి. ఇక తొమ్మిదేళ్ల క్రితం కూడా ఎన్సీపీ అధినేత శరద్ పవార్ పుట్టినరోజు వేడుకల్లో మోదీ, రాహుల్ ఒకరికొకరు షేక్‌హ్యాండ్ ఇచ్చుకున్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో.. మోదీ, రాహుల్ గాంధీ కేవలం మూడుసార్లు మాత్రమే ఒకచోట కలిసి షేక్ హ్యాండ్స్ ఇచ్చుకున్నారు.

## అమెరికాలో భారతీయుని ముఖంపై పిడిగుద్దులు.. మృతి!

**ఓక్లహోమా :** అమెరికాలో మరో దారుణ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓక్లహామాలో ఓ హెూటల్ మేనేజర్ గా పని చేస్తున్న 59 ఏళ్ల భారతీయ-అమెరికన్ హేమంత్ మిస్త్రీ అనే వ్యక్తి పై ఓ దుండగుడు దాడి చేసి పిడిగుద్దులు కురిపించాడు. దీంతో హేమంత్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ దారుణ ఘటన జూన్ 22న రాత్రి 10 గంటల సమయంలో జరిగింది. 41 ఏళ్ల రిచర్డ్ లూయిస్ అనే నిందితుడు ఈ దారుణానికి పాల్పడినట్లు . హెూటల్ ప్రాంగణంలో ఉండొద్దంటూ హేమంత్ మిస్త్రీ కోరడంతో నిందితుడు ఆగ్రహంతో పిడిగుద్దులు కురిపించాడని పోలీసులు వివరించారు. దెబ్బలు తాళలేక పోయిన మిస్త్రీ స్పృహతప్పి పడిపోయాడని, ఆసుపత్రికి తరలించినప్పటికి ప్రాణాలు దక్కలేదని అధికారులు వెల్లడించారు. మిస్త్రీ చికిత్స పొందుతూ జూన్ 23న చనిపోయాడని చెప్పారు. కాగా ఓ హెూటల్‌లో దాక్కున్న నిందితుడు లూయిస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని ప్రస్తుతం ఓక్లహామా కౌంటీ జైలులో ఉంచారు.

కాగా నిందితుడిని హెూ టల్ ప్రాంగణం నుంచి వెళ్లిపోవాలని ఎందుకు అడిగారో తెలియరాలేదని, దర్యాప్తు చేస్తామని పోలీసులు ప్రకటించారు. కాగా హేమంత్ మిస్త్రీ గుజరాత్‌కు చెందినవారు.

## ప్రధానిని కలిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ



**విశ్వంభర, ఢిల్లీ:** హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన కుటుంబ సభ్యులతో కలిసి న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గవర్నర్ కృష్ణ భగవానుని 'విరాట్ స్వరూప్' విగ్రహాన్ని ప్రధానికి బహూకరించారు. వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన నరేంద్ర మోదీకి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. హర్యానా చరిత్ర, సామాజిక-సాంస్కృతిక వారసత్వం, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పలు అంశాలపై గవర్నర్ ప్రధాని మోదీతో చర్చించారు. గవర్నర్ దత్తాత్రేయ సతీమణి బండారు వసంత, ఆమె కుమార్తె బండారు విజయలక్ష్మి, అల్లుడు డాక్టర్ బి జిగ్నేష్ రెడ్డి, బండారు శివ శంకర్, గవర్నర్ మనవరాళ్లు యశోధర రెడ్డి, వేదాంషి రెడ్డి మోదీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### చిన్నారుల పాటలతో మోదీ ఖుషీ..

మిస్ యశోధర మిస్ వేదాన్షి కూడా ప్రధాని కోసం హిందీలో రెండు పాటలు పాడారు. ఈ పాటలు "మాం సే జ్యాదా మాతృభూమి కో జిసనే మాన్ దియా, ఖుద్ కా జీవన్ భీ జైసనే" దిల్ పే హాథ రఖ్ కే యే కసమ్ లే హమ్ సభీ, న జుకేగా దేశ్ అపనా న జుకేంగే హమ్ కభీ!" వారి పాటలకు ముగ్ధులైన ప్రధాని నరేంద్ర మోదీ అభినందించి ఆశీర్వదించారు.

# 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా

- ఇండియా కూటమి అభ్యర్థిపై మూజువాణి ఓటుతో విజయం
- వరుసగా రెండోసారి వరించిన పదవి
- కోటా-బుండి లోక్‌సభ స్థానం నుంచి మూడోసారి ఎంపీగా ఎన్నిక
- శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ



**విశ్వంభర, ఢిల్లీ :** 18వ లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు. బుధవారం లోక్‌సభలో జరిగిన ఎన్నిక ప్రక్రియలో ఇండియా కూటమి అభ్యర్థిపై మూజువాణి ఓటుతో విజయం సాధించారు. స్పీకర్ పదవికి ఎన్నిక జరగడం 48ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఓం బిర్లా కోటా-బుండి లోక్‌సభ స్థానం నుంచి మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని మోదీ 2.0 ప్రభుత్వంలో లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈసారి కూడా ఎన్డీఏ ఆయనను లోక్‌సభ స్పీకర్ అభ్యర్థిగా ప్రకటించింది. ఎన్డీఏకి మెజారిటీ ఉంది. ఇతర పార్టీలు కూడా బయటి నుండి ఓం బిర్లాకు మద్దతు పలికారు. దీంతో ఓం బిర్లా రెండవసారి లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఓం బిర్లా వరుసగా రెండు పర్యాయాలు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన రాజస్థాన్‌కు చెందిన బలరాం జాఖర్‌తో సమానంగా నిలిచి చరిత్ర సృష్టించారు. ఇప్పటి వరకు లోక్‌సభ స్పీకర్‌గా వరుసగా రెండుసార్లు ఎన్నికై తన పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ఏకైక లోక్‌సభ స్పీకర్‌గా బలరాం జాఖర్ నిలిచారు. తెలుగు వారైన నీలం సంజీవరెడ్డి, జీఎంసీ బాలయోగి వంటి అనుభవజ్ఞులైన నాయకులు, పీఏ సంగ్మా కూడా రెండుసార్లు లోక్‌సభ స్పీకర్ అయినప్పటికీ 5 సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేయలేకపోయారు. బలరామ్ జాఖర్ 1980 నుండి 1985 వరకు తిరిగి 1985 నుండి 1989 వరకు తన రెండు పర్యాయల పదవీకాలాన్ని పూర్తి చేశారు.

### ఎం.ఏ.అయ్యంగార్ ప్రథముడు

ఇక రెండు పర్యాయాలు లోక్‌సభ చేసిన వారిలో ఎం.ఏ. అయ్యంగార్ ప్రథముడు. స్వాతంత్ర భారత దేశంలో మొట్ట మొదటి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ అయిన అయ్యంగార్, మార్చి 8, 1956 నుండి మే 10, 1957 వరకు స్పీకర్‌గా పనిచేశారు. ఆపై మళ్లీ మే 11, 1957 నుండి ఏప్రిల్ 16, 1962 వరకు ఎన్నికయ్యారు. లోక్‌సభ తొలి స్పీకర్ గణేష్ వాసుదేవ్ మావలంకర్ మరణం తర్వాత అయ్యంగార్ తొలిసారి స్పీకర్ అయ్యారు. అయ్యంగార్ సభాపతిగా ఆమోదించిన మైలురాయి చట్టాలలో వరకట్న నిషేధ చట్టం ఒకటి. ఇక తర్వాత డాక్టర్ గుర్దియాల్ సింగ్ ధిల్లాన్ ఆగస్టు 8, 1969న మొదటిసారిగా లోక్‌సభ స్పీకర్ అయ్యారు. మార్చి 17, 1971 వరకు ఆ స్థానంలో కొనసాగారు. స్పీకర్‌గా అతని రెండవ పదవీకాలం మార్చి 22, 1971న ప్రారంభమై డిసెంబర్ 1, 1975 వరకు కొనసాగింది.ఓం బిర్లా విషయానికి వస్తే, ఇప్పటివరకు పోటీ చేసిన ఆరు ప్రధాన ఎన్నికల్లో అజేయంగా నిలిచారు. 2019లో బీజేపీ ఆయనను లోక్‌సభ స్పీకర్‌గా చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. రెండోసారి ఎంపీ అయిన బిర్లా లోక్‌సభ స్పీకర్ కావడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఇక మరోసారి ఓం బిర్లాను ఎన్డీయే అభ్యర్థిని చేసింది.

### బలరామ్ జాఖర్ రికార్డును బద్దలు కొట్టనున్న బిర్లా!

రాజస్థాన్‌కు చెందిన బలరామ్ జాఖర్ వరుసగా రెండు పర్యాయాలు లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన తొమ్మిదిన్నరేళ్లకు పైగా లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నారు. మొదటి పదవీకాలం 22 జనవరి 1980 నుండి 15 జనవరి 1985 వరకు పూర్తి చేశారు. దీని తరువాత, మళ్లీ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. 16 జనవరి 1985 నుండి 18 డిసెంబర్ 1989 వరకు స్పీకర్‌గా కొనసాగారు. ఆ తర్వాత మధ్యప్రదేశ్‌తోపాటు ఇతర ప్రాంతాలకు గవర్నర్‌గా కూడా పనిచేశారు. ఇక అంతకు ముందు తెలుగు వారైన నీలం సంజీవ్ రెడ్డి, జీఎంసీ బాలయోగి కూడా రెండుసార్లు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసినప్పటికీ, పదవీ కాలానికి మధ్య కొన్ని సంవత్సరాల గ్యాప్ వచ్చింది. అయితే ఓం బిర్లా గత 5 సంవత్సరాలుగా లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నారు. తాజాగా మరోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. దీంతో బలరామ్ జాఖర్ రికార్డును బ్రేక్ చేశారు.

### ఓం బిర్లా రాజకీయ జీవితం?

2003 నుంచి ఓం బిర్లా ఏ ఎన్నికల్లోనూ ఓడిపోలేదు. 2003లో తొలిసారిగా కోటాలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. 2008లో కోటా సౌత్ స్థానం నుంచి కాంగ్రెస్ నేత శాంతి ధరివాల్‌పై విజయం సాధించారు. 2013లో కోటా సౌత్ స్థానం నుంచి మూడోసారి గెలుపొందారు. 2014లో తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అంటే 2019, 2024లో విజయమే రుచి చూశారు. 2019లో బీజేపీ ఆయనను స్పీకర్‌గా చేయడంతో అందరూ ఆశ్చర్యపోయారు. సుదీర్ఘ పార్లమెంటరీ అనుభవం లేకపోయినా ఓం బిర్లా సభను నడిపిన తీరు ప్రశంసనీయం. ఈ క్రమంలోనే ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా రెండవసారి ఎన్నికయ్యారు. ఓం బిర్లా కొత్త, పాత పార్లమెంటు భవనాల్లో పనిచేసిన రికార్డు ఉన్న మొదటి లోక్‌సభ స్పీకర్.

### మూడుసార్లు ఎంపీగా ఓం బిర్లా విజయం:

ఓం బిర్లా రాజస్థాన్‌లోని కోటా-బండి లోక్‌సభ స్థానం నుంచి ఆయన మూడోసారి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు. బీజేపీపై తిరుగుబాటు చేసి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ప్రహ్లాద్ గుంజన్‌పై 41,974 ఓట్ల తేడాతో విజయం సాధించి వరుసగా మూడోసారి పార్లమెంట్‌కు చేరుకున్నారు. ఆర్ఎస్ఎస్ కంచుకోటగా భావించే కోటా ఎన్నికల నియోజకవర్గంలో బీజేపీ మళ్లీ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు పట్టం కట్టింది. కోటాలో వైద్య దావూడియాల్ జోషి తర్వాత మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లోనూ, మూడుసార్లు లోక్‌సభ ఎన్నికల్లోనూ గెలిచిన తొలి నాయకుడు కావడం విశేషం.

### ఓం బిర్లా వ్యక్తిగత జీవితం:

ఓం బిర్లా 1962 నవంబర్ 23న రాజస్థాన్‌లోని కోటాలో జన్మించారు. అతని తండ్రి పేరు శ్రీకృష్ణ బిర్లా, తల్లి పేరు శకుంతలా దేవి. మార్చి 11, 1991న అతను డాక్టర్ అమితా బిర్లాను వివాహం చేసుకున్నారు. వీరికి ఆకాంక్ష, అంజలి బిర్లా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఓం బిర్లా విద్యాభ్యాసం విషయానికి వస్తే, అతను 1986లో మహర్షి దయానంద్ సరస్వతి విశ్వవిద్యాలయం నుండి %వీ.జశీ% పూర్తి చేశారు. బిర్లా మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. అతని తండ్రి శ్రీ కృష్ణ బిర్లా రాష్ట్ర పన్ను శాఖలో ప్రభుత్వ ఉద్యోగి. తల్లి శకుంతలా దేవి గృహిణి. బిర్లాకు 6 మంది సోదరులు, ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. అతని ఇద్దరు అన్నలు రాజేష్ కృష్ణ బిర్లా, హరికృష్ణ బిర్లా సహకార బోర్డు ఛైర్మన్‌గా పని చేశారు. బిర్లా భార్య అమిత బిర్లా వృత్తిరీత్యా ప్రభుత్వ వైద్యురాలు. అతని పెద్ద కుమార్తె ఆకాంక్ష వివాహం చేసుకుంది. చార్టర్డ్ అకౌంటెంట్‌గా కొనసాగుతున్నారు. చిన్న కూతురు అంజలి అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లో ఉన్నారు. తాజాగా మూజువాణీ ఓటింగ్ ద్వారా ఓం బిర్లా గెలిచినట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రకటిం చారు. అనంతరం ప్రధాని మోదీ, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వెంట రాగా.. ఓం బిర్లా సభాపతి పీఠంపై ఆసీనులయ్యారు. ఆయనకు మోదీ, రాహుల్ సహా లోక్‌సభ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్

- మద్యం కుంభకోణం కేసులో అరెస్ట్ చేసిన సీబీఐ
- రౌస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్‌ను హాజరుపరిచిన సీబీఐ
- హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసిన కేజ్రీవాల్
- అరెస్ట్ నేపథ్యంలో పిటిషన్ ఉపసంహరణ
- మార్చి 21 నుంచి తీహార్ జైలులో కేజ్రీవాల్



**విశ్వంభర, ఢిల్లీ:** ఢిల్లీలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది. అరెస్టుకు ముందు సీఎం కేజ్రీవాల్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. విచారణ సందర్భంగా, సిబిఐ కోర్టు నుండి కేజ్రీవాల్‌ను రిమాండ్ కోరింది. దీనిని జస్టిస్ అమితాబ్ ధర్మాసనం అంగీకరించింది. కేజ్రీవాల్‌ను అదుపులోకి తీసుకుని విచారించేందుకు మాకు అనుమతి ఇవ్వాలని దర్యాప్తు సంస్థ తెలిపింది. సీఎం నిర్బంధం ఆందోళనకరమని కేజ్రీవాల్ తరపు న్యాయవాది విక్రమ్ చౌదరి వ్యాఖ్యానించారు. మరోవైపు ఏ ప్రాతిపదికన అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారన్న వివరాలను సీబీఐ కోర్టు ముందు ఉంచింది.

### ఆధారాలున్నాయి..

కేజ్రీవాల్‌ను అరెస్టు చేసేందుకు తమ వద్ద తగిన ఆధారాలు ఉన్నాయని సీబీఐ కోర్టుకు తెలిపింది. సీబీఐ చెబుతున్న దాని ప్రకారం, మార్చి 16, 2021 న, మద్యం పాలసీకి సంబంధించి కేజ్రీవాల్ కలవాలనుకుంటున్నారని ఒక మద్యం వ్యాపారిని సంప్రదించారు. కె కవిత, మాగుంట రెడ్డి మార్చి 20న కలుసుకున్నారు. సమావేశాన్ని కో-ఆర్డినేట్ చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ కమ్యూనికేషన్ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్‌ను కోరారు. కోవిడ్‌లో లాక్‌డౌన్ విధించినప్పటికీ, కరోనా మహమ్మారి ఉధృతంగా ఉన్న సమయంలో, దక్షిణాది నుంచి ఒక బృందం ప్రైవేట్ విమానంలో ఢిల్లీకి వచ్చిందని సీబీఐ తెలిపింది. బుచ్చిబాబు నివేదికను విజయ్ నాయర్‌కు అందించగా, ఫైలు సిసోడియాకు చేరింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ ఎలా ఉండాలో సౌత్ గ్రూప్ తెలిపింది.

### ఎవరెవరికి డబ్బులు ఇచ్చారో లెక్క ఉంది..

గోవా ట్రైల్‌కు సంబంధించి ఎవరెవరికి డబ్బులు ఇచ్చారో మా వద్ద తగిన ఆధారాలు ఉన్నాయని సీబీఐ కోర్టుకు తెలిపింది. ఎన్నికల కోసం ఇచ్చిన డబ్బునే ఖర్చు చేసినట్లు సీబీఐ అరెస్ట్‌లో పేర్కొంది. సౌత్ గ్రూప్ కోరిక మేరకు మాత్రమే మద్యం పాలసీలో మార్పులు చేశారు. అదే సమయంలో సౌత్ గ్రూప్ అడ్వాన్స్‌గా రూ.100 కోట్లు ఇచ్చిందని, తద్వారా లాభాల మార్జిన్‌ను 6 నుంచి 12కి పెంచారనీ సీబీఐ పేర్కొంది. డబ్బులన్నీ నగదు రూపంలోనే ఇచ్చారు. 44 కోట్ల మేర డబ్బును కనిపెట్టామని, ఈ డబ్బు గోవాకు ఎలా చేరిందో, ఎలా వినియోగించారో కూడా కనిపెట్టగలిగామని సీబీఐ పేర్కొంది. చన్‌ప్రీత్ సింగ్ ఎన్నికల కోసం, గోవా అభ్యర్థుల కోసం, అక్కడ సిఎం బస కోసం కూడా డబ్బు ఖర్చు చేశారు.

### ఎల్‌జీ కార్యాలయం సూచనలను పట్టించుకోలేదు

అభిషేక్ బోయిన్‌పల్లి విజయ్ నాయర్ ద్వారా మనీష్ సిసోడియాకు నివేదిక పంపారు. సిసోడియా కార్యదర్శి సి అరవింద్ నివేదికను టైప్ చేసి ఆయన క్యాంపు కార్యాలయానికి (సీఎం) అందజేశారు. నివేదిక ఎల్‌జీ కార్యాలయానికి వెళ్లినప్పుడు, దానిని పరిశీలించారు, 7 ప్రశ్నలు లేవనెత్తారు, కానీ వాటిపై ఎప్పుడూ చర్చ జరగలేదు. మంత్రుల బృందం ద్వారా పంపాలని ఎల్‌జీ కార్యాలయం నుండి వచ్చిన ఏకైక సూచనవచ్చింది. దీనిని పరిగణనలోకి తీసుకోలేదు. అంతా హడావుడిగా చేశారు. సర్క్యులేషన్ ద్వారా సంతకాలు సేకరించారు. ఎవరూ వేచి ఉండాలనుకోలేదు.



# మరిన్ని చిక్కుల్లో ఎమ్మెల్సీ కవిత..

- అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు తెరపైకి కవిత
- సంచలన ఆరోపణలు చేసిన సీబీఐ

**విశ్వంభర, ఢిల్లీ :** లిక్కర్ స్కామ్‌లో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరిన్ని చిక్కులు ఎదురవుతు న్నాయి. అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు సందర్భంగా.. సీబీఐ కవిత పేరును ప్రస్తావించింది. ' సౌత్ గ్రూప్‌లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి కీలకంగా ఉన్నారు. ఆయన ఢిల్లీ సెక్రటేరియట్‌లో కేజ్రీవాల్‌ను కలిశారు. లిక్కర్ వ్యాపారానికి సహకరించాలని కేజ్రీవాల్‌ను మాగుంట అడిగారు. వ్యాపారానికి సహకరిస్తానని.. కేజ్రీవాల్ మాగుంటకు హామీ ఇచ్చారు. ఇందుకు ప్రతిఫలంగా ఆమ్ ఆద్మీ పార్టీకి కేజ్రీవాల్ ఫండ్ ఇవ్వాలని కోరారు. కవితను కలవాలని కేజ్రీవాల్ మాగుంటకు సూచించారు. ఆ తర్వాత మాగుంట కవితను కలిశారు. కవిత మాగుంటను రూ.50 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ వ్యవహారమంతా కేజ్రీవాల్ కనుసన్నల్లోనే జరిగిందని' సీఐబీ వివరించింది. ఇదిలా ఉండగా.. సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసేందుకు కోర్టు బుధవారం పర్మిషన్ ఇచ్చింది. దీనిపై న్యాయమూర్తి అమితాబ్ రావత్ ఆదేశాలు జారీ చేయగా.. వెంటనే సీబీఐ అధికారులు ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. తీహార్ జైలు నుంచి కేజ్రీవాల్‌ను ఉదయం కోర్టు ముందు హాజరుపరిచారు. ఆయనను కస్టడీకి ఇవ్వాలని కోరుతూ కేంద్ర దర్యాప్తు సంస్థ కోర్టుకు దరఖాస్తు చేసుంది. ఇప్పటికే లిక్కర్ స్కామ్‌కు సంబంధించి మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ సీబీఐ కూడా అరెస్టు చేయడం చర్చనీయం అవుతోంది.



## విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం
# కేంద్ర మంత్రికి పురందేశ్వరి లేఖ

**విశ్వంభర, విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ్‌ను కొంతకాలంగా పీడిస్తున్న సమ్యల్లో విశాఖ ఉక్కు కూడా ఒకటి. దీనిని ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవడానికి కార్మికులు ఎంతో శ్రమిస్తున్నారు. వారికి మరెందరో ప్రముఖులు మద్దతు పలుకుతున్నారు. తాజాగా భారీ మెజారిటీతో ఆంధ్రలో గెలవడమే కాకుండా కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పాటులో కూడా టీడీపీ, జనసేన కీలకంగా మారాయి. దీంతో విశాఖ ఉక్కు సమస్య పరిష్కారం కోసం చంద్రబాబు డిమాండ్ చేయాలని కూడా చాలా మంది మేధావులు సలహాలు ఇచ్చారు. కానీ అవేమీ లేకుండానే ఎన్‌డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు టీడీపీ మద్దతుగా నిలిచింది. కానీ వారి సూచనలను, ఆంధ్రుల ఆశలను మర్చిపోలేదని తాజాగా కూటమి నిరూపించుకుందని విశ్లేషకులు అంటున్నారు. అందుకు ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి.. కేంద్రం భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామికి లేఖ రాశారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని మళ్ళీ లాభాల బాట పట్టించాలని, అందుకు కేంద్రం సహకారం కావాలని ఆమె తన లేఖలో పేర్కొన్నారు. ఈరోజు పలువురు బీజేపీ నేతలతో కలిసి ఆమె కుమారస్వామితో సమావేశమయ్యారు. అనంతరం తన వినతి పత్రాన్ని స్వయంగా ఆయనకు అందించారు. విశాఖ ఉక్కుకు మళ్ళీ పూర్వవైభవం తీసుకొచ్చేలా తాము కృషి చేస్తున్నామని, అందుకే బుధవారం ఢిల్లీలో కేంద్రమంత్రితో సమావేశమయ్యామని వారు వివరించారు. గతంలో ఇచ్చిన వినతలు ఆధారంగా కుమార స్వామి అధికార యంత్రాంగంతో చర్చలు జరిపిన విషయాన్ని కుమార స్వామి బీజేపీ నేతలకు వివరించారు. అదే విధంగా వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల హక్కు అనే ఉద్యమంలో నుండి వచ్చిన ఒక భారీ పరిశ్రమ అందువల్ల ఆంధ్రుల సెంటిమెంట్‌ను గౌరవ విస్తు నిర్ణయం ఉండాలన్న విషయాన్ని మంత్రి వద్ద ప్రస్తావించామని, స్టీల్ ప్లాంట్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తు లాభాల బాటలోకి తీసుకుని వచ్చే కోణంలో మాత్రమే విధానాలు ఉండాలన్న విషయాన్ని వివరించామని, దానిపైనే సుదీర్ఘ చర్చలు జరిపామని వారు వెల్లడించారు. "స్టీల్ ప్లాంట్‌కు పూర్వ వైభవం తీసుకుని వచ్చేందుకు అవసరమైన అన్ని విషయాలను పరిగణలోకి తీసుకోవాలి" అని కోరారు. వారి వినతిని ఆలకించిన కేంద్రమంత్రి కుమార స్వామి.. అందుకు సానుకూలంగా స్పందించారు. అధికారులతో చర్చలు జరిపిన తరువాత ఇదే విషయంపై రెండు మాసాల్లో సమావేశం నిర్వహించుకుందామని హామీ ఇచ్చారు.

# పోలవరంపై బాబు ఫుల్ ఫోకస్

- రంగంలోకి అంతర్జాతీయ నిపుణులు
- అమెరికా, కెనడా నుంచి నలుగురు నిపుణులు
- ప్రాజెక్ట్ పరిస్థితులపై లోతైన అధ్యయనం



**విశ్వంభర, అమరావతి :** అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పోలవరంపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్ పెట్టారు. అక్కడి పరిస్థితులు, మరమ్మతులకు తీసుకోవాల్సిన చర్యలు, గత ఐదేళ్లలో అక్కడ చేపట్టిన పనులు ఇలా పలు అంశాలపై ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. ఎలాగైనా ఈ టర్మ్‌లో పోలవరం పూర్తి చేసి రాష్ట్ర నలుమూలలకు నీరు పారించాలని నిశ్చయించుకున్నారు. ఆ దిశగా అడుగు వేస్తున్నారు. ఇటీవల పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్‌ను వైసీపీ ప్రభుత్వం భ్రష్టుపట్టించిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా మరోసారి పోలవరం ప్రాజెక్ట్ పనుల్లో పురోగతి? ఇక ముందు చేపట్టాల్సిన పనులేంటి? దానికి కావాల్సిన ప్రణాళిక ఏంటి? ఎంత ఖర్చు అవుతుంది? ఎంత సమయం పడుతుంది? ఇలాంటి పలు అంశాలపై ఆయన ఆరా తీస్తున్నారు.

### ప్రత్యేక కమిటీ

ఈ విషయాలన్నింటిని అధ్యయనం చేయడానికి చంద్రబాబు నాయుడు ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. దీనిపై ఇప్పటికే ఆంధ్ర ప్రభుత్వం కేంద్ర పెద్దలతో చర్చించి అంతర్జాతీయ నిపుణుల బృందం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ కూడా అందుకున్నారు. దీంతో ఈ నెల 29న సదరు నిపుణుల బృందం పోలవరం చేరుకుని తమ పరిశీలనలను ప్రారంభిస్తోంది. పోలవరం ప్రాజెక్ట్‌తు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి పూర్తి చేయడమే లక్ష్యంగా ఏపీ సర్కార్ ప్రణాళికలు రచిస్తోంది. అందులో ఈ అంతర్జాతీయ నిపుణుల కమిటీ కీలకంగా మారనుంది.

### ఆ లక్ష్యంతోనే కమిటీ ఏర్పాటు

ప్రాజెక్ట్‌లో ఉన్న సమస్యలను అధిగమించడమే లక్ష్యంగా ఈ నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ కమిటీ.. సెంట్రల్ వర్కింగ్ కమిటీ రూపొందించిన డిజైన్లను అధ్యయనం చేస్తుంది. ఈ కమిటీలో అమెరికాకు చెందిన ఇంజినీర్లు ఇద్దరు, కెనడాకు చెందిన ఇంజినీర్లు ఇద్దరు ఉండనున్నారు. వారు వారం రోజుల పాటు రాష్ట్రంలో ఉండి, ప్రాజెక్ట్ స్థితిగతులను అధ్యయనం చేస్తారు. అనంతరం తాము చేసిన అధ్యయనానికి సంబంధించిన వివరాలతో పూర్తి రిపోర్ట్ అందించనున్నారు. ఈ బృందం దాదాపు ఏడాది పాటు అధ్యయనం చేసి రిపోర్ట్‌ను సిద్ధం చేయనుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ కమిటీ ప్రాజెక్ట్‌ను సందర్శిస్తుంది. ప్రాజెక్ట్ పూర్తయ్యే వరకు ఈ కమిటీ.. ప్రాజెక్ట్ అథారిటీకి సూచనలు అందిస్తారు.

### వాటికి సంబంధించి సూచనలు

రాష్ట్రానికి రానున్న అంతర్జాతీయ నిపుణుల బృందం ఇప్పటికే ఉన్న డయాఫ్రమ్ వాల్‌ను పరిశీలించనుంది. దానిని సరిచేయాలా లేకుండా దాని స్థానంలో కొత్త డయా ఫ్రమ్ వాల్ నిర్మించాలా? అన్న విషయంపై నిపుణుల బృందం తమ సూచనలు ఇస్తుంది. దాంతో పాటుగా ఎగువ, దిగువ కాపర్ డ్యామ్‌ల సీపేజ్‌ను ఎలా కట్టడి చేయాలి? రాక్ డ్యామ్ నిర్మాణానికి సంబంధించి సీడబ్ల్యూసీ రిపోర్ట్‌పై కూడా ఈ కమిటీ కావాల్సిన సూచనలు చేస్తుందని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

### కేంద్ర మంత్రితో జలశక్తి అధికారుల భేటీ

సీఎం చంద్రబాబు ఆదేశాలతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఢిల్లీలో జలశక్తి అధికారులతో చర్చలు జరిపారు. దీంతో కేంద్ర జలశక్తి శాఖ, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ స్పందించి చర్యలను స్పీడప్ చేశాయి. అందులో భాగంగా పోలవరం సవాళ్లను పరిష్కరించేందుకు అంతర్జాతీయ నిపుణులను పంపుతున్నారు. అమెరికా, కెనడాకు చెందిన నలుగురు.. డ్యామ్ నిర్వహణ, భద్రత, సివిల్ ఇంజినీరింగ్, హైడ్రాలిక్ నిర్మాణాలు, కట్టడాలకు సంబంధించిన అంశాలను పరిశీలించి అధ్యయనం చేయబోతున్నారు. ప్రస్తుతం పోలవరం నిర్మాణానికి సంబంధించి టెక్నికల్ ప్రాబ్లమ్స్ చాలానే ఉన్నాయి.

## రౌడీయిజం, హింస,
# అక్రమాలు కనిపించకూడదు

- రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీషీట్లు ఎత్తేయండి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం



**విశ్వంభర, కుప్పం :** ఏపీ సీఎం చంద్రబాబు రెండు రోజుల కుప్పం పర్యటన ముగిసింది. కుప్పంలో అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అధికారులతో సమావేశంలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. సింపుల్ గవర్నమెంట్, ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధానం అన్నారు సీఎం. అలాగే అధికారులు ఫిజికల్, వర్చువల్ పని విధానాలకు సిద్ధపడాలన్నారు. కుప్పం అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు కనిపించకూడదన్నారు. రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీషీట్లు ఎత్తేయాలన్నారు సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కుప్పం నుంచే శ్రీకారం చుడతామన్నారు. గత ప్రభుత్వ పాలనకు, ఇప్పటికి చాలా వ్యత్యాసం ఉంటుందని స్పష్టం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత సమావే శాలు వద్దని మంత్రులకు ఇప్పటికే చెప్పానని తెలిపారు.

# ప్రతిపక్ష హెూదాపై మాట మార్చిన జగన్



**విశ్వంభర, పులివెందుల :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో తమ పార్టీకి ప్రతిపక్ష హెూదాను కల్పించాలని ఇటీవల అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుకి లేఖ రాసిన నేపథ్యంలో.. ఇది వరకు ముఖ్యమంత్రి హెూదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి టీడీపీకి ప్రతిపక్ష హోదాపై సాక్షాత్తు అసెంబ్లీ వేదికగా మాట్లాడిన మాటలు రాజకీయ వర్గాల్లో తాజాగా చర్చ నీయాంశంగా మారాయి. అంతేకాకుండా జగన్ మాట్లాడిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో జగన్ ఏమి మాట్లాడారంటే.. చంద్రబాబు నాయుడుకు 23 మంది శాసన సభ్యులు ఉన్నారు. వారిలో ఒక ఐదుగురిని లాగేస్తే ఆయనకు 17 మందో.. 18 మందో శాసన సభ్యులు ఉంటారు. అప్పుడు చంద్రబాబుకు ప్రతిపక్ష హెూదా కూడా ఉండదు.. అలా టీడీపీ శాసన సభ్యులను లాగేద్దామని తన పార్టీకి చెందిన కొందరు నేతలు అన్నారని, అలా ఐదుగురు టీడీపీ సభ్యులను లాగేసి ఉంటే చంద్రబాబుకు ప్రతిపక్ష నేత హెూదా కూడా ఉండేది కాదు.. దీంతో ప్రతిపక్ష నేతగా చంద్రబాబు ఆ సీట్లో కూర్చుని ఉండే వారు కాదు అని అసెంబ్లీ సాక్షిగా వ్యాఖ్యలు చేశారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన నేతగా, మూడు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన నేతగా పేరున్న చంద్రబాబు నాయుడుని, టీడీపీని కావాలనే అసెంబ్లీలో అవమాన పరిచే విధంగా జగన్ వ్యాఖ్యలు చేశారనే విమర్శలు అటు టీడీపీ శ్రేణుల్లోను, ఇతర రాజకీయ వర్గాల్లోను వెల్లువెత్తాయి. అసెంబ్లీలో చంద్రబాబు నాయుడుని, టీడీపీని నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవమానపరచడం అటుంచితే ప్రతిపక్ష హెూదా అంశం గురించి జగన్ చెప్పిన లెక్కల అంశం తాజాగా చర్చనీయాంశంగా మారింది. అంటే శాసనసభలోని మొత్తం సీట్లలో 10 శాతం సీట్లు వచ్చి ఉంటేనే ప్రధాన ప్రతిపక్ష హెూదా అనేది వస్తుందనేది జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశం. ఇదే సూత్రం ప్రకారం.. నాడు జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన లెక్కల ప్రకారం ప్రస్తుతం వైఎస్ఆర్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష పార్టీగా, ఆ పార్టీ నేత జగన్‌మోహన్‌రెడ్డికి ప్రధాన ప్రతిపక్ష నేతగా ఎలా వస్తుందనేది పెద్ద చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం అసెంబ్లీలో వైఎస్ ఆర్‌సీపీకి 11 మంది మాత్రమే సభ్యులు ఉన్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ విషయంలో జగన్ చెప్పిన లెక్కల ప్రకారం చూస్తే జగన్‌కు ప్రస్తుతం సంఖ్యా బలం ఇంకా తక్కువ ఉంది. నాడు 18 మంది సభ్యులు ఉన్నా టీడీపీకి ప్రతిపక్ష హెూదా దక్కదని చెప్పిన జగన్, నేడు 11 మంది సభ్యులు కలిగి ఉన్న వారికి ప్రధాన ప్రతిపక్ష హెూదా ఎలా వస్తుందని అనుకుంటున్నారనే చర్చ విస్తృతంగా జరుగుతోంది. మంగళవారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ రాశారు. ప్రతిపక్ష హెూదా కల్పించాలని స్పీకర్‌ను కోరారు. ప్రధాన పతిపక్ష హెూదా ఇవ్వాలంటే 10 శాతం సీట్లు సాధించాలని చట్టంలో ఎక్కడా లేదన్నారు. విపక్ష పార్టీల్లో ఎవరికి ఎక్కువ సీట్లుంటే వారికి ప్రధాన ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని చట్టంలో నిర్వచించారని లేఖలో పేర్కొన్నారు. ప్రతిపక్ష హెూదాపై వైఎస్ జగన్ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుకు రాసిన లేఖలోని అంశాలు, ప్రతిపక్ష హెూదాపై గతంలో జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన అంశాలను పోల్చుతూ రాజకీయ వర్గాల్లో వాడీ వేడీ చర్చలు సాగుతున్నాయి.

## వైసీపీ పాలనలో
# నిధుల మళ్లింపు, వ్యవస్థల నిర్వీర్యం

- రూ.2092 కోట్ల నిధులకు రూ.7 కోట్లే మిగిలాయా..?
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు ఏం చేశారు?
- సమీక్షలో అధికారులను ప్రశ్నించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**విశ్వంభర, మంగళగిరి :** స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పై సమీక్షలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత పాలకులపై విరుచుకుపడ్డారు. వైసీపీ పాలకులు నిధులు మళ్లించి వ్యవస్థలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. మంగళగిరిలోని తన నివాసంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చేపడుతున్న కార్యక్రమాలపై పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు ఏం చేశారు? ఎటు మళ్లించారు? అని అధికారులను ప్రశ్నించారు పవన్ కల్యాణ్. కార్పొరేషన్ లో రూ.7 కోట్లు మాత్రమే మిగిలాయని, 5 నెలల జీతాలకు మాత్రమే సరిపోతాయని పవన్ అన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్ల నిధి ఉంటే.. ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? అని అధికారులను అడిగారు పవన్ కల్యాణ్. కార్పొరేషన్ నిధులు ఎటు మళ్లించారు? అని అధికారులను ప్రశ్నించారాయన. "గత ప్రభుత్వ పాలన సమయంలో కార్పొరేషన్ నిధులు మళ్లింపు జరిగింది. 2020-21లో రూ.728.35 కోట్లు మాత్రమే ఈ కార్పొరేషన్ వినియోగించింది. 2021-22లో రూ.508 కోట్లు ఖర్చు చేశారు. ఆ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ.1066.36 కోట్లు ఖాతాలో ఉన్నాయి. అయితే 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి కార్పొరేషన్ ఖాతాలో రూ.3 కోట్లు మాత్రమే ఉన్నాయని రికార్డుల్లో నమోదైంది. దీనిపై వివరణ ఇవ్వాలి. నిధులు ఎటు వెళ్ళాయి? ఏం చేశారో? సవివరంగా నివేదిక ఇవ్వండి.ఆ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ.70కోట్లు నిధులు మంజూరు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు నిధులు అందించింది. రూ.46 కోట్లు ఖర్చు చేసింది. 2023-24లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, వాటిపై వచ్చిన వడ్డీతో రూ.239 కోట్లు నిధులు సమకూరాయి. ఖర్చు రూ.209 కోట్లు మేర చేశారు. స్వచ్ఛాంధ్ర నిధులనూ వదల్లేదు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు సక్రమంగా వినియోగమైతేనే ఈ సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలు అందుకోగలము. దేశ ప్రధాని మోదీ సదుద్దేశంతో, ప్రజారోగ్యం కోసం స్వచ్ఛ భారత్ మిషన్ తీసుకొచ్చారు. అందులో భాగంగానే స్వచ్ఛాంధ్ర ఏర్పాటైంది. కేంద్రం ఇచ్చిన నిధులను నెలల తరబడి బ్యాంకు ఖాతాల్లో ఉంచడం, ఆ నిధుల ద్వారా వడ్డీ కూడా లభిస్తున్నా వినియోగించకుండా ఆపైన ఇతర అవసరాలకు మళ్లించడం అనేది గత ప్రభుత్వ పాలకులు చేసిన ఓ దురదృష్టకర ప్రక్రియ. అందుకు 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి కార్పొరేషన్ ఖాతాలో కేవలం రూ.3 కోట్లు మిగల్చడమే ఉదాహరణ. దీన్నిబట్టే వైసీపీ పాలకులు నిధుల మళ్లింపు ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోంది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లక్ష్యాలను గాలికొదిలేసి, వ్యవస్థలను నిర్వీర్యం చేసేశారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్లు నిధి ఉంటే ఇప్పుడు జీతాలకు సరిపడా నిధులు మాత్రమే ఖాతాలో ఉండే పరిస్థితి ఎందుకు వచ్చింది? స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లో నిధుల మళ్లింపుపై మరింత లోతుగా సమీక్షించాల్సిన అవసరం ఉంది. నిధులు ఎటు మళ్లించారో, ఎవరి ఆదేశాలతో ఆ పని చేశారో కూడా తెలియచేయాలి. గత ఐదేళ్లలో ఈ సంస్థ చేపట్టిన కార్యక్రమాలను సమగ్రంగా చర్చిద్దాం" అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్



**విశ్వంభర, మాచర్ల :** వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేశారు పోలీసులు. ఈవీఎం ధ్వంసంతో సహా మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ ను పొడిగించాలని కోరుతూ పిన్నెల్లి దాఖలు చేసిన పిటిషన్ ను ఈరోజు హైకోర్టు కొట్టివేయడంతో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు.

### హైకోర్టు తీర్పు.. జైలే..!

వైసీపీ మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టు బిగ్ షాక్ ఇచ్చింది. అరెస్టు నుంచి రక్షణ కోరుతూ వేసిన బెయిల్ పిటిషన్లు కొట్టేసింది. హైకోర్టులో 4 ముందస్తు బెయిల్ పిటిషన్లు వేశారు పిన్నెల్లి. ఈవీఎం ధ్వంసం కేసుతో పాటు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై మరో మూడు కేసులు నమోదు అయ్యాయి. పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిపై దాడి చేశారని ఒక కేసు, కారంపూడిలో సీఐ నారాయణస్వామిపై దాడి విషయంలో కేసు, పాల్వాయిగేటులో నాగ శిరోమణిపై దాడికి సంబంధించి మరో కేసు మొత్తం మూడు కేసులు నమోదు అయ్యాయి. ఇటీవల మొత్తం నాలుగు కేసుల్లో మధ్యంతర బెయిల్ ను పొడిగించాలని పిన్నెల్లి పిటిషన్ దాఖలు చేయగా.. విచారించిన ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. ఈరోజు తుది తీర్పు వెలువరించింది. ఆ నాలుగు పిటిషన్లను కొట్టేసింది. కాగా పిన్నెల్లిని అరెస్ట్ చేశారు.




## వైసీపీ కార్యాలయాల కూల్చివేతకు నోటీసులపై హైకోర్టు స్టేటస్ కో

**విశ్వంభర, విజయవాడ :** వైసీపీ కార్యాలయాల కూల్చివేతకు నోటీసులపై హైకోర్టు స్టేటస్ కో ఇచ్చింది. గురువారం వరకు యథాతథంగా ఉంచాలని చెప్పింది. అలాగే, పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణ రేపటికి వాయిదా పడింది. కాగా, తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2 ఎకరాల భూమిలో నిర్మాణంలోని వైసీపీ కార్యాలయాన్ని అనుమతులు లేవంటూ అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే. అనంతరం కూడా పలు జిల్లాల్లో చర్యలు చేపట్టారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయాల కూల్చివేతపై ఆ పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. కక్షతోనే టీడీపీ ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపిస్తు న్నారు. ఈ కూల్చివేతలను నియంతృత్వ చర్యలుగా అభివర్ణిస్తున్నారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయాన్ని కూల్చేశాక విశాఖలోని ఎండాడలో వైసీపీ నిర్మించిన పార్టీ కార్యాలయానికి కూడా నోటీసులు అందాయి. దాన్ని కూడా అనుమతులు లేకుండా నిర్మించారని అధికారులు చెప్పారు. ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని జీవీఎంసీ చెప్పింది. మరోవైపు, అనకాపల్లి జిల్లా ఆఫీసు నిర్మాణంపైనా వివాదం కొనసాగుతోంది.

## ఇంటర్ ప్రథమ సంవత్సరం సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

**అమరావతి, జూన్ 26:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు బుధవారం సాయంత్రం 4 గంటలకు ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యాలయంలో మంత్రి లోకేష్ విడుదల చేశారు. సప్లిమెంటరీలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరీక్షలకు సుమారు 3.40 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ https://resultsbie. ap.gov.in/ , https://resultsbie.ap.gov.in/లో తమ ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా మే 24 నుంచి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ సప్లిమెంటరీ ఫలితాలను జూన్ 18న విడుదల చేశారు. మొత్తం 1,27,190 మంది (జనరల్, ఒకేషనల్ కలిపి) ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు హాజరు కాగా.. వీరిలో 74,868 మంది అంటే 59 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ వెల్లడించింది. జనరల్ కేటగిరీలో 59 శాతం, ఒకేషనల్‌లో 57 శాతం మంది చొప్పున పాసయ్యారు. ఫలితాల ప్రకటన అనంతరం సమాధాన పత్రాల రీ-వెరిఫికేషన్ కోసం జూన్ 20 నుంచి 24 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. ప్రథమ సంవత్సరం విద్యార్థులు రీ-వెరిఫికేషన్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ.1000 చొప్పున ఫీజు చెల్లించవల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనుంది.



# ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్..
## 2 పాయింట్లతో నెం.1 స్థానం కోల్పోయిన సూర్యకుమార్

**విశ్వంభర, స్పోర్ట్స్ :** ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ తాజాగా విడుదలైన ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ లో నెం. 1 స్థానం దక్కించుకున్నాడు. ఐసీసీ తాజాగా రిలీజ్ చేసిన ర్యాంకింగ్స్ లో హెడ్ 844 రేటింగ్స్ తో నాలుగు స్థానాలు ఎగబాకి టాప్ లోకి దూసుకొచ్చాడు. దీంతో సుదీర్ఘ కాలంగా అగ్రస్థానంలో ఉన్న టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యదవ్ రెండో స్థానానికి పడిపోయాడు. కేవలం రెండు పాయింట్ల స్వల్ప తేడాతో సూర్యకుమార్ (842 రేటింగ్) నెం.2లో కొనసాగుతున్నాడు. 2023 డిసెంబర్ తర్వాత మొదటిసారి స్టార్ ఇండియన్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అగ్రస్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ఇక ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌లో ట్రావిస్ హెడ్ అద్భుత ప్రదర్శనే అతడిని నెం.1 ర్యాంక్‌లో నిలబెట్టింది. అందులోనూ భారత్‌తో జరిగిన ఆస్ట్రేలియా చివరి సూపర్-8 పోరులో హెడ్ కేవలం 43 బంతుల్లోనే 76 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్ అతని రేటింగ్స్ పెరగడానికి దోహదపడింది. అలాగే టోర్నమెంట్ మొత్తం హెడ్ మంచి ప్రదర్శన చేశాడు. అతను ఏడు మ్యాచులలో 42.5 సగటుతో 255 పరుగులు చేశాడు. 200 కంటే ఎక్కువ రన్స్ చేసిన బ్యాటర్లలో టోర్నమెంట్ లీడింగ్ స్ట్రయిక్ రేట్ 158.39 అతనిదే కావడం గమనార్హం. కాగా, సూర్యకుమార్ ఇప్పటివరకు ఆరు ఇన్నింగ్స్‌లలో కలిపి కేవలం 149 పరుగులు మాత్రమే చేశాడు. గురువారం టీమిండియా సెమీస్ ఆడనుంది. ఇందులో సూర్య రాణిస్తే మళ్లీ నెం.1 ర్యాంక్ దక్కించుకునే అవకాశం ఉంది. ఒకవేళ భారత్ సెమీ ఫైనల్‌లో విజయం సాధించి ఫైనల్‌కి వెళ్తే.. ఇంకో ఇన్నింగ్స్ ఆడే అవకాశం సూర్యకు వస్తుంది. దాంతో సులువుగా ట్రావిడ్ హెడ్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి చేరుకోవచ్చు. అటు పాకిస్థాన్ బ్యాటర్లలో బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ ఒక స్థానం కోల్పోయారు. పాక్ కెప్టెన్ బాబర్ మూడో స్థానం నుంచి నాలుగో స్థానానికి దిగజారగా, రిజ్వాన్ ఇప్పుడు ఐదో ర్యాంక్‌లో ఉన్నాడు. మరోవైపు టీమిండియా యువ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ (672 రేటింగ్స్) 7వ స్థానంలో ఉన్నాడు. రుతురాజ్ గైక్వాడ్ (616 రేటింగ్స్) 19వ ప్లేస్ లో ఉన్నాడు. ఇక భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఏకంగా 13స్థానాలు మెరుగుపరచుకొని (527 రేటింగ్స్) 38వ స్థానానికి చేరాడు.

**టీ20 బ్యాటర్ల టాప్-5 ర్యాంకింగ్స్**

1. ట్రావిస్ హెడ్- 844 రేటింగ్స్
2. సూర్యకుమార్ యాదవ్- 842 రేటింగ్స్
3. ఫిల్ సాల్ట్- 816 రేటింగ్స్
4. బాబర్ ఆజం- 755 రేటింగ్స్
5. మహ్మద్ రిజ్వాన్- 746 రేటింగ్స్

# సెమీఫైనల్‌కు సిద్ధమవుతున్నటీమిండియా



**విశ్వంభర, స్పోర్ట్స్ :** టీ20 ప్రపంచ కప్‌లో సెమీఫైనల్‌కు చేరిన టీమిండియా గురువారం ఇంగ్లండ్‌తో మ్యాచ్ ఆడనుంది. దీంతో టీమిండియా గుయానాకు చేరుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోను బీసీసీఐ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్పిన్నర్ అక్షర్ పటేల్ తో పాటు ఇతర ఆటగాళ్లు గయానా చేరుకున్నారని తెలిపింది. టీమిండియాకు అక్కడి విమానాశ్రయంలో అభిమానులు స్వాగతం పలికారు. టీ20 ప్రపంచ కప్‌లో టీమిండియా పూర్తి స్థాయిలో ఫామ్ లో ఉంది. ఈ టోర్నీలో ఒక్క మ్యాచులోనూ టీమిండియా ఓడిపోలేదు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచులోనూ టీమిండియా 27 పరుగుల తేడాతో గెలుపొందింది. మరోవైపు సెమీఫైనల్ మ్యాచు ఆడేందుకు ఇంగ్లండ్ జట్టు కూడా గయానా చేరుకుంది. టీ20 ప్రపంచ కప్ తొలిసారి 2007లో నిర్వహించారు. ఆ టోర్నీలో టీమిండియా కప్ కొట్టింది. అప్పటి నుంచి ఇప్పటివరకు టీ20 ప్రపంచ కప్ ను టీమిండియా గెలుచుకోలేదు. సెమీ ఫైనల్లో గురువారం ఉదయం 6 గంటలకు సౌతాఫ్రికా, అఫ్గానిస్థాన్ ఆడనున్నాయి. రెండో సెమీఫైనల్లో గురువారం రాత్రి 8 గంటలకు టీమిండియా, ఇంగ్లండ్ తలపడతాయి.

# కావాలనే ఆఫ్ఘన్ బౌలర్ అలా చేశారు..



**విశ్వంభర, బిజినెస్ :** టీ20 క్రికెట్ లో పెనుసంచలనం సృష్టించిన ఆఫ్ఘనిస్తాన్ ఇప్పుడు పెద్ద మచ్చను మోయాల్సి వస్తోంది. తొందరపాటు కానీయండి.. ఎలాగైనా గెలవాలని అనుకోనీయండి.. ఆ టీమ్ హెడ్ కోచ్ ట్రాట్.. బౌలర్ గుల్బాదినా నైబ్ చేసిన ఒక చిన్న పని ఇప్పుడు విపరీతంగా ట్రోల్ అవుతోంది. ఆఫ్ఘనిస్తాన్ విజయ వేడుకల్లో ఇది మచ్చగా కనిపిస్తోంది. అసలేం జరిగిందంటే.. ఆఫ్ఘనిస్తాన్.. బంగ్లాదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ఈ మ్యాచ్ లో గెలిస్తే సెమీస్ చేరుకోవడం ఆఫ్ఘన్ కు ఖాయం. అదే సమయంలో ఆఫ్ఘన్ ఇచ్చిన 115 పరుగుల లక్ష్యాన్ని 12 ఓవర్లలోపు పూర్తి చేస్తే బంగ్లాదేశ్ సెమీస్ కి వెళుతుంది. ఒకవేళ చివరి వరకూ ఆది బంగ్లాదేశ్ గెలిస్తే.. ఆస్ట్రేలియాకు సెమీస్ కు చేరే అవకాశాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఆఫ్ఘనిస్తాన్ మ్యాచ్ గెలవడానికి చాలా కష్టపడింది. సమిష్టిగా కృషి చేసింది. కానీ.. 11.4 ఓవర్లు ఆట జరిగేసరికి బంగ్లాదేశ్ 81/7 పరుగులు చేసింది. సరిగ్గా ఈ సమయంలో వర్షం పాడడం ప్రారంభం అయింది. ఒకవేళ అప్పుడు కానీ, వర్షం కారణంగా ఆట ఆగిపోతే.. ఆఫ్ఘన్ రెండు పరుగుల తేడాతో మ్యాచ్ గెలిచేసే ఛాన్స్ ఉంది. అప్పుడు చినుకులు పడుతున్నా.. మిగిలిన రెండు బాల్స్ పూర్తి చేయమని అంపైర్లు నూర్ అహ్మద్‌ను ఆదేశించారు. అయితే, ఆ రెండు బంతుల్లో కనుక బంగ్లాదేశ్ నాలుగు పరుగులు చేస్తే.. తరువాత వర్షం కారణంగా ఆట ఆగిపోతే.. డక్ వర్త్ లూయిస్ పద్ధతిలో బంగ్లాదేశ్ గెలుస్తుంది. సరిగ్గా.. ఇది గమనించిన ఆఫ్ఘన్ హెడ్ కోచ్ ట్రాట్ వర్షం కారణంగా మ్యాచ్ ఆగిపోతుందని భావించి.. డగౌట్ నుంచి ఆఫ్ఘన్ ఆటగాళ్లకు ఆలస్యం చేయమని సైగలు చేశాడు. దీంతో స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న గుల్బాదిన్ నైబ్ ఒక్కసారిగా కిందపడిపోయాడు. కండరాల నొప్పితో విలవిలా లాడాడు. దీంతో మ్యాచ్ కొంత సేపు అగింది. కానీ, తరువాత వర్షం ఆగిపోవడంతో మ్యాచ్ కొనసాగింది. అయితే, మళ్ళీ మ్యాచ్ మొదలైన కొద్దిసేపటికే గుల్బాదిన్ నైబ్ బౌలింగ్ చేయడానికి ఫీల్డులోకి వచ్చాడు. దీంతో అంతా అవాక్కయ్యారు. ఎందుకంటే అంతకు ముందే గుల్బాదిన్ నడవలేని పరిస్థితిలో ఫీల్డ్ నుంచి బయటకు తీసుకువెళ్లారు. అతని బాధ చూస్తే కచ్చితంగా మళ్ళీ ఆడదానికి కాదు కదా. కనీసం నడిచే పరిస్థితి కూడా లేదు. దీంతో అతను కావాలనే నాటకం ఆడాడని అర్థం అవుతోందంటూ వివాదం రేగింది. ఆఫ్ఘన్ బంగ్లాదేశ్ మీద గెలిచింది నిజాయతీగానే కావచ్చు. కానీ, వర్షం పడుతుందేమో అని.. ఆట ఆలస్యం చేయడం కోసం గుల్బాదిన్ కండరాల నొప్పి అంటూ పడిపోవడం మాత్రం తప్పే అంటూ సోషల్ మీడియాలో ఏకిపారేస్తున్నారు. ఇదిలా ఉంటె.. ఇలా కావాలని మ్యాచ్ ఆలస్యం కావడానికి ప్రయత్నిస్తే.. అది రుజువైతే ఏమి జరుగుతుందంటే..

**రూల్స్ ఇవీ..**

ఐసీసీ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఉద్దేశ్యపూర్వకంగా టైమ్ వేస్ట్ చేస్తే కనుక.. ఆర్టికల్ 2.10.7 ప్రకారం లెవల్ 1 లేదా 2 నేరంగా మ్యాచ్ రిఫరీ పరిగణిస్తాడు. ఈ క్రమంలో లెవల్ 1 నేరానికి 100 శాతం మ్యాచ్-ఫీజు జరిమానా, రెండు సస్పెన్షన్ పాయింట్లు విధించవచ్చు. అలాగే, అంతర్జాతీయ టీ20ల్లో 41.9 ప్రకారం.. బౌలర్ లేదా ఫీల్డర్ కావాలనే సమయం వృధా చేస్తే ఆ జట్టుకు ఐదు పరుగులు పెనాల్టీ విధించే అధికారం అంపైర్‌లకు ఉంటుంది. అయితే, ఈ మ్యాచ్‌లో అంపైర్‌లు ఎటువంటి పెనాల్టీ విధించలేదు. అంతేకాకుండా నైబ్ వ్యవహారంపై ఇప్పటివరకు ఐసీసీ నుంచి గానీ మ్యాచ్ రిఫరీ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.



# ఆ భారత పేసర్ బాల్ ట్యాంపరింగ్ చేస్తున్నాడు..
## ఇంజమామ్ సంచలన ఆరోపణ!

**విశ్వంభర, స్పోర్ట్స్ :** టీ20 ప్రపంచ కప్ 2024 టోర్నీలో భారత్ వరుస విజయాలపై పాక్ మాజీ కెప్టెన్ ఇంజమామ్-ఉల్-హక్ సంచలన ఆరోపణలు చేశాడు. టీమ్ ఇండియా బౌలర్లు బంతితో ఏదో చేస్తున్నారని, రివర్స్ స్వింగ్ డెలివరీలను ఫర్ఫెక్ట్ గా సంధించేందుకు అర్షదీప్ సింగ్ వంటి బౌలర్లు బాల్ ట్యాంపరింగ్ కు పాల్పుడుతున్నారంటూ ఓ ఇంటర్వ్యూలో షాకింగ్ కామెంట్స్ చేశారు. గతంలో 2023 వన్డే ప్రపంచకప్ సందర్భంగా పాకిస్థాన్ మాజీ క్రికెటర్లు ఇలాంటి వాదనలు చేయడం విశేషం. కాగా ఇంజమామ్ కామెంట్స్ చర్చనీయాంశమయ్యాయి.

**రివర్స్ స్వింగ్ ఎలా రాబట్టాడు? అదెలా సాధ్యం?**

ఈ మేరకు ఇంజమామ్ మాట్లాడుతూ.. 'అర్షదీప్ సింగ్ 15వ ఓవర్ బౌలింగ్ చేసినప్పుడు బంతి రివర్స్ అవుతోంది. సాధారణంగా బంతి పాతబడ్డాక రివర్స్ స్వింగ్ అవుతుంది కానీ.. కొత్త బంతితో అర్షదీప్ రివర్స్ స్వింగ్ ఎలా రాబట్టాడు? అదెలా సాధ్యం? ఇలాంటి విషయాలను అంపైర్లు కళ్లుతెరిచి బాగా గమనించాలి. ఒకవేళ పాకిస్తానీ బౌలర్లు రివర్స్ స్వింగ్ చేసి ఉంటే.. అది పెద్ద వివాదాస్పదమయ్యేది. రివర్స్ స్వింగ్ గురించి మాకు బాగా తెలుసు. 15వ ఓవర్‌లో అర్షదీప్ బంతిని రివర్స్ స్వింగ్ చేయగలిగాడంటే.. అంతకుముందే ఏదో జరిగే ఉంటుందని అర్థం' అంటూ అనుమానం వ్యక్తం చేశాడు. భారత జట్టుపై పాకిస్తానీయులు నిరాధార ఆరోపణలు చేయడం ఇదే మొదటిసారి కాదు. 2023 వన్డే వరల్డ్‌కప్ సమయంలో మహమ్మద్ షమీ బౌలింగ్ అద్భుత ప్రదర్శనపై విషం చిమ్మారు. టీమిండియా బంతిలో కొన్ని చిప్‌లను ఉపయోగించిందని పాక్ మాజీ ఆటగాడు హసన్ ఆరోపించాడు. అయితే ప్రస్తుతం ఇంజమామ్ ఆరోపణలపై భారత ఫ్యాన్స్ మండిపడుతున్నారు. ఆడటం చేతకాకపోతే మూసుకోండి. కానీ తప్పుడు ఆరోపణలు చేయొద్దంటూ మండిపడుతున్నారు.

# జూలై 19న భారత్ వర్సెస్ పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్

**విశ్వంభర, స్పోర్ట్స్ :** జూలై 19 నుంచి మహిళల ఆసియా కప్ 2024 టోర్నీ ప్రారంభమవుతుంది. ఈ టోర్నీకి శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ఆసియా కప్ షెడ్యూల్ లో స్వల్ప మార్పులు చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం.. జూలై 19 నుంచి జూలై 28 వరకు ఈ టోర్నీ కొనసాగుతుంది. ఈ టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటాయి. నాలుగు జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించి ఈ టోర్నీ జరుగుతుంది. జూలై 19న యూఏఈ వర్సెస్ నేపాల్ జట్ల మధ్య తొలి జరుగుతుంది. అదేరోజు భారత్ వర్సెస్ పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. గ్రూప్ -ఏలో భారత్, పాకిస్థాన్, నేపాల్, యూఏఈ జట్లు తలపడనుండగా.. గ్రూప్ -బిలో మలేషియా, థాయిలాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు తలపడనున్నాయి. మహిళల ఆసియా కప్ లో ఇప్పటి వరకు 12సార్లు భారత్, పాకిస్థాన్ జట్లు తలపడ్డాయి. అందులో టీమిండియా 11సార్లు విజేతగా నిలిచింది. 2022 ఆసియా కప్ లో పాకిస్థాన్ జట్టు విజయం సాధించింది. భారత్, పాకిస్థాన్ జట్లు 2012, 2016 సంవత్సరాల్లో జరిగిన మహిళా ఆసియా కప్ ఫైనల్స్ లో తలపడ్డాయి. రెండు సార్లు కూడా భారత్ మహిళా జట్టు విజయం సాధించింది.

**గ్రూప్ దశలో భారత్ మ్యాచ్ ల షెడ్యూల్..**

జూలై 19న : భారత్ వర్సెస్ పాకిస్థాన్
జూలై 21న : భారత్ వర్సెస్ యూఏఈ
జూలై 23న : భారత్ వర్సెస్ నేపాల్

# న్యూక్లియర్ పవర్ రంగంలోకి ఎంఈఐఎల్..

**రూ.13వేల కోట్ల ఈపీసి కాంట్రాక్ట్ దక్కించుకున్న మేఘా ఇంజనీరింగ్**

MEGHA ENGINEERING & INFRASTRUCTURES LIMITED

**విశ్వంభర, బిజినెస్ :** కర్ణాటక రాష్ట్రంలోని కైగా వద్ద 14 వందల మెగా వాట్ ఎలక్ట్రికల్ (ఎండబ్ల్యూఈ) అణు విద్యుత్ కేంద్ర నిర్మాణానికి న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ అఫ్ ఇండియా (ఎన్పీసిఐఎల్) పిలిచిన టెండర్లలో మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) అగ్రస్థానంలో నిలిచింది. ఈపీసి పద్ధతిలో నిర్మించే ఈ అణువిద్యుత్ కేంద్ర నిర్మాణ భారీ కాంట్రాక్టును మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) చేజిక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని అణు ఇంధనశాఖ పరిధిలోని ఎన్పీసిఐఎల్ ఇంజనీరింగ్, ప్రొక్యూర్మెంట్, కన్స్ట్రక్షన్ (ఈపీసి) పద్ధతిలో ఈ రియాక్టర్ల నిర్మాణానికి గత ఏడాది మే నెలలో టెండర్లు పిలిచింది. అదే ఏడాది అక్టోబర్ 4న టెండర్ల దాఖలుకు తుది గడువుగా నిర్ణయించారు. ఆ తరువాత రోజు అక్టోబర్ 5న సాంకేతిక బిడ్లను తెరిచారు. ఈ ఏడాది జూన్ 26న (బుధవారం) ప్రైస్ బిడ్లను తెరిచారు. ఈబిడ్‌లో తక్కువ ధరను కోట్ చేసి ఎంఈఐఎల్ తొలి స్థానంలో నిలిచినట్లు సంస్థ డైరెక్టర్ సి హెచ్ సుబ్బయ్య తెలిపారు. ఈ టెండర్ ప్రక్రియలో ఎల్అండ్‌టీ, బీహెచ్ఈఎల్ కూడా పాల్గొన్నాయి. ఈ రెండు, సంస్థలు ఎక్కువ ధరను కోట్ చేసి రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. ఎంఈఐఎల్ రూ 12,799. 92 కోట్ల ధరను కోట్ చేసి మొదటి స్థానంలో నిలిచింది. టెండర్ల విధానంలో ఎన్పీసీఐఎల్ క్వాలిటీ కం కాస్ట్ బేస్డ్ (క్యూసిబిఎస్) విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ సంస్థ పిలిచిన టెండర్లలో ఇదే పెద్దది. టెండర్ ఖరారుకు ముందు ఎన్పీసీఐఎల్ నాణ్యతా ప్రమాణాలు, ఖర్చు నియంత్రణ ఇతర అంశాలపై అంచనాలు వేసింది. 13 వేల కోట్ల విలువ కలిగిన కాంట్రాక్టు ను ఎంఈఐఎల్ తొలిసారిగా దక్కించుకుని అణు ఇంధన రంగంలోకి ప్రవేశించిందని ఎంఈఐఎల్ డైరెక్టర్ సుబ్బయ్య తెలిపారు. ఇది తమ సంస్థ ప్రయాణంలో ఒక మైలు రాయి అని ఆయన తెలిపారు.

# పాన్ కార్డు స్కామ్‌లతో జాగ్రత్త..

- ఈ మోసాల బారిన పడితే ఎలా గుర్తించాలి?
- ఎవరికి రిపోర్టు చేయాలంటే?




**విశ్వంభర, బిజినెస్ :** పాన్ కార్డ్ స్కామ్ గురించి ఎప్పుడైనా విన్నారా? కొన్నేళ్లుగా ఈ పాన్ కార్డుతో జరిగే మోసాల సంఖ్య భారీగా పెరుగుతోంది. అమాయక ప్రజలను మోసం చేసి పాన్ కార్డు ద్వారా విలువైన సమాచారంతో పాటు నగదును దోచుకుంటున్నారు సైబర్ నేరగాళ్లు. ఆర్థిక నష్టంతో పాటు బాధితుడికి చట్టపరమైన చిక్కులు కూడా కలిగే ప్రమాదం ఉంది. గత కొన్నేళ్లుగా, పాన్‌కార్డులతో లక్షల నగదును కొల్లగొట్టిన ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. గత 2022లో నటుడు రాజ్‌కుమార్ రావు తన పేరు మీద రుణం తీసుకునే క్రమంలో తన పాన్ కార్డును దుర్వినియోగానికి గురైందని వెల్లడించారు. గత ఏడాది నటి నగ్మా మొరార్జీ పాన్‌ను అప్‌డేట్ చేశారనే తప్పుడు సాకుతో లక్షల రూపాయలు పోగొట్టుకున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం.. హ్యాకర్లు ప్రత్యేకంగా పాన్ కార్డ్ స్కామ్ ద్వారా ఎస్బీఐ వినియోగదారులను లక్ష్యంగా చేసుకున్నారు. ఇప్పుడు ఐటీఆర్ 2023-24 ఫైలింగ్ తేదీలు దగ్గర పడుతుండటంతో ఈ పాన్ కార్డు మోసాలు మరోసారి వెలుగులోకి వస్తున్నాయి. ఇలాంటి స్కామ్‌ల బారిన పడటం చాలా తేలికే అయినప్పటికీ, వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేసేటప్పుడు కొన్ని ప్రాథమిక విషయాల గురించి జాగ్రత్తగా వహించాలి. తద్వారా అలాంటి మోసాలను చాలా వరకు నివారించవచ్చు. పాన్ కార్డ్ స్కామ్ అంటే ఏమిటి? దాన్ని ఎలా గుర్తించాలి? మీరు ఎప్పుడైనా ఇలాంటి సంఘటనకు గురైతే దాన్ని ఎలా రిపోర్టు చేయొచ్చు అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**పాన్ కార్డ్ స్కామ్ అంటే ఏమిటి? :**

పాన్ కార్డ్ స్కామ్ అనేది ఒక వ్యక్తి పాన్ కార్డ్‌ని దుర్వినియోగం చేస్తుంది. భారత్‌లో పన్ను ప్రయోజనాల కోసం పాన్ కార్డు గుర్తింపుగా పనిచేస్తుంది. ఐడెం టిటీ థెఫ్ట్, బ్యాంకు అకౌంట్లను ఓపెన్ చేయడం, రుణాలు పొందడం, అనధికారిక లావాదేవీలు చేయడం లేదా ఫేక్ పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడం వంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను నిర్వహించడానికి మోసగాళ్లు మీ పాన్ కార్డ్ వివరాలను దొంగిలించవచ్చు. బాధితులకు ఆర్థిక నష్టం, చట్టపరమైన చిక్కులను కలిగిస్తాయి. దుర్వినియోగాన్ని నివారించడానికి వెంటనే సంబంధిత అధికారులకు రిపోర్టు చేయడం చాలా ముఖ్యం.

**పాన్ కార్డ్ స్కామ్‌ను ఎలా గుర్తించాలి?**

మీ పాన్ కార్డ్ దుర్వినియోగం అయిందో లేదో చూడటానికి మీరు ఏవైనా అసాధారణమైన లేదా అనధికారిక యాక్సస్ పొందినట్టు గుర్తిస్తే.. మీ ఆర్థిక, పన్ను కార్యకలాపాలను ట్రాక్ చేయవచ్చు. వెంటనే చెక్ చేయవచ్చు. మీరు ఈ కింది విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి.

**మీ క్రెడిట్ రిపోర్టు చెక్ చేయండి :** ఏదైనా తెలియని అకౌంట్లు లేదా రుణాల కోసం క్రెడిట్ రిపోర్టును రివ్యూ చేయండి.

**బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను పర్యవేక్షించండి :** అనధికార లావాదేవీలు, మీ పేరు మీద తెరిచిన అకౌంట్ల కోసం చూడండి.

**పన్ను ఫైలింగ్‌లు :** మీ పన్ను రిటర్న్‌లు మీ వాస్తవ ఆదాయానికి సరిపోతాయని, వ్యత్యాసాలు లేవని ధృవీకరించండి.

**బ్యాంకులు లేదా పన్ను అధికారుల నుంచి హెచ్చరికలు :** అనుమానాస్పద కార్యకలాపాలకు సంబంధించి ఏవైనా హెచ్చరికలు లేదా నోటిఫికేషన్‌ల పట్ల జాగ్రత్తగా ఉండండి

**అధికారిక కమ్యూనికేషన్ :** ఏదైనా అనుమానాస్పద యాక్టివిటీ గురించి ఆర్థిక సంస్థలు లేదా పన్ను అధికారుల ఫోన్ కాల్స్ విషయంలో అప్రమత్తంగా ఉండండి. మీరు ఏదైనా అనుమానాస్పద యాక్టివిటీని గమనించినట్లయితే.. సంబంధిత అధికారులకు వెంటనే రిపోర్టు చేయండి.

**పాన్ కార్డ్ స్కామ్‌ను ఎలా రిపోర్టు చేయాలి?**

మీ పాన్ కార్డ్ దుర్వినియోగం అయిందని మీరు అనుమానించినట్లయితే.. స్కామ్ గురించి రిపోర్టు చేయడానికి మీరు ఈ కింది విధంగా ప్రయత్నించాలి.

**పోలీసులకు ఫిర్యాదు చేయండి :** మీ పాన్ కార్డ్ దుర్వినియోగానికి సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి మీ సమీప పోలీస్ స్టేషన్‌ను సందర్శించండి.

**మీ బ్యాంక్‌కు తెలియజేయండి :** ఏదైనా అనధికార లావాదేవీలు లేదా అకౌంట్లు, మీ పాన్ కార్డ్‌కి లింక్ చేస్తే మీ బ్యాంక్‌కి తెలియజేయండి.

**ఆదాయపు పన్ను శాఖను సంప్రదించండి :** మీరు వెంటనే ఆదాయపు పన్ను శాఖను సంప్రదించాలి. మీరు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో చేయవచ్చు.

ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయడానికి.. ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్‌ను విజిట్ చేయండి. ఇ-ఫైలింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదును సమర్పించండి. ఆఫ్‌లైన్‌లో దుర్వినియోగాన్ని వివరిస్తూ అధికార పరిధి అసెస్సింగ్ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేయొచ్చు. మీ ఎఫ్ఐఆర్ కాపీని చేర్చవచ్చు.



# సీన్ సీన్‌కు సుస్సు పడాల్సిందే..

ఓటీటీలో ఇప్పటికే చాలా రకాలా సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ప్రేక్షకులు కూడా ఇంట్రస్టింగ్ కంటెంట్ తో తెరకెక్కే సినిమాలు చూడటానికి ఆసక్తి చూపిస్తు న్నారు. ఈ క్రమలోనే చాలా సినిమాలు రిలీజ్ అయ్యి అలరిస్తున్నాయి. థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కేసినిమాలతో పాటు హారర్ మూవీస్ చూడటానికి ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తుంటారు. హారర్ సినిమాలకు మనదగ్గర మంచి డిమాండ్ ఉంది. దెయ్యాల సినిమాలు చూడటానికి ప్రేక్షకులు ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. కొంతమంది భయమేసిన కళ్లు మూసుకుంటునైనా దెయ్యాల సినిమాను చూస్తూ ఉంటారు. ఓటీటీలో భయపెట్టే సినిమాలు చాలానే ఉన్నాయి. హాలీవుడ్ ను మించి హారర్ సినిమాలు మన దగ్గర చాలానే ఉన్నాయి. హారర్ కామెడీ సినిమాలు కూడా ఉన్నాయి. అలాగే కంప్లీట్ హారర్ మూవీస్ కూడా ఓటీటీల్లో అందుబాటులో ఉన్నాయి. ఇక ఇప్పుడు ఓటీటీలో ఓ సినిమా ప్రేక్షకులను వణికిస్తోంది. సీను సీనుకు సుస్సుపడాల్సిందే.. భయపెట్టే సినిమాలకు ఓటీటీలో కొదవే లేదు. ఎన్నో సినిమాలు ఓటీటీలో ఉన్నాయి. ఈ సినిమా కథ విషయానికొస్తే..ఈ సినిమా కథ మొత్తం ఓ లేడీ చుట్టూ తిరుగుతుంది. ఓ లేడీ తన భర్తతో కలిసి నైట్ హౌస్ వెళ్తుంది. అయితే ఆ ఇంట్లో ఆమెకు తెలియని ఎన్నో రహస్యాలు ఉంటాయి. ఆమెకు తెలియకుండా తన భర్త ఎదో చేస్తుంటాడు. అతను ఎం చేస్తుంటాడో తెలియక ఆమె ఆందోళన పడుతూ ఉంటుంది. ఆ ఇంట్లో ఏవేవో జరుగుతుంటాయి.ఆ ఇంట్లో మనుషులే కాదు కొన్ని అతీంద్రియ శక్తులు కూడా ఉంటాయి. ఆతర్వాత ఆ ఇంట్లో కొన్ని వింత బొమ్మలున్నాయని, అలాగే క్షుద్ర పూజలు కూడా జరిగాయని ఆమె తెలుసుకుంటుంది. అదే సమయంలో తనలాంటి మరో మహిళా కూడా ఆ ఇంట్లో ఉంటుందని తెలుసుకుంటుంది ఆమె. అయితే ఈ ఇద్దరూ ఒకరికొకరు ఎదురుపడలేదు. ఒకరికొకరు కనిపించరు. ఆ తర్వాత ఎం జరిగింది. ఆ శక్తుల నుంచి ఆమె ఎలా బయటపడింది.? అసలు ఆ ఇంట్లో ఎం జరిగింది.? అనేది సినిమాలో చూడాల్సిందే. ఈ సినిమా ప్రముఖ ఓటీటీ సంస్థ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా పేరు 'ది నైట్ హౌస్'. ఈ సినిమాలో ప్రతీ సీన్ వణికిపోయేలా ఉంటుంది. ఈ సినిమాను ఒంటరిగా చూడక పోవడం బెటర్.



## భయపెట్టేందుకు రెడీ అయిన నేషనల్ క్రష్ రష్మిక

ప్రస్తుతం నేషనల్ క్రష్ రష్మిక మందన్నా చేతినిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు రష్మిక నటిస్తున్న పుష్ప 2, గర్ల్ ఫ్రెండ్, రెయిన్ బో చిత్రాలు షూటింగ్ జరుపుకుంటున్నాయి. తాజాగా ఈ బ్యూటీ మరో బాలీవుడ్ ఆఫర్ అందుకున్నట్లు తెలుస్తోంది.ఇటీవల హిందీలో 'ముంజ్యా' చిత్రం ఇటీవల విడుదలై విజయాన్ని అందుకుంది. ఆదిత్య సర్పోథర్ దర్శకత్వం ఈ హారర్ కామెడీ మూవీకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు ఆదిత్య కొత్త హారర్ కామెడీ మూవీ తెరకెక్కించేందుకు రెడీ అయినట్లు తెలుస్తోంది. ఇటీవల హిందీలో 'ముంజ్యా' చిత్రం ఇటీవల విడుదలై విజయాన్ని అందుకుంది. ఆదిత్య సర్పోథర్ దర్శకత్వం ఈ హారర్ కామెడీ మూవీకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు ఆదిత్య కొత్త హారర్ కామెడీ మూవీ తెరకెక్కించేందుకు రెడీ అయినట్లు తెలుస్తోంది.ఇందులో ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్న కలిసి నటించనున్నారు. ఈ ఏడాది చివర్లో సినిమా సెట్స్ పైకి వచ్చే అవకాశం ఉంది. ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్న తొలిసారి కలిసి వస్తున్నారు. అతనికి విభిన్నమైన పాత్రలు ఇచ్చినట్లు సమాచారం. ఇందులో ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్న కలిసి నటించనున్నారు. ఈ ఏడాది చివర్లో సినిమా సెట్స్ పైకి వచ్చే అవకాశం ఉంది. ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్న తొలిసారి కలిసి వస్తున్నారు. అతనికి విభిన్నమైన పాత్రలు ఇచ్చినట్లు సమాచారం.ఈ సినిమా స్క్రిప్ట్ చాలా బలంగా ఉంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. రష్మిక మందన్న 'పుష్ప 2' సినిమాతో బిజీగా ఉంది. ఈ సినిమాను ఏడాది చివర్లో విడుదల చేయాలని అనౌన్స్ చేశారు. ఇందులో అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్నారు. ఈ సినిమా స్క్రిప్ట్ చాలా బలంగా ఉంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. రష్మిక మందన్న 'పుష్ప 2' సినిమాతో బిజీగా ఉంది. ఈ సినిమాను ఏడాది చివర్లో విడుదల చేయాలని అనౌన్స్ చేశారు. ఇందులో అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్నారు.హిందీలో యానిమల్ 2 చిత్రంలో నటించనుంది. గతేడాది విడుదలైన యానిమల్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలే కాకుండా రష్మిక మరిన్ని ఆఫర్స్ అందుకోనున్నట్లు తెలుస్తోంది. హిందీలో యానిమల్ 2 చిత్రంలో నటించనుంది. గతేడాది విడుదలైన యానిమల్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలే కాకుండా రష్మిక మరిన్ని ఆఫర్స్ అందుకోనున్నట్లు తెలుస్తోంది.

## మా నాన్న కూడా నా మీద ఇంత డబ్బు పెట్టి సినిమా తీయలేదు..



అల్లు శిరీష్ హీరోగా, గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మాణంలో శామ్ ఆంటోన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా బడ్డీ. ఓ టెడ్డీబేర్ ప్రధాన పాత్రలో యాక్షన్ సినిమాగా ఈ సినిమాని నిర్మిస్తున్నారు. జూలై 26న ఈ బడ్డీ సినిమా గ్రాండ్ గా రిలీజ్ అవుతుం డగా తాజాగా ట్రైలర్ లాంచ్ కార్యక్రమం నిర్వహించి ట్రైలర్ రిలీజ్ చేసారు. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా ఉంది. ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో మూవీ యూనిట్ అంతా పాల్గొన్నారు. టెడ్డి బేర్ ప్రధాన పాత్ర సినిమా కావడంతో యాంకరింగ్ కూడా ఈ సినిమా ఈవెంట్ కి చిన్న పాపతో చేయించారు. ఈ కార్యక్రమానికి శ్రేయాస్ శ్రీనివాస్ కూతురు ఆద్య క్యూట్ గా యాంకరింగ్ చేసింది. బడ్డీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా మాట్లాడుతూ.. హైదరాబాద్ లో తెలుగు ఆడియెన్స్ ను, ఇక్కడి మంచి ఫుడ్ ను మిస్ అవుతుంటాను. గత 15 ఏళ్లుగా మా స్టూడియో గ్రీన్ సినిమాలను ఆదరిస్తున్నారు. నేను ఈ కథ కంటే కూడా దర్శకుడు శామ్‌ను ఎక్కువ నమ్మాను. నాకు ఇంకో మంచి సినిమా ఇస్తున్నాడు. పుష్ప సినిమా ఎడిటర్ రూబెన్ దీనికి పని చేస్తున్నారు. కంగువ సినిమాకు వీఎఫ్ఎక్స్ చేసే హరిహర సుతన్ ఈ బడ్డీకి కూడా చేస్తున్నారు. సినిమాలోని విజువల్ ఎఫెక్టులు చాలా న్యాచురల్ గా ఉంటాయి. అల్లు శిరీష్ మా ఫ్యామిలీ మెంబర్. మా బ్యాడ్ టైమ్స్ లో కూడా శిరీష్ మాకు సపోర్ట్ గా నిలిచాడు. మా ఆవారా సాంగ్స్ మధుర ఆడియోలో రిలీజ్ చేశాం. అప్పటి నుంచి మమ్మల్ని ఎంకరేజ్ చేస్తూ మధుర శ్రీధర్ గారు సపోర్ట్ చేస్తున్నారు. జూలై 26న బడ్డీ సినిమాను గ్రాండ్ గా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నాం అని తెలిపారు. అల్లు శిరీష్ మాట్లాడుతూ.. లాస్ట్ ఇయర్ బడ్డీ పోస్టర్ రిలీజ్ చేసినప్పుడు మళ్లీ రీమేక్ సినిమా చేస్తున్నావా అని చాలా మంది అడిగారు. ఓటీటీలో ఇలాంటి సినిమా ఉందని చెప్పారు. నేను వాళ్లకు ఎన్ని చెప్పినా అనేది అనుకుంటారు అని వదిలేశా. బడ్డీ విషయంలో టెడ్డీ బేర్ తో అడ్వెంచర్ యాక్షన్ మూవీ వర్కౌట్ అవుతుందా అని అనుమానం ఉండేది. కానీ ఇవాళ బడ్డీ ట్రైలర్ చూశాక నాకు చాలా కాన్ఫిడెన్స్ వచ్చింది అన్నారు.

## రాజమౌళి దంపతులకు ఆస్కార్ ఆహ్వానం..



తెలుగు సినిమాకు ఊహించని ఆస్కార్ ని రాజమౌళి RRR సినిమా రూపంలో తీసుకొచ్చారు. అసలు ఆస్కార్ వేదిక పైకి అయినా తెలుగు సినిమాలు వెళ్తాయా అనుకునే వాళ్ళు కానీ ఏకంగా ఆస్కార్ వేదికపై కీరవాణి, చంద్రబోస్ ఆస్కార్ అవార్డు అందుకొని సరికొత్త చరిత్ర సృష్టించారు. రాజమౌళి RRR సినిమాతో హాలీవుడ్ లో బాగా వైరల్ అయ్యారు. హాలీవుడ్ స్టార్ నటీనటులు, డైరెక్టర్స్ కూడా రాజమౌళిని కలిసి ప్రశంసించారు. తాజాగా రాజమౌళి మరోసారి ఆస్కార్ కి వెళ్లనున్నారు. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్(ఆస్కార్ అకాడమీ)లో చేరమని రాజమౌళికి ఆస్కార్ నుంచి ఆహ్వానం అందింది. రాజమౌళితో పాటు ఆయన భార్య రమా రాజమౌళికి కూడా ఆహ్వానం అందింది. గత సంవత్సరం రామ్ చరణ్, ఎన్టీఆర్, కీరవాణి, చంద్రబోస్, సెంథిల్ కుమార్.. ఇలా పలువురుకు ఆహ్వానం అందగా ఈసారి రాజమౌళి, రమా రాజమౌళితో పాటు షబానా అజ్మీ, రితేష్ సిధ్వాని, రవి వర్మన్.. పలు బాలీవుడ్ ప్రముఖులకు కూడా ఆహ్వానం అందింది. ప్రపంచ వ్యాప్తంగా 57 దేశాల నుంచి 487 మంది కొత్తవారికి ఈ ఆహ్వానం అందింది. ఆస్కార్ అకాడమీలో భాగమైతే ఆస్కార్ సినిమాలకు ఓటు వేసే హక్కు వస్తుంది. అలాగే స్పెషల్ స్క్రీనింగ్స్, పలు వర్క్ షాప్స్, సెమినర్స్ కి వెళ్లొచ్చు. అకాడమీ జరిపే ఈవెంట్స్ కి వెళ్లొచ్చు. అకాడమీ లైబ్రరీకి కూడా యాక్సెస్ ఉంటుంది. అలాగే సినిమా గురించి సంబంధించిన సలహాలు, సూచనలు తీసుకుంటారు ఈ మెంబర్స్ నుంచి. దీంతో రాజమౌళి, రమా రాజమౌళికి అందరూ కంగ్రాట్స్ చెప్తున్నారు.

# మూత్రవిసర్జన సమయంలో అలా జరుగుతుందా..?

## ఆలస్యం చేయకండి



**విశ్వంభర, ఫీచర్ :** మూత్ర విసర్జన సమయంలో కొందరికి మంట, నొప్పిగా అనిపిస్తుంది.. ఈ మంట అనేక కారణాల వల్ల కావచ్చు. కానీ, కొన్నిసార్లు ఇది తీవ్రమైన వ్యాధుల సంకేతంగా కూడా ఉంటుందన్న విషయం మీకు తెలుసా? అవును.. పలు తీవ్రమైన వ్యాధుల లక్షణాలలో మూత్రంలో మంట, నొప్పి కూడా ఒకటి.. మూత్రవిసర్జన సమయంలో మంటగా ఉండటం అనేది ఒక సాధారణ సమస్య.. దీనిని మూత్ర నాళంలో మండే అనుభూతి (డైసూరియా) అని కూడా అంటారు. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ (యూటీఐ), లైంగికంగా సంక్రమించే వ్యాధులు (ఎస్‌టీఐలు), మూత్రపిండాల్లో రాళ్లు, ప్రోస్టేటిస్ వంటి అనేక కారణాల వల్ల ఇలా జరగవచ్చు. అయితే.. మూత్రవిసర్జన చేసేటప్పుడు మీరు నిరంతరం మండుతున్న అనుభూతిని ఎదుర్కొంటుంటే.. అది తీవ్రమైన అనారోగ్యానికి సంకేతం కావచ్చు. అందువల్ల, వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. అసలు మూత్ర విసర్జన సమయంలో మంటకు గల కారణాలను, దానికి సంబంధించిన తీవ్రమైన వ్యాధుల గురించి ఇప్పుడు తెలుసుకోండి..

**యూటీఐ:** మూత్రవిసర్జనలో మంట అనుభూతికి యూటీఐ (Urinary tract infection) కూడా కారణమే.. ఇది సాధారణంగా బాక్టీరియా వల్ల కలిగే మూత్ర నాళంలో అత్యంత సాధారణ ఇన్ఫెక్షన్. పురుషుల కంటే మహిళలకు యుటిఐ వచ్చే ప్రమాదం ఎక్కువ.

**ఎస్‌టీఐ :** గోనేరియా, క్లామిడియా మరియు హెర్పెస్ వంటి అనేక ఎస్‌టీఐలు మూత్రవిసర్జన సమయంలో మంటను కలిగిస్తాయి.

**కిడ్నీ స్టోన్స్ :** మూత్రంలో ఉండే మినరల్ స్ఫటికాలు పేరుకుపోయి రాళ్లను ఏర్పరచినప్పుడు, మూత్ర విసర్జన చేసేటప్పుడు నొప్పి మరియు మంటను కలిగిస్తుంది.

**ప్రోస్టేటిస్ :** ఇది వ్ ్ర ో ం ష ు ల లో మూత్రాశయం క్రింద ఉన్న ప్రోస్టేట్ గ్రంధి వాపు. ప్రొస్టేట్ గ్రంధి వాపు వల్ల కూడా మంట ఏర్పడుతుంది.

**మధుమేహం:** అధిక రక్తంలో చక్కెర స్థాయిలు మూత్ర నాళంలో చికాకు, ఇతర సమస్యలను కలిగిస్తాయి.

**మందుల దుష్ప్రభావాలు :** యాంటీబయాటిక్స్, కొన్ని నొప్పి నివారణలు వంటి కొన్ని మందులు మూత్రవిసర్జన సమయంలో మంటను కలిగిస్తాయి.

### మూత్రం మంట నుంచి ఉపశమనం పొందే మార్గాలు

**నీరు త్రాగటం:** పుష్కలంగా నీరు త్రాగడం మూత్రనాళాన్ని శుభ్రపరుస్తుంది. ఇంకా బ్యాక్టీరియాను బయటకు పంపడంలో సహాయపడుతుంది.

**క్రాన్బెర్రీ జ్యూస్:** క్రాన్బెర్రీ జ్యూస్ యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. ఇది %ఖు×% లను నివారించడంలో సహాయపడుతుంది.

**ప్రోబయోటిక్స్:** ప్రోబయోటిక్స్ మంచి బ్యాక్టీరియా. ఇవి మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే బ్యాక్టీరియాను నియంత్రించడంలో సహాయపడతాయి.

**హాట్ ఫోమెంటేషన్ :** హాట్ ఫోమెంటేషన్ మూత్రనాళంలోని కండరాలను సడలించి నొప్పిని తగ్గిస్తుంది.

మూత్రవిసర్జన చేసేటప్పుడు మీరు నిరంతరం మంటను అనుభవిస్తున్నట్లయితే, వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. డాక్టర్ మీ లక్షణాలను అంచనా వేసి తగిన చికిత్సను సూచిస్తారు.

# స్త్రీలలో వైట్ డిశ్చార్జ్‌కు కారణాలు..?

## ఈ రంగులో ఉంటే జాగ్రత్త..!



**విశ్వంభర, ఫీచర్ :** ప్రతి నెలా వచ్చే పీరియడ్స్ లాగా, యోని డిశ్చార్జ్ కూడా మహిళలకు ఒక సాధారణ ప్రక్రియ. ఈ యోని డిశ్చార్జ్ మీ ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి సులభమైన, మంచి మార్గం. యోని నుంచి వచ్చే వైట్ డిశ్చార్జ్ ను వైద్య భాషలో ల్యూకోరోయా అంటారు. స్త్రీలలో వైట్ డిశ్చార్జ్ సాధారణం. ఇది పీరియడ్స్ ముందు, అండోత్సర్గము(%శీజబశ్రీఫ్ఱశీఅ%) సమయంలో ఎక్కువగా సంభవిస్తుంది. కానీ కొన్నిసార్లు ప్రెగ్నెన్సీ, ప్రైవేట్ భాగాలలో ఇన్ఫెక్షన్ లేదా హార్మోన్ల అసమతుల్యత వల్ల కూడా జరగవచ్చు. స్త్రీలలో వైట్ డిశ్చార్జ్ కావడానికి 6 ప్రధాన కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాము..

### ఆరోగ్యకరమైన యోని డిశ్చార్జ్ అంటే ఏమిటి?

సాధారణంగా, ఆరోగ్యకరమైన యోని డిశ్చార్జ్ ప్రతి స్త్రీకి భిన్నంగా ఉంటుంది. సాధారణంగా, ఆరోగ్యకరమైన యోని డిశ్చార్జ్ సన్నగా, నీరుగా లేదా మందంగా కనిపించవచ్చు. కొంతమంది స్త్రీలు తమ పీరియడ్స్ ముగిసే ముందు, చివరిలో బ్రౌన్, రెడ్ లేదా బ్లాక్ డిశ్చార్జ్ కలిగి ఉంటారు. ఇది సాధారణమైనదిగా పరిగణించబడుతుంది. అయితే ఇది ఎక్కువైతే మాత్రం ఆందోళన కలిగించే విషయం.

### వైట్ డిశ్చార్జ్ కారణాలు

**అండోత్సర్గము :** స్త్రీలు పీరియడ్స్ తర్వాత మందపాటి శ్లేష్మం లాంటి డిశ్చార్జ్ కలిగి ఉంటారు. ఇది తెలుపు లేదా పసుపు రంగులో ఉండవచ్చు. వాస్తవానికి, ఈస్ట్రోజెన్ స్థాయిలు పెరిగాయని, అండోత్సర్గము సమీపంలో ఉందని తెలపడానికి ఇది సంకేతం. ఇది వాస్తవానికి గుడ్డు కదలికను పెంచడానికి జరుగుతుంది, తద్వారా స్పెర్మ్ కోసం మార్గం సులభతరం అవుతుంది.

**హార్మోన్ల అసమతుల్యత :** పూర్ లైఫ్ స్టైల్, చెడు ఆహారపు అలవాట్లు, ఒత్తిడి వంటి పరిస్థితుల వల్ల కలిగే హార్మోన్ల అసమతుల్యత కూడా భారీ యోని డిశ్చార్జ్ కు కారణమవుతుంది. దీనిని నివారించడానికి, హార్మోన్లను సమతుల్యంగా ఉంచడానికి ప్రయత్నించండి.

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పిసిఓఎస్) ఉన్నవారిలో ఆండ్రోజెన్ అనే మగ హార్మోన్లు అధిక స్థాయిలో ఉంటాయి. పెరిగిన ఆండ్రోజెన్ స్థాయిలు క్రమరహిత పీరియడ్స్ కలిగించడం ద్వారా అండోత్సర్గము తగ్గిపోతుంది. దీని కారణంగా స్త్రీలలో యోని డిశ్చార్జ్ అధికంగా ఉండవచ్చు. ఇటువంటి పరిస్థితిలో వైద్యుడిని సంప్రదించండి.

**ఫంగల్ ఇన్ఫెక్షన్ :** చాలా మంది మహిళలు ఫంగల్ ఇన్ఫెక్షన్ కారణంగా అధిక యోని డిశ్చార్జ్ గురించి ఫిర్యాదు చేస్తారు. ఈ సమయంలో యోని డిశ్చార్జ్ చాలా మందంగా ఉంటుంది. వాస్తవానికి, ఇది కాండిడా ఫంగస్ పెరుగుదల వల్ల వస్తుంది. ఏ వయసులోనైనా స్త్రీలలో అయినా ఇది సంభవించవచ్చు.

**యోని వాపు :** వాగినిటిస్ అనేది యోని వాపు, ఇది ఇన్ఫెక్షన్ లేదా చికాకు కలిగించవచ్చు. సరిగ్గా సరిపోని బట్టలు ధరించడం, పేలవమైన యోని పరిశుభ్రత కారణంగా ఈ పరిస్థితి ఏర్పడుతుంది. దీని కారణంగాస్త్రీలలో థిక్ వైట్ డిశ్చార్జ్ ఉంటుంది. ఇది తెలుపు, బూడిద, పసుపు లేదా ఆకుపచ్చ రంగులో ఉండవచ్చు. అంతే కాదు, యోని నుంచి దుర్వాసన కూడా వస్తుంది.

**బాక్టీరియల్ వాగినోసిస్ :** బాక్టీరియల్ వాగినోసిస్ అనేది యోనిలో బ్యాక్టీరియా అధికంగా పెరగడం వల్ల ఏర్పడే పరిస్థితి. ఈ యోని ఇన్ఫెక్షన్ 15-44 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో సర్వసాధారణం. బాక్టీరియల్ వాగినోసిస్ ఉన్న వ్యక్తులు మిల్కీ లేదా బ్రౌన్ డిశ్చార్జ్ గమనించవచ్చు.

### వైద్యుడిని సంప్రదించండి

అధికంగా యోని డిశ్చార్జ్ ఎదుర్కొనేవారు, వైద్యుడిని తప్పనిసరిగా సంప్రదించాలి. ఇది కాకుండా, దురద, జననేంద్రియాల దగ్గర మంటగా అనిపించడం, పసుపు, ఆకుపచ్చ, బూడిద లేదా దుర్వాసనతో కూడిన డిశ్చార్జ్ పాటు మూత్ర విసర్జన చేసేటప్పుడు అసౌకర్యం లేదా నొప్పిని అనుభవిస్తే, వైద్యుడిని సంప్రదించండి.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana.
Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com